



# సూర్య

www.suryaa.com

## ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం

ఆదివారం 24-8-2025 పేజీలు: 21




# రాజకీయాలకు అతీతంగా ఉక్కు పరిరక్షణ పోరాటం

**విధానమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ వెల్లడి**

**విశాఖపట్నం, ఆగస్టు 23, రీజనల్ బ్యూరో**


రాజకీయాలకు అతీతంగా పోరాడేందుకు సిద్ధంగా ఉన్నామని విధాన మండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ వెల్లడించారు. శనివారం ఆయన ఇక్కడ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు నానుడిని సార్ధకం చేసుకుందాం..32 మంది ప్రాణత్యాగం ఫలితంగా ఏర్పాటైన స్టీల్ ప్లాంట్ ను కాపాడుకోవాలని ఇందుకు అన్ని వర్గాల వారు నడుం బిగించాలని కోరారు. ఉక్కు పోరాటానికి ఎవరు తూట్లు పొడిచే కార్యక్రమం చేసినా వ్యతిరేకించడమే మా పార్టీ విధానమని ఆయన స్పష్టం చేశారు.

యోగా దినోత్సవం సందర్బంగా ప్రధాని నరేంద్ర మోదీ విశాఖ పర్యటనకు వస్తే... కూటమి నేతలు గిన్నిస్ బుక్ రికార్డు కోసం ఆలోచించారే తప్ప...విశాఖ స్టీల్ ప్లాంట్ గురించి పట్టించుకోలేదని బొత్స ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రులకు అడగాల్సిన బాధ్యత లేదా? అని ఆయన ప్రశ్నించారు. తమతో కలిసివచ్చే పార్టీలతో ఉద్యమం ఉద్యమించడానికి సిద్ధంగా ఉన్నామని బొత్స సత్యనారాయణ వెల్లడించారు. ఉద్యోగ సంఘాలు, మేధావులు, ప్లాంట్ పరిరక్షణ కోసం ప్రయత్నించే అందరినీ కలుపుకుని ఎలాంటి భేషజాలు లేకుండా స్టీల్ ప్లాంట్ పరిరక్షణకు పోరాటం చేస్తాం. ఈ పోరాటంలో ఎవరు ముందుండి నడిపినా.. వారితో కలిసి నడవానికి మేం సిద్దంగా ఉన్నాం. లేనిపక్షంలో మేమే ఈ పోరాటాన్ని

(తరువాయి 2వ పేజీలో)

**29న సీఎం చంద్రబాబు**

# విశాఖ రాక



**విశాఖపట్నం : ఆగస్ట్ 23, మేజర్ న్యూస్:** ఈ నెల 29వ తేది రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పలు కార్యక్రమంలో పాల్గొనడానికి విశాఖపట్నం రాను న్నారు. ఆ రోజు ఉదయం నుండి సాయంత్రం వరకు విశాఖ నగరంలో పలు కార్యక్రమాలలో పాల్గొం టారు. ఇప్పటివరకు అందిన ప్రాథమిక సమాచారం ప్రకారం ఉదయం 11 గంటలకు ఎయిర్ పోర్టుకు చేరుకొని అక్కడ నుండి నోవాటెల్ కు వెళ్తారు. అక్కడ జరిగే కార్యక్రమాలలో పాల్గొంటారు. అనంతరం పర్యాటక శాఖకు సంబం ధించిన డబుల్ డెక్కర్ బస్సుల ప్రారంభోత్సవ కార్యక్రమము, విఎంఆర్డిఎలో ప్రారంభోత్సవ కార్యక్రమాలలో పాల్గొంటారు. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా శాప్ నిర్వహించిన అమరావతి చాంపి యన్ షిప్ కప్ ఫైనల్ పోటీలలో విజేతలకు ఆంధ్రా యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో జరిగే కార్యక్రమంలో బహుమతులు అందజేస్తారు. అనంతరం ప్రో కబడ్డీ పోటీలను ప్రారంభిస్తారు. గిడుగు రామమూర్తి

(తరువాయి 2వ పేజీలో)



# ప్రజల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలు

**• విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు**

విశాఖపట్నం, ఆగస్టు 23, మేజర్ న్యూస్ సిటీ బ్యూరో: వర్షాకాలంలో సంభవించే ఇబ్బందులను ఎదుర్కొనేందుకు,వ్యాధులను నివారించేందుకు ప్రతి ఒక్కరూ పరిశుభ్రతా చర్యల పై ప్రత్యేక దృష్టి సారించాలని , ప్రజల ఆరోగ్య పరిరక్షణ దిశగా ప్రభుత్వం ప్రవేశ పెట్టిన స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలలో భాగంగా పరిసరాల పరిశుభ్రతపై ప్రజలు భాగస్వామ్యం కావాలని విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. శనివారం ఆయన,జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్,

(తరువాయి 2వ పేజీలో)

# రెవెన్యూకు అవినీతి చెద

**• బల్లకింద నుంచి ఫోన్ పే కు చేతివాటం • వెలుగులోకి వీఆర్వో వ్యవహారం • తాజా ఆరోపణలతో రెవెన్యూ శాఖపై సర్వత్రా చర్చ**

రెవెన్యూ అవినీతి కొత్త కొత్త పుంతలు తొక్కుతుంది. ఒకప్పుడు ఆ శాఖ ఉద్యోగులు బల్ల కింద చేయి చాపి చేతివాటం ప్రదర్శించే వారు అన్న అపవాదు ఉండేది. తర్వాత కాలంలో నేరుగా లంచం మొదలు పెట్టేశారు.




2వ పేజీలో



## సెప్టెంబర్ 5 నుంచి 7 వరకు

# వైజాగ్ ఫుడ్ ఫెస్టివల్

**కలెక్టర్ హరేంధిర ప్రసాద్**

2వ పేజీలో

# రెవెన్యూకు అవినీతి చెద

**• బల్లకింద నుంచి ఫోన్ పే కు చేతివాటం • వెలుగులోకి వీఆర్వో వ్యవహారం**
**• తాజా ఆరోపణలతో రెవెన్యూ శాఖపై సర్వత్రా చర్చ**

**విజయనగరం, ఆగస్టు 23, మేజర్ న్యూస్:** రెవెన్యూ అవినీతి కొత్త కొత్త పుంతలు తొక్కుతుంది. ఒకప్పుడు ఆ శాఖ ఉద్యోగులు బల్ల కింద చేయి చాపి చేతివాటం ప్రదర్శించే వారు అన్న అపవాదు ఉండేది. తర్వాత కాలంలో నేరుగా లంచం మొదలు పెట్టేశారు. ఈ వ్యవహారంతో ఆ శాఖ అధికారులు కొందరు అవినీతి నిరోధక శాఖ అధికారులకు పట్టుబడుతూ వస్తు న్నారు. ఇంకా వాళ్ళకు దొరకడం, పని చెప్పడం ఎందుకు అనుకున్నారో... ఏమో ఇప్పుడు ఏకంగా ఫోన్ పే, గూగుల్ పే వంటి ఆన్లైన్ సేవలు ద్వారా లంచాలు తీసుకోవడం మొదలు పెట్టేశారు. తాజాగా వెలుగులోకి వచ్చిన ఒక వీఆర్వో వ్యవహారం ఇందుకు అద్దం పడుతుంది.

**ఫోన్ పే ద్వారా లంచం**

విజయనగరం జిల్లా బొండపల్లి మండలం మరువాడ కొత్తవలస గ్రామం గ్రామ రెవెన్యూ అధికారి(వీఆర్వో) కుమార్ పలువురు రైతులు నుంచి లంచం తీసుకున్నట్లు ఆరోపణలు వచ్చాయి. అయితే లంచం తీసుకోవడం వెలుగులోకి రావడం ఒక చర్చనీయాంశమైతే ఆ లంచం తీసుకునే మరింత చర్చనీయాంశమైంది. రెవెన్యూ పరిధిలో గల రైతులు నుంచి తమకు వారసత్వం, కొనుగోలు, ఇతర మార్గాలు ద్వారా సంక్రమించిన భూములు తమ పేరున మార్పు చేసే మ్యుటేషన్ ప్రక్రియ, జాయింట్ ఎల్పిఎం కోసం రైతులు నుంచి లంచం అడిగారు. ఇలా సెంటు భూమి మ్యుటేషన్ కోసం 300 రూపాయలు చొప్పున డిమాండ్ చేయగా ఇందుకోసం ముందుగా ఒక్కో రైతు నుంచి అడ్వాన్స్ గా కొంత డబ్బులు తీసుకున్నారు. వీఆర్వో కోరిక మేరకు రైతులు డబ్బులు ఫోన్ పే ద్వారా పంపడం విశేషం. ఇలా సుమారు 35 మంది రైతులు వీఆర్వో ఫోన్ నంబరుకు, ఆయన తెలిపిన బంధుమిత్రులు ఫోన్ నెంబర్ కు పంపించారు. మూడు నంబర్లకు సుమారు 4 నుంచి 5 లక్షలు పంపినట్లు రైతులు చెబుతున్నారు. చివరకు పని కాకపోవడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది.

**కలెక్టరేట్ ఎదుట ధర్నా**

వీఆర్వో లంచం తీసుకుని పని చేయక పోవడంతో రైతులు జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు బుద్ధరాజు రాంబాబు ఆధ్వర్యంలో శనివారం కలెక్టరేట్ ఎదుట ధర్నాకు దిగారు. వీఆర్వో, రెవెన్యూ అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. వారిపై చర్యలు తీసుకోవాలని, తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఫోన్ పే ద్వారా చెల్లించినట్లు స్క్రీన్ షాట్లు జెరాక్స్ లు ప్రదర్శించారు. ఈ సందర్భంగా బుద్ధరాజు రాంబాబు, రైతులు మాట్లాడుతూ రైతులకు న్యాయం చేయాలని కోరారు. మండల తహసీల్దార్ డి. రాజేశ్వర రావును కలిసి సమస్య చెప్పామని, వీఆర్వో పనిచేయకపోతే తానేమి చేస్తానని తప్పుకున్నారనీ వాపోయారు. పైగా గోడకు కొట్టిన సున్నం... మరిచి పొండి... ఈ మాత్రం డబ్బులకు వీఆర్వో జీవితం తీయకండి అంటూ వెనకేసుకు వస్తున్నారని ఆరోపించారు. ఉన్నతాధికారులైన తమకు న్యాయం చేయాలని కోరారు. అనంతరం జేసీకి వినతి పత్రం అందజేశారు.

**రెవెన్యూలో అవినీతిపై చర్చ**

ఈ వ్యవహారంతో రెవెన్యూ శాఖలో అవినీతిపై జిల్లాలో తీవ్ర చర్చ జరుగుతోంది. దాదాపు 95శాతం అధికారులు, సిబ్బంది డబ్బులు ఇవ్వనదే పని చేయరు అన్న ఆరోపణలు ఉన్నాయి. అడంగల్, 1బి జారీ మొదలుకుని మ్యుటేషన్, 22ఏ జాబితా నుంచి తొలగింపు వరకూ ప్రతి పనికి పనిని బట్టి డబ్బులు డిమాండ్ చేస్తున్నారనే విమర్శలు తీవ్రంగా ఉన్నాయి. గత ఏడాదిగా అవినీతి మరింత పెరిగిందనే చర్చ సర్వత్రా జరుగుతుంది. రెండు రోజుల క్రితం వేపాడ మండలం సింగరాయి వీఆర్వో ఏకంగా ఒక లక్ష రూపాయల లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు దొరకడం అవినీతి ఏ స్థాయిలో జరుగుతుందో అద్దం పడితే మరువాడ కొత్తవలస వీఆర్వో ఆన్లైన్ పేమెంట్ చేయమనడం అవినీతి లో తెగింపు కు నిదర్శనంగా నిలుస్తోంది. వెలుగులోకి వచ్చిన ఇద్దరు వీఆర్వోలే కాదు... వెలుగులోకి రాకుండా ఎందరో వీఆర్వోలే కాకుండా చిన్న పెద్ద అధికారులు కూడా అవినీతి లో మునిగి తేలుతున్నారు అనడం అతిశయోక్తి కాదు.

## ప్రజల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలు

(మొదటి పేజీ తరువాయి )

జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ లతో కలసి సింహాచలం దేవస్థానం పుష్కరిణి కోనేరు ఆవరణలో స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో మేయర్ మాట్లాడుతూ స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమాల్లో భాగంగా ఆగస్టు నెలలో కలుగు ఇబ్బందులపై, వ్యాధుల నివారణ పై ప్రత్యేక కార్యాచరణగా ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత ను పాటించాలని తద్వారా సీజనల్ వ్యాధులు సంభవించకుండా జాగ్రత్తలు చేపట్టాలని అన్నారు. చెరువులు, కోనేరులు పరిశుభ్రపరుచుకోవాలని, పుష్కరిణి కోనేరు వద్ద ఈ కార్యక్రమం నిర్వహించడం శుభ పరిణామమని, సింహాచలం దేవస్థానానికి వచ్చే భక్తులు ముందుగా పుష్కరిణిలో స్నానమాచరించే వారని అనంతరం దైవదర్శనం చేసుకునే వారన్నారు.

అనంతరం హరెంధిర ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం అధికార యంత్రాంగం ప్రజలు భాగస్వామ్యంతో పరిసరాల పరిశుభ్రత పై ప్రత్యేక దృష్టి సారించి వర్షాకాలంలో దోమలు వృద్ధి చెందకుండా , సీజనల్ వ్యాధులు ప్రబలకుండా "మన ఆరోగ్యం- మన బాధ్యత "అనే నినాదంతో ప్రజలందరూ స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలలో పాల్గొని భాగస్వామ్యం కావాలని అన్నారు. సింహాచలం దేవస్థానం ఆవరణలో కొండ కింద నిత్యం పరిశుభ్రతా చర్యలు చేపట్టాలని దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ త్రినాధరావుకు కలెక్టర్ ఆదేశించారు. జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలు నగర పరిశుభ్రతకు ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ఒక సంజీవినిలా ఉపయోగపడుతున్నాయన్నారు. వినాయక చవితి సందర్భంగా పర్యావరణహితమైన , ప్రకృతి ప్రసాదించిన మట్టి తో తయారుచేసిన వినాయక ప్రతిమలనే పూజించాలని, వాటిని ఇదే పుష్కరిణిలో ఈ ప్రాంత వాసులు నిమజ్జనం చేసుకోవాలని, లేదా ఇంటి వద్ద ఒక తొట్టెలో నిమజ్జనం చేయాలని కమిషనర్ ప్రజలకు సూచించారు. సింహాచలం ప్రాంతం బి ఆర్ టి ఎస్ రోడ్డు విస్తరణలో ఆస్తులు కోల్పోయిన వారికి త్వరలోనే టిడిఆర్లు జారీ చేస్తామని కమిషనర్ తెలిపారు. కార్పొరేటర్ పి.వి. నరసింహం మాట్లాడుతూ స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమం పుష్కరిణి వద్ద నిర్వహించడం చాలా సంతోషమని, పుష్కరిణి ని మరింత అభివృద్ధి పరచాలని, అలాగే బి ఆర్ టి ఎస్ రోడ్డు విస్తరణలో ఆస్తులు కోల్పోయిన వారికి టీడీఆర్ లు జారీ చేయాలని మేయర్ ను కోరారు.

## గ్రామీణ వైద్యుల సమస్యల పరిష్కారానికి 465 జీవోను అమలపరచాలి



ఆరిలోవ, ఆగస్టు 23, మేజర్ న్యూస్ :జాతీయ ఆర్ఎంపి పిఎంపి ఫెడరేషన్ ఆత్మీయ సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సమావేశానికి గ్రామీణ వైద్యులు పడుతున్న సమస్యల గురించి మరి కన్సల్ట్ ఏరియాలో మినిస్టర్ లకు మరోసారి ప్రభుత్వానికి వినతి పత్రం అందజేశామన్నారు. ఈ ప్రభుత్వం గతంలో 465 జీవో పాస్ చేసింది. అదే 465 జీవోను అమలు పరచాలని విశాఖ జిల్లాలో సంబంధించిన ఆర్ఎంపి పిఎంపి ఫెడరేషన్ సభ్యులతో వైజాగ్ ప్రెస్ క్లబ్ లో నిర్వహించారు. 465 జీవో కచ్చితంగా అమలు పరచాలి గ్రామీణ వైద్యులకు న్యాయం చేయాలని ప్రస్తుత ప్రభుత్వానికి కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ ఆర్ఎంపీ పీ ఎంపీ సంఘాల సమైక్య అధ్యక్షులు కొండి శెట్టి సురేష్ బాబు, గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం అధ్యక్షులు బి ఆర్ ఆంజనేయులు, విశాఖ జిల్లా అధ్యక్షులు ఆర్ స్ నాయుడు, జిల్లా కమిటీ నాయకులు పాల్గొన్నారు.

### రాజకీయాలకు అతీతంగా
## ఉక్కు పరిరక్షణ పోరాటం

(మొదటి పేజీ తరువాయి )

ముందుకు తీసుకెళ్తాం, అందరూ భాగస్వామ్యులు కావాలని కోరుతున్నాం. దానికి సంబంధించిన కార్యాచరణ కూడా రూపొందిస్తున్నామని అని తెలియజేశారు. దీనిపై ప్రభుత్వం అఖిలపక్షాన్ని ఏర్పాటు చేసి ప్రధానిని కలుద్దామంటే.. అందుకు మేము సిద్ధంగా ఉన్నామని బొత్స సత్యనారాయణ తేల్చి చెప్పారు.. కేవలం స్టీల్ ప్లాంట్ ను పరిరక్షించుకోవడమే ధ్యేయంగా.. వైయస్సార్సీపీ కలిసివచ్చే అన్ని పార్టీలతో పోరాటం చేస్తుందని ఆయన స్పష్టం చేశారు.

### 29న సీఎం చంద్రబాబు
## విశాఖ రాక

(మొదటి పేజీ తరువాయి )

జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే తెలుగు అధికార భాషా దినోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు. అక్కడ నుండి బయలుదేరి ఉండవల్లిలోని నివాసానికి చేరుకుంటారు. అయితే ముఖ్యమంత్రి పర్యటన అధికారికంగా ఖరారు కావాల్సి ఉంది. ఈ మేరకు కలక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ముఖ్యమంత్రి పర్యటించే ప్రదేశాలను శుక్ర, శనివారాలలో పరిశీలించారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో ఏర్పాట్లపై విఎంఆర్డిఏ కమీషనర్ విశ్వనాథన్, జాయింట్ కలక్టర్ మయూర్ అశోక్, జివియెంసి కమీషనర్ కేతన్ గార్గ్, టూరిజం, ఆంధ్రా యూనివర్సిటీ అధికారులతో కలక్టర్ ఛాంబరులో శనివారం జరిగిన సమావేశంలో చర్చించారు.

### సెప్టెంబర్ 5 నుంచి 7 వరకు
## వైజాగ్ ఫుడ్ ఫెస్టివల్

**• ఎంజీఎం గ్రౌండ్స్ లో నిర్వహణ**
**• ఉత్తరాంధ్ర రుచులతో పాటు జాతీయ, అంతర్జాతీయ రుచులతో కూడిన ఫుడ్ స్టాల్స్**
**• జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్**

విశాఖపట్నం ఆగస్టు 23, మేజర్ న్యూస్ జిల్లాలో సెప్టెంబర్ 5 నుండి 7 వ తేదీ వరకు వరకు వైజాగ్ ఫుడ్ ఫెస్టివల్ ను బీచ్ రోడ్డు, ద పార్క్ హెూటల్ ప్రక్కనే గల ఎంజీఎం గ్రౌండ్స్ లో నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. శనివారం సాయంత్రం జిల్లా కలెక్టర్ కార్యాలయ విసీ హాల్లో ఏర్పాటు చేసిన పత్రికా ప్రతినిధుల సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఉత్తరాంధ్ర రుచులతో పాటు జాతీయ అంతర్జాతీయ రుచులతో కూడిన ఫుడ్ స్టాల్స్ మూడు రోజులపాటు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతిరోజు సాయంత్రం 6-00 నుంచి రాత్రి10-00 గంటల వరకు నిర్వహించనున్నామని చెప్పారు. ఈ ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమానికి ప్రవేశం ఉచితమని తెలిపారు. సుమారు 30కి పైగా ఫుడ్ స్టాల్స్ ని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. విశాఖ జిల్లా ప్రజలతోపాటు, ఉత్తరాంధ్ర ప్రజలు, టూరిస్టులు కొత్త రుచుల అనుభూతిని పొందే అవకాశం ఉందన్నారు.




# ఇన్స్పైర్ మనాక్ 2024-25 నమోదు కొరకు అవకాశం



**అనకాపల్లి ప్రతినిధి, ఆగస్టు 23, మేజర్‌న్యూస్:** విజ్ఞాన శాస్త్ర సాంకేతిక రంగంలో విద్యార్థుల్లో మక్కువ పెంచేందుకు ప్రభుత్వం ఏటా ఇన్స్పైర్ మనాక్ కార్యక్రమం అమలు చేస్తుందని జిల్లా విద్యాశాఖాధికారి అప్పారావు నాయుడు అన్నారు. ఈ విద్యా సంవత్సరంలో 6 నుండి 12 తరగతుల విద్యార్థులకు ఇన్స్పైర్ మనాక్ - 2024-25 రిజిస్ట్రేషన్ చేసేందుకు అవకాశం కల్పించారు. ప్రతి పాఠశాల నుండి సెప్టెంబర్ 15వ తేదీ లోపు ఆన్లైన్లో రూపొందించిన ప్రాజెక్టులను ఆలోచన నామినేషన్ ని పంపాలి. అన్ని యాజమాన్యములలో గల అనగా ప్రభుత్వ, జిల్లా పరిషత్, ఎయిడెడ్, రెసిడెన్షియల్, ఆదర్శ, కస్తూర్బా, ప్రైవేటు ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాల నుంచి 5 ప్రాజెక్ట్, హై స్కూల్ ప్లస్ నుంచి 7 ప్రాజెక్టును నమోదు చేయాలని తెలియజేసిరి. నామినేషన్ల ఎక్కువగా పంపి జిల్లా నుండి అధిక సంఖ్యలో ప్రాజెక్టులు నమోదు కావాలని తద్వారా మన జిల్లాకు మంచి పేరు తేవాలని జిల్లా విద్యాశాఖ అధికారి జి.అప్పారావు నాయుడు ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారులను కోరారు. ఈ నామినేషన్ ప్రక్రియకు సందేహాలను నివృత్తి చేయుటకు మన జిల్లాలో డివిజనల్ వారిగా రెండు చోట్ల ఓరియంటేషన్ క్లాసులను అనకాపల్లి డివిజన్లో సోమవారం 25వ తేదీ మధ్యాహ్నం రెండు గంటలకు టౌన్ గర్ల్స్ హై స్కూల్ అనకాపల్లి వద్ద, నర్సీపట్నం డివిజన్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మెయిన్ నర్సీపట్నం వద్ద మంగళవారం 26వ తేదీ మధ్యాహ్నం రెండు గంటలకు నిర్వహించడం జరుగుతుందన్నారు. కావున జిల్లాలో ప్రతి హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు, యూపీ స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు ఒక్క సైన్స్ టీచర్ ను ఈ ఓరియెంటేషన్ క్లాస్కు డిప్యూట్ చేయవలసిందిగా కోరడమైనది, తదుపరి వివరాలు కొరకు జిల్లా సైన్స్ అధికారి డి కాళిదాసు, ఫోన్ నెంబర్ 9293718851 ని సంప్రదించవలసినదిగా జిల్లా విద్యాశాఖాధికారి తెలియశారు.

## పరిశుభ్ర వాతావరణమే

# భవిష్యత్తుకు బంగారు బాట

### మండల స్పెషల్ ఆఫీసర్ మంజులవాణి



**దేవరాపల్లి, ఆగస్టు 23, మేజర్‌న్యూస్:** మండలంలోని ఎన్ గజపతినగరం గ్రామ పంచాయతీలో శనివారం స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ డిడిఓ మంజుల వాణి, ఎంపీడీవో ఎన్ వి సువర్ణ రాజు ఆధ్వర్యంలో పంచాయతీలో ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. డ్రైనేజీలు ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలన్నారు. త్రాగునీటికి ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. ఇప్పుడు ఉన్న ఈ సీజన్లో వ్యాధులు వచ్చే అవకాశం ఉందని ప్రతి ఒక్కరు ఇళ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. తడి చెత్త పొడి చెత్త వేరు చేయడం ప్రతి కుటుంబం బాధ్యత అన్నారు. వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. అనంతరం పంచాయతీలో ఉన్న రికార్డులను పరిశీలించారు. అలాగే రైవాడ, బి. కింతాడ లో స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని పిచ్చి మొక్కలను తొలగించి పరిసరాలను పరిశుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లు చల్లా లక్ష్మీ నాయుడు, బూరె బాబూరావు, చిరికి లక్ష్మి, అనకాపల్లి పార్లమెంట్ టిడిపి ఉపాధ్యక్షుడు చల్లా నానాజీ, డిప్యూటీ ఎంపీడీవో కిరణ్ వరప్రసాద్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ చంద్రశేఖర్, అగ్రికల్చర్ ఏఈ కాంతమ్మ, హౌసింగ్ ఏఈ తేజ, పంచాయతీ కార్యదర్శి స్వాతి, స్వచ్ఛభారత్ మండల కోఆర్డినేటర్ వివివి త్రినాథ్, ఎం ఆర్ సి పైడిరాజు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వరి నాట్లు ఉడిసిన కలెక్టర్ విజయ కృష్ణన్



**మునగపాక, ఆగస్టు 23, మేజర్‌న్యూస్:** మండలంలో వాడ్రాపల్లి గ్రామంలో అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ శనివారం వచ్చి రైతులు వరి పంటలను ఉడుస్తున్న వారితో కలిసి వరి నాట్లు నాటారు,రైతులు, కూలీలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు, ఇప్పుడున్న లిఫ్ట్ ఇరిగేషన్ పారి పల్లమ్మ ఎత్తిపోతల పథకం పనిచేయడం లేదని కలెక్టర్ దృష్టికి జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి మల్ల రాజేష్, జిల్లా తెలుగు రైతు కార్యదర్శి మల్ల వరాహ నరసింగరావు, కొయిలాడ దశావతారం, మల్ల మల్లయ్య నాయుడు, మల్ల శేషు, కలెక్టర్ దృష్టికి తెలిపారు,, ఈ కార్యక్రమంలో లో మండల తహసిల్దార్ పి సత్యనారాయణ, వ్యవసాయ అధికారిని సిహెచ్ జోస్నాకుమారి, ఇన్చార్జ్ ఎంపీడీవో ఎం సోమరాజు, ఏవో ప్రసాద్,అధికారులు రైతులు పాల్గొన్నారు

# స్వచ్ఛ ఆంధ్ర ప్రతి ఒక్కరి బాధ్యత

### స్పెషల్ ఆఫీసర్ వసంతరావు



**రావికమతం, ఆగస్టు 23, మేజర్‌న్యూస్:** స్వచ్ఛ ఆంధ్ర ప్రతి ఒక్కరి బాధ్యతగా తీసుకోవాలని మండల ప్రత్యేక అధికారి వసంతరావు పిలుపునిచ్చారు. స్వచ్ఛ ఆంధ్ర పై అవగాహనకు పాఠశాల విద్యార్థులతో కలిపి మండల అధికారుల బృందం శనివారం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి నాలుగు రోడ్ల కూడలి వద్ద మానవ హారంగా ఏర్పడ్డారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి మాట్లాడుతూ పారిశుద్ధ్య సిబ్బంది వలనే స్వచ్ఛంధ్ర సాధ్యపడదన్నారు. అన్ని వర్గాల వారు బాధ్యతగా తీసుకున్నప్పుడే లక్ష్యాన్ని చేరుకోగలమని ఆశాభావం వ్యక్తం చేశారు. గృహాలు వ్యాపార సంస్థలు, కుటీర పరిశ్రమలు , చిరు వ్యాపారులు చెత్తను ఇష్టానుసారంగా రోడ్లపై వేయవద్దని హితవు పలికారు. మురుగునీటి కాలవల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు పోయకూడదని కోరారు. ప్రతి ఇంటి ముందు వాడుకనేరు నిల్వ లేకుండా ఇంకుడు గుంతలు తీసుకోవాలని వివరించారు. బహిరంగ మల విసర్జన అరికట్టేందుకు ప్రతి ఒక్కరు వ్యక్తిగత మరుగుదొడ్లు ఉపయోగించుకోవాలని చెప్పారు.

# పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

- **జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్**



**అనకాపల్లి, ప్రతినిధి,ఆగస్టు 23, మేజర్‌న్యూస్:** మన చుట్టూ ప్రక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం మన అందరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ అన్నారు. ప్రతి నెల మూడో శనివారం నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర-స్వచ్ఛంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం ఉదయం కలెక్టర్ కార్యాలయం ప్రాంగణంలో కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర%-%స్వచ్ఛంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. కలెక్టర్, జాయింట్ కలెక్టర్ స్వచ్ఛందంగా కార్యాలయ ఆవరణలో పేరుకుపోయిన పిచ్చి మొక్కలను, చెత్తను తొలగిస్తూ సిబ్బందికి సందేశం ఇచ్చారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతీ 3వ శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించి, ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. వ్యక్తిగత, ఇంటి పరిశుభ్రత తోపాటు సామాజిక పరిశుభ్రత కూడా చాలా అవసరమని అన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ప్రతీ ఒక్కరి బాధ్యతని చెప్పారు. ఆ దిశగా ప్రతిఒక్కరూ చిత్తశుద్ధితో కృషి చేసి స్వచ్ఛగ్రామాలను రూపొందించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. గ్రామాల్లో దోమల నివారణకు ఉపయోగించే ఫాగింగ్ మిషన్లను వినియోగించడంపై ప్రతీ గ్రామ పంచాయితీలో శిక్షణ ఇవ్వాలని జిల్లా పంచాయతీ అధికారి సందీప్ ని కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమం అనంతరం జిల్లా రెవెన్యూ అధికారి వై. సత్యనారాయణ రావు. స్వర్ణంధ్ర-స్వచ్ఛాంధ్ర సాధనకు కలిసికట్టుగా కృషి చేస్తామని అధికారులు మరియు ఉద్యోగులతో కలిసి ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయితీ అధికారి సందీప్, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి జి రామారావు, కలెక్టర్ కార్యాలయ పరిపాలన, భూ పరిపాలన విభాగాల పర్యవేక్షకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

# జిల్లాలో ఎరువుల కొరత లేదు

### జిల్లా వ్యవసాయ అధికారి ప్రకటన



**అనకాపల్లి ప్రతినిధి, ఆగస్టు 23, మేజర్‌న్యూస్:** జిల్లాలో ప్రస్తుత వ్యవసాయ రీసన్ కుఎరువుల కొరత లేదని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల స్థాయిలో ప్రత్యేక టీములను ఏర్పాటు చేసి ఎరువుల దుకాణాలను ఎప్పటికప్పుడు తనిఖీలు చేపట్టే విధంగా చర్యలు తీసుకున్నామని అన్నారు. ప్రతి ఎరువుల దుకాణం వద్ద ఒక వీఆర్ఏను కాపలాగా ఉంచి అవసరమైన రైతులకు ఎరువుల అమ్మే విధంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. జిల్లాలో ఎరువులు బ్లాక్ మార్కెటింగ్ అవ్వకుండా తగిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలో వరి పంట 404 65 హెక్టార్ల సాగు విస్తీర్ణం గాను ఇప్పటివరకు రెండు వేల ఎకరాలలో సాగు చేశారని అన్నారు. ఆగస్టు చివరి మాసానికి 4,000 ఎకరాల్లో సాగు చేస్తారని అంచనా వేసామని ప్రస్తుతం2251 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని ఇంకా 2000 టన్నులు అవసరమై ఉన్నందున ప్రభుత్వానికి నివేదిక సమర్పించామని ప్రస్తుతానికి జిల్లాలో ఏరియా కొరత లేదని స్పష్టం చేశారు.




## శ్రీనివాసనికి పంచామృతాభిషేకాలు



**పూసపాటిరేగ, ఆగస్టు 23, మేజర్ న్యూస్ :** మండలంలోని కుమిలి ద్వాదశ దేవాలయంలో వేయించేసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి సన్నిధిలో పంచా మృతాలతో కూడిన అభిషేకాలు శనివారం ఘనంగా జరిగాయి. శ్రావణమాసం చివరి రోజు కావడంతో అభిషేక ప్రియుడైన వెంకటేశ్వర స్వామికి పంచామృతాలతో కూడిన అభిషేకాలను ప్రధాన అర్చకులు కొమ్మపల్లి కామేశ్వరి శర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శ్రీనివాసునికి తులసి వనమాలతో ప్రత్యేక పూజలను నిర్వహించారు. గోవింద నామస్మరణలతో పాటు అష్టోత్తర శతనామావళి స్తోత్రాలతో కూడిన పూజలను కూడా నిర్వహించారు.

## దివ్యాంగుల పెన్షన్‌లను తక్షణమే పునరుద్ధరించాలి

### రైతులు సకాలంలో ఎరువులు అందించలేని అసమర్ధ కూటమి ప్రభుత్వం : జడ్పీ చైర్మన్ చిన్న శ్రీను



**బొబ్బిలి, ఆగష్టు 23: మేజర్ న్యూస్ :** దివ్యాంగుల పెన్షన్లను వెంటనే పునరుద్ధరించాలని, లేని పక్షంలో వారి తరపున వైఎస్సార్ సీపీ అండగా ఉండి పోరాటం చేస్తామని జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు(చిన్న శ్రీను) తెలిపారు.ఈ మేరకు శనివారం బొబ్బిలి వైఎస్సార్ సీపీ పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 80 వేలు పై చిలుకు,విజయనగరం జిల్లాలో 10 వేలు పై చిలుకు దివ్యాంగులకు అన్యాయంగా పెన్షన్‌లను కూటమి ప్రభుత్వం నిలిపివేశారని ఆక్షేపించారు. అలాగే రాష్ట్రంలో 66 లక్షల పెన్షన్లను,62 లక్షలకు తగ్గించి పేదలకు కూటమి ప్రభుత్వం అన్యాయం చేందని అన్నారు. అలాగే ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్త పెన్షన్ ఇవ్వకపోగా,పాత వాటిని తొలగిస్తూ పేదలకు అన్యాయం చేస్తున్నారని ఎద్దేవా చేశారు. ఇస్తున్న పెన్షన్లను ఆపేసి,మరలా నెల రోజుల్లో దరఖాస్తు చేసుకోవాలని చెప్పడం చాలా విడ్డూరంగా ఉందని తెలిపారు. అలాగే రైతులకు సకాలంలో ఎరువులు అందక చాలా ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. గత అయిదేళ్ల వైఎస్సార్ సీపీ ప్రభుత్వం లో రైతు భరోసా కేంద్రాల ద్వారా ఎరువులను అందించిన విషయాన్ని గుర్తు చేశారు. జిల్లాలో 2 లక్షలకు పైగా రైతులకు,రైతు భరోసా అందకపోవడంతో ఆవేదంలో ఉన్నారని తెలిపారు.సూపర్ సిక్స్ అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలం కావడంతో ప్రజలు నిరాశ చెందారని చెప్పారు. 16 నెలలుగా రాష్ట్ర ప్రభుత్వ పాలన కుంటిపడిపోయిందని, రోడ్లు బాగు చేయడంలో ప్రజాప్రతినిధులు విఫలం చెందిందని ఆరోపించారు. తల్లి వందనం డబ్బులు ఇవ్వలేదని, తల్లి తండ్రులు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారని చెప్పారు. ఏది ఏమైనప్పటికీ కూటమి ప్రభుత్వం ఆరు గ్యారంటీల హామీలను అమలు చేసే వరకు నిలదీస్తాం అని జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే శంభంగి వెంకట చిన అప్పలనాయుడు, మాజీ మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళి కృష్ణ, లోక్ బంద్ విద్యా సంస్థల అధినేత తూముల భాస్కరరావు, పట్టణ పార్టీ అధ్యక్షుడు చోడిగంజి రమేష్ నాయుడు, వైఎస్సార్ సీపీ నాయకులు ఇంటి గోపాలరావు, అప్పలనాయుడు, పాలవలస ఉమా తదితరులు పాల్గొన్నారు.

### రక్తదాన శిబిరంలో

## 113 యూనిట్ల సేకరణ



**చీపురుపల్లి, ఆగస్టు 23 మేజర్ న్యూస్ :** విశ్వ బంధుత్వ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని బ్రహ్మకుమారిస్ సేవా కేంద్రంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో 113 యూనిట్ల రక్తాన్ని సేకరించారు. శనివారం నిర్వహించిన రక్తదాన శిబిరానికి అద్భుత స్పందన లభించింది. శిబిరాన్ని చీపురుపల్లి డిఎస్పీ ఎస్ రాఘవులు, బ్రహ్మకుమారీస్ సేవా కేంద్రాల జిల్లా ఇంచార్జ్ బికే అన్నపూర్ణ ప్రారంభించారు. చీపురుపల్లి చుట్టుప్రక్కల గ్రామాల్లో ఉన్న బ్రహ్మకుమారీలు, యువకులు ఉత్సాహంగా పాల్గొని రక్తదానం చేశారు. 113 యూనిట్ల రక్తాన్ని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు, రెడ్ క్రాస్ సంస్థ ప్రతినిధులు సేకరించారు. ఈ సందర్భంగా అన్నపూర్ణ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో గిన్నిస్ బుక్ లో నమోదుకు లక్ష యూనిట్ల రక్తం సేకరణ లక్ష్యంగా శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రెడ్ క్రాస్ సంస్థ కో ఆర్డినేటర్ బీవి గోవిందరాజులు, బ్రహ్మకుమారీస్ చీపురుపల్లి కేంద్రం ఇన్చార్జి బికే శాంతి, మహిళలు, యువకులు పాల్గొన్నారు.




## ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ఉతం

**– భోగాపురంలో నియోజకవర్గస్థాయి ఉద్యమ రిజిస్ట్రేషన్ వర్క్ షాప్**

**– ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాధవి**

**భోగాపురం, ఆగస్టు 23: మేజర్ న్యూస్ :** యువతను మహిళలను ప్రోత్సహించడం ద్వారా వారి జీవితంలో స్వయం ఉపాధికి అవకాశం ఇచ్చేలా ఉంటుందని నియోజకవర్గ ఎమ్మెల్యే లోకం నాగ మాధవి అన్నారు. శనివారం భోగాపురం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఉద్యమ రిజిస్ట్రేషన్ వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నాలుగు మండలాల నుంచి ఔత్సాహికులైన మహిళలు యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇష్టమైన రంగంలో వ్యాపారవేత్తలుగా రాణించాలనే తపనతో ఈ వర్క్‌షాప్ ఒక ప్లాట్‌ఫామ్‌లా ఉపయోగ పడుతుందని పేర్కొన్నారు. చిన్న, చిన్న పరిశ్రమలు అభివృద్ధి చెందడానికి ప్రభుత్వం తీసుకొస్తున్న పథకాలు, రిజిస్ట్రేషన్లు, రాయితీలు వంటి అంశాలపై ఈ వర్క్‌షాప్ ద్వారా స్పష్టత కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త లోకం ప్రసాద్, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి కరుణాకరణ్, నియోజకవర్గ నోడల్ అధికారి వెంకటేశ్వరరావు తదితర అధికారులు నాయకులు పాల్గొన్నారు.

## జిల్లా టాపర్‌గా శ్రావణి



**బాడంగి, ఆగస్టు 23 (మేజర్ న్యూస్) :** మెగా డీఎస్సీ–2025లో బొబ్బిలి మండలం కునుకువానివలస గ్రామానికి చెందిన మరడాన శ్రావణి అద్భుత ఫలితాలను సాధించింది. ప్రస్తుతం బాడంగి మండలం లోని పాల్తేరు హైస్కూలులో సోషల్ స్కూల్ అసిస్టెంట్‌గా విధులు నిర్వర్తిస్తున్న కె.త్రినాధ రావు భార్య శ్రావణి, స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్ విభాగంలో 86 మార్కులు సాధించి విశాఖపట్నం జిల్లా టాపర్‌గా నిలిచింది. అదేవిధంగా జోన్–1 మోడల్ స్కూల్ టిజిటి ఇంగ్లీష్ విభాగంలో 78 మార్కులు సాధించి 15వ ర్యాంకు సాధించింది. ఫలితంగా ఆమెకు రెండు పోస్టుల్లో ఎంపిక లభించింది.శ్రావణి గృహిణిగా కుటుంబ బాధ్యతలు నిర్వర్తించుకుంటూనే, దూరవిద్య ద్వారా డిగ్రీ, పీజీ పూర్తి చేసింది. ఎటు28వంటి కోచింగ్ లేకుండానే స్వయంకృషితో ఈ విజయం సాధించడం విశేషం. గతంలో గ్రామ సచివాలయం ఉద్యోగం వచ్చినా, ఉపాధ్యాయ వృత్తిపై ఉన్న ఆసక్తితో ఆ అవకాశాన్ని వదులుకొని ఈ విజయాన్ని సాధించింది.ఆమె విజయం పట్ల తండ్రి లక్ష్మీనాయుడు, భర్త త్రినాధరావు, కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు, స్నేహితులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

## అనుమానాస్పద స్థితిలో భార్యాభర్తలు ఆత్మహత్య





**కొత్తవలస ఆగస్టు 23 మేజర్ న్యూస్ :** మండలంలోని అప్పన్న దొరపాలెం పంచాయతీ పరిధిలో గల జోడి మెరక గ్రామంలో ఆత్మహత్య చేసుకున్న ఘటన శనివారం ఉదయం చోటు చేసుకుంది. జోడు మేరకు గ్రామానికి చెందిన వెంకటలక్ష్మి.. వేపాడ మండలానికి చెందిన చిరంజీవికి ఎనిమిది నెలల క్రితం వివాహమైంద. మీరు తమన్నా మేరక సమీపంలో గల జగనన్న కాలనీలో నివాసముంటున్నారు. వివాహమైంది దగ్గర్నుంచి అన్యోన్యంగా జీవించారు. మృతురాలు వెంకటలక్ష్మి కొత్తవలస లో గల శ్రీ వెంకటేశ్వర స్టోర్స్ లో పనిచేస్తుండగా మృతుడు చిరంజీవి ఆనందపురం మండలం రామవరం సమీపంలో గల ఒక ప్రైవేటు కంపెనీలో పనిచేస్తున్నాడు. ఎప్పటిలాగే ఇరువురు విధులు ముగించుకుని ఇంటికి చేరుకున్నారు. అయితే ఆ రాత్రి ఏం జరిగిందో తెలియదు గానీ తెల్లవారేసరికి అనుమానాస్పద పరిస్థితుల్లో మృతుడు చిరంజీవి ఫ్యాన్ కు పోసుకొని ఉండగా వెంకటలక్ష్మి నేలపై విగత జీవులుగా పడి ఉండడంతో స్థానికులు గ్రామస్తులు విత్తర పోయారు దీంతో గ్రామస్తులందరూ భయంగాలన చెందుతున్నారు . రెండు నెలల క్రితం ఈ గ్రామానికి ఆనుకొని ఉన్న మామిడి తోటలో ఉరిపోసుకుని ఒక వ్యక్తి మరణించడం విధితమే అయితే అది మరవక ముందే గ్రామంలో ఇలాంటి దుర్ఘటన జరగడంతో గ్రామస్తులందరూ భయపడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న కొత్తవలస సర్కిల్ ఇన్స్పెక్టర్ షణ్ముఖరావు తన సిబ్బందితో వెళ్లి మృతికి గల కారణాలను వివిధ కోణాలలో విచారణ ప్రారంభించారు.. పెద్దల సమక్షంలో వివాహము చేసుకొని అన్యోన్యంగా ఉండే తరుణంలో మీరు ఇరువురి మధ్య మనస్పర్ధలే కారణమా లేక ఇతరత్రా కారణాలు ఏమైనా ఉన్నాయా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు. ఈ సంఘటన జరగడంతో మృతులు చూసేందుకు జోడి మెరక. తమన్నా మెరక. అప్పన్న దొరపాలెం తదితర గ్రామాల నుంచి బంధువులు. ప్రజలు వచ్చి చూసి వెళ్తున్నారు.

# దివ్యాంగుల పింఛన్లపై వైకాపా దుష్ప్రచారం...

## టిడిపి జిల్లా దివ్యాంగుల అధ్యక్షులు వెంకటరమణ..



**నరసన్నపేట, ఆగస్టు 23, మేజర్‌న్యూస్:** నరసన్నపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి జిల్లా దివ్యాంగుల అధ్యక్షులు గురువిల్లి వెంకటరమణ, ఊన్న సాయి శనివారం సాయంత్రం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైకాపా దివ్యాంగుల పింఛన్లపై తప్పుడు ప్రచారం నిర్వహిస్తుందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 3000 రూపాయల పెన్షన్ను 6000 రూపాయలకు పెంచి దివ్యాంగులకు అత్యంత ప్రాధాన్య తెచ్చిందని అన్నారు. 2019 నుండి 2024 వరకు వైకాపా ప్రభుత్వం హయాంలో తప్పుడు సదరం దృవపత్రాలతో వైకాపా కార్యకర్తలు ప్రభుత్వ పెన్షన్ పొందారని, పొందుతున్నారని దానివల్ల దివ్యాంగులకు అనేక నష్టాలు జరుగుతున్నాయని అన్నారు. దీనిని గుర్తించిన దివ్యాంగులు పలు సభలలో ముఖ్యమంత్రికి ఉప ముఖ్యమంత్రి కి వినతి పత్రాలు అందించి, నకిలీ దివ్యాంగులను గుర్తించాలని చేసిన విజ్ఞప్తి మేరకు ప్రభుత్వం సుమారు 80 వేల మంది నకిలీ దివ్యాంగులకు సదరంరీ వెరిఫికేషన్ కోసం కేవలం నోటీసులు మాత్రమే అందించిందని, వైకాపా నాయకులు స్వార్ధంగా ప్రచారం చేస్తూ రాజకీయ లబ్ధి పొందాలని ప్రయత్నించడం క్షమించరాని నేరం అని అన్నారు. వైకాపా హయాంలో సకలాంగులు డబ్బులు చెల్లించి సదరం సర్టిఫికెట్లు పొందారని వెంకటరమణ అన్నారు. ప్రభుత్వం ఏ ఒక్కరి పింఛను తొల గించలేదని, వైకాపా నాయకులకు గుర్తు ఎరగాలని వీరు అన్నారు. నకిలీ దివ్యాంగుల వల్ల అసలైన దివ్యాంగులకు అనేక నష్టాలు సంభవిస్తున్నాయని, ప్రభుత్వ రూపేనా రావలసిన లబ్ధి దివ్యాంగులు ఇబ్బందులు పడుతున్నారని వీరన్నారు. ఇప్పటికైనా నోటీసుల అందుకున్న దివ్యాంగులు సదరం సర్టిఫికెట్లు పొంది నిజమైన దివ్యాంగులైతే ప్రభుత్వ పెన్షన్ పొందవచ్చునని సూచించారు.

## డీఎస్సీలో సత్తా చాటిన మబగాం వాసి



**పోలాకి, ఆగస్టు 23, మేజర్‌న్యూస్:** మబగాం గ్రామానికి చెందిన ఎన్ విజయభాస్కర్ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన డీఎస్సీ ఫలితాల్లో స్కూల్ అసిస్టెంట్ మ్యాథ్స్ విభాగంలో జిల్లా స్థాయిలో ఎనిమిదో ర్యాంకు, టీజీటీలో జోన్ – 1లో తొమ్మిదో ర్యాంకు సాధించారు. సాధారణ బ్రాహ్మణ కుటుంబానికి చెందిన విజయ్ తల్లిదండ్రులు సీతారామ దీక్షితులు, శ్రీదేవి . చిన్నతనంలో కోల్పోయిన విజయ్ 10వ తరగతి వరకు మబగాం హైస్కూల్లో విద్యాభ్యాసం కొనసాగగా ఇంటర్మీడియట్ నరసన్నపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎంపీసీ, డి ఆర్ ఎన్ డిగ్రీ కళాశాలలో డిగ్రీ చదివినాడు. డిగ్రీలో విద్యను అభ్యసిస్తుండగా తల్లి మరణించింది. పీజీ ఎమ్మెస్సీ మ్యాథ్స్ విజయనగరం మహారాజా కళాశాలలో పూర్తి చేసాడు. విజయ్ డి ఎస్ సి లో ర్యాంక్ సాధించడం పట్ల కుటుంబ సభ్యులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## నిరుద్యోగులకు తీపికబురు

### ఈ నెల 25న మెగా జాబ్‌మేళా - 750 మందికి పైగా ఉద్యోగాలు - ఇప్పటికే 500 మందికి ఉపాధి - సత్ఫలితాన్నిస్తోన్న 'ప్రతి చేతికి పని' అనే ఎమ్మెల్యే శిరీష సంకల్పం



**పలాస, ఆగష్టు 23, మేజర్‌న్యూస్:** పలాస నియోజకవర్గంలో గల నిరుద్యోగులకు పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష తీపికబురు అందించారు. ఈ నెల 25 సోమవారం నాడు మెగా జాబ్‌మేళాను కాశీబుగ్గలోని సాయిశిరీష కళాశాలలో నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే శిరీష శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ జాబ్‌మేళాలో 750 మందికి పైగా అభ్యర్థులను ఎంపిక చేయనున్నట్లు చెప్పారు. తాను అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలో ఇప్పటికే 500మందికి పైగా ఉపాధి కల్పించినట్లు చెప్పారు. ప్రతి చేనుకు నీరు.. ప్రతి చేతికి పని అనే సంకల్పంతో ముందుకెళ్తున్నట్లు చెప్పారు. అన్నదాతలకు సాగునీరందించి, వ్యవసాయరంగాన్ని అభివృద్ధి చేస్తుండడంతో పాటు నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఈ నేపథ్యంలో ఈ జాబ్‌మేళాలో రాష్ట్రంలోని ప్రతిష్టాత్మక సంస్థలు అభ్యర్థులను ఎంపిక చేయనున్నట్లు స్పష్టం చేశారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే శిరీష కోరారు.

## దివ్యాంగుల పెన్షన్ల తొలగింపుకి కూటమి కుట్ర!

### వైఎస్ఆర్సీపీ జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్



**నరసన్నపేట, ఆగస్టు 23, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలోని దివ్యాంగులు, ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న పేదల పెన్షన్లను తొలగించేందుకు కూటమి ప్రభుత్వం కుట్ర పన్నుతోందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్ ఆరోపించారు. ప్రకటనలో ఆయన మాట్లాడుతూ – ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు 50 ఏళ్లకే వృద్ధాప్య పింఛన్ హామీని గాలికొదిలేసిన కూటమి ప్రభుత్వం, ఇప్పుడు వస్తున్న పెన్షన్లను కూడా నిలిపివేయడానికి పన్నాగాలు పన్నుతోంది. తొలివిడతగా దివ్యాంగులు, ఆరోగ్య పెన్షన్లపై కన్నేసిందని మండిపడ్డారు. రీవేరిఫికేషన్, రీ–అసెస్‌మెంట్ పేరిట దివ్యాంగులు మళ్లీ వైద్యుల వద్దకు వెళ్లి సర్టిఫికెట్ తెచ్చుకోవాలని బలవంతం చేయడం, వైకల్యం శాతం 40 కంటే తగ్గిందన్న సాకుతో పెన్షన్లు తొలగించడం మానవత్వానికి విరుద్ధమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్లుగా, పదిహేనేళ్లుగా పెన్షన్ తీసుకుంటున్న వ్యక్తి ఒక్క రోజులోనే అనర్హుడవడం దారుణం. ఇది ప్రజలను రోడ్డున పడేయడమే. పెన్షన్లు అనేవి పేదల జీవితానికి శ్వాస వంటివని ధర్మాన వ్యాఖ్యానించారు. వికలాంగులను మానవతా దృక్పథంతో ఆదుకోవాల్సింది పోయి, వారిని కక్ష్యపూర్వకంగా ఇబ్బంది పెట్టడం దారుణమని ధర్మాన కృష్ణదాస్ విమర్శించారు. ప్రభుత్వం వెంటనే పెన్షన్ల తొలగింపు నిర్ణయాన్ని పునరాలోచించి, అర్హులైన ప్రతీ ఒక్కరికీ పెన్షన్ అందేలా చూడాలని ఆయన డిమాండ్ చేశారు. "రాజకీయాలు వేరే, పింఛన్లు వేరే. సంక్షేమ పథకాలు ఇవ్వగలిగేది ఒక్క జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వమే" అని ఆయన హామీ ఇచ్చారు.




## గణేష్ మండపాల ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరి

### ఎస్సై రంజిత్



**పోలాకి, ఆగష్టు 23, మేజర్‌న్యూస్:** ఈ నెల 27న జరగనున్న వినాయక చవితి పండుగ సందర్భంగా పోలాకి మండలం లో ఏర్పాటు చేసుకొనే గణేష్ పందిళ్ళు, మండపాలు ఏర్పాటుకు తప్పనిసరిగా ఆన్లైన్ లో అనుమతులు పొందాలని పోలాకి సబ్ ఇన్స్పెక్టర్ రంజిత్ తెలిపారు. గణేష్ ఉత్సవాలు నిర్వహించబోయే నిర్వాహకులు ముందుగా ఒక కమిటీగా ఏర్పడి, ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సింగిల్ విండో విధానంతో https://ganeshutsav.net క్లిక్ చేసి, నిర్ధేశించిన అనుమతులు పొందాలన్నారు. సింగిల్ విండో విధానంతో ప్రజలు సులభంగా గణేష్ ఉత్సవాల నిర్వహణ, మండపాల ఏర్పాటు, ఊరేగింపులు, నిమర్జనంకు అనుమతులు పొందవచ్చునని పోలాకి సబ్ ఇన్స్పెక్టర్ రంజిత్ తెలిపారు. మండపాల ఏర్పాటుకు ఎటువంటి చలనాలు చెల్లించనవసరం లేదని పోలాకి సబ్ ఇన్స్పెక్టర్ రంజిత్ స్పష్టం చేసారు. గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా ఎటువంటి అల్లర్లు, ఘర్షణలకు తావులేకుండా నిర్వహించుకోవడానికి, ఇప్పటికే పోలీసు శాఖ జారీ చేసిన నియమ నిబంధనలు తూచా తప్పకుండా పాటించి పోలీసు శాఖకు ప్రజలందరూ సహకరించాలని పోలాకి సబ్ ఇన్స్పెక్టర్ రంజిత్ కోరారు. ప్రతి మండపం వద్ద సి సి కెమెరాలు పెట్టుకోవాలి. ప్రతి రోజు రాత్రి కనీసం ఇద్దరైన మండపం వద్ద పడుకోవాలి. ప్రభుత్వ స్థలాల్లో పెడితే గ్రామ స్థాయి ప్రభుత్వ అధికారుల వద్ద అనుమతి తీసుకోవాలి. ప్రైవైటు స్థళ్లలో పెడితే వల్ల పర్మిషన్ తీసుకోవాలి. ఊరేగింపులు రాత్రి 10 తరువాత చేయకూడదు. అధిక మొత్తం లో సౌండ్స్ పెట్ట రాదు అని పోలాకి సబ్ ఇన్స్పెక్టర్ రంజిత్ కోరారు.

## జలుమూరులో స్వచ్ఛంద్ర - స్వర్ణాంధ్ర...



**జలుమూరు, ఆగష్టు 23, మేజర్‌న్యూస్:** స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా జలుమూరు పీహెచ్సీ వద్ద ఎంపీపీ వాన గోపి, ఎమ్మార్వో జే రామారావు, ఎంపీడీవో ఉమా మహేశ్వరరావు స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్నారు . వైజాగ్ కాలనీ సుజాత ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగముగా పరిసరాల పరిశుభ్రతను చేపట్టారు. ఈ కార్యక్రమము ప్రతి నెల నాలుగువ శనివారము చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులతో పాటు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## 'పరిసరాల శుభ్రత అందరి బాధ్యత'

### - పారిశుధ్ధ్య కార్మికుల సేవలు ఎనలేనివి...
### - ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి



**నరసన్నపేట, ఆగస్టు 23, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో స్వచ్ఛాంధ్ర – స్వర్ణాంధ్ర కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ పరిసరాల శుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని దీని పట్ల ప్రతి ఒక్కరూ బాధ్యతగా మెలగాలని తెలిపారు. ముందుగా ఎంపీడీవో కార్యాలయంలో మొక్కలు నాటి, అనంతరం నిర్వహించిన స్వచ్ఛంధ్ర , స్వర్ణాంధ్ర ర్యాలీగా వెళ్లి నెలలో మూడవ శనివారమే కాకుండా ప్రతిరోజు పరిశుభ్రతపై దృష్టి సారిస్తే పరిసర ప్రాంతాలు స్వచ్ఛంగా ఉంటాయన్నారు. దీనివలన ఆయా ప్రాంతాలలో సంపూర్ణ ఆరోగ్యం కొనసాగుతుందని వివరించారు. నరసన్నపేట మేజర్ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు ఎమ్మెల్యే సత్కరించారు. పారిశుధ్య కార్మికుల సేవలు ఎనలేనివని, ప్రజా ఆరోగ్యం కోసం వీరు చేస్తున్న కృషి అమోఘమని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో నరసన్నపేట మేజర్ పంచాయతీ సిబ్బంది కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ లక్ష్మీ గణపతి ఆలయ వార్షికోత్సవం



ఆరిలోవ, ఆగస్టు23, మేజర్ న్యూస్: జీవీఎంసీ,12వ వార్డు పెదగదిలి లో వెలసిన శ్రీ లక్ష్మి గణపతి ఆలయ 8వ వార్షికోత్సవం ఆలయ ధర్మకర్త చెవ్వేటి పైడిరాజు ఆధ్వర్యంలో శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచి భక్తులు భక్తిశ్రద్ధలతో గణపతికి ప్రత్యేక పూజలు చేశారు. ఆహ్వానం మేరకు విశాఖ జిల్లా పార్లమెంటరీ ఎస్సీ సెల్ అధ్యక్షులు, 9వ వార్డు టిడిపి ఇంచార్జ్ బుడుమూరి గోవింద్ గణపతిని దర్శించి తీర్థ ప్రసాదాలు స్వీకరించి అన్నదాన ప్రసాదాన్ని భక్తులకు ఆయన చేతుల మీదుగా వడ్డించారు. ఈ మేరకు అన్ని విధాలుగా సహాయ సహకారాల అందిస్తున్న బుడుమూరి గోవిందు కు ఆలయ ధర్మకర్త కండువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమం లో ఆలయ ధర్మకర్త చెవ్వేటి పైడిరాజు, స్థానిక నాయకులు రాయి అప్పలరాజు, పిట్టా శంకర్, చివ్వేటి హరి, కనకళ త్రినాద్ రావు, అనుగుపల్లి ఎర్రయ్య, అనుగుపల్లి ఈశ్వరావు, సంపంగి సురేష్, బ్రదర్స్, అనుంపల్లి శంకర్,నాగు, రాయి నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

# కాలభైరవుడికి విశేష పూజలు



**గాజువాక, ఆగస్టు 23 (మేజర్ న్యూస్) :** జీవీఎంసీ పరిధి 64వ వార్డు వాంబే కాలనీ శ్రీదేవి భూదేవి సమేత వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయ ఆవరణలో కాలభైరవ స్వామికి పౌలాల అమావాస్య సందర్భంగా మహాభిషేకం, క్షీరాభిషేకం ప్రత్యేక హోమాలు, పూజలు ఆలయ ధర్మకర్త మంత్రి మంజుల ఆధ్వర్యంలో ఆలయ చైర్మన్ దొడ్డి రమణ నేతృత్వంలో వైభవంగా నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు మాట్లాడుతూ ప్రతి శనివారం ఆలయ కమిటీ వారి ఆర్థిక సహాయంతో అన్న ప్రసాదం వితరణ జరిపించారు. ముఖ్య అతిథులు మాట్లాడుతూ ఈరోజు పౌలాల అమావాస్య కాలభైరవుడికి అభిషేకం, హోమంలు చేయడం జరిగిందని, దీనివల్ల మన పితృదేవులకు, మన కుటుంబ సభ్యులకు సుఖ సంతోషాలు ఆయురారోగ్యాలు , కలుగుతాయని స్వామివారిని కొలిస్తే కోరిన కోరికలు తీరుతాయని దృఢ సంకల్పంతో స్వామిని పూజిచేసి స్వామివారి కృపకు పాత్రులు అవుతారని అన్నారు. గాజువాక ప్రాంతంలో కాల బైరవ దేవస్థానం నిర్మించడం ఎంతో శుభదాయకమని కొనియాడారు. పరిసర ప్రాంత ప్రజలందరూ స్వామివారిని దర్శించుకుని కోరిన కోరికలు తీర్చుకోవలసిందిగా ప్రజలను అభ్యర్థించారు. అశోక్ నగర్ వాస్తవ్యులు గంగరాజు హనుమాన్ చాలీసా సుందరకాండ భక్తులకు ప్రవచనాలు వినిపించారు.ఈ కార్యక్రమంలో డి. నాగరాజు,ఉషారాణి, అరుణ, కాంతమ్మ, పైడితల్లి, స్వాతి, సావిత్రమ్మ, లక్ష్మమ్మ, చిన్నమ్మలు, జి.కుమారి,కె.భవాని, రూపా దేవి, జి. పద్మ, సత్యవతి, ఆడారి లక్ష్మి ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కాలనీ భక్తులందరూ పాల్గొన్నారు .

# 12వ వార్డులో స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ సర్వేక్షన్



ఆరిలోవ, ఆగస్టు 23, మేజర్ న్యూస్ : జీవీఎంసీ, 12వ వార్డు పెదగదిలి జంక్షన్ వద్ద వార్డు శానిటరీ ఇన్స్పెక్టర్ రామారావు ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమం ఏర్పాటు చేశారు . ఈ వర్షా కాలంలో వచ్చే సీజనల్ వ్యాధులు అనగా మలేరియా, డెంగ్యూ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించడం కొరకు మలేరియా సిబ్బంది, శానిటేషన్ సిబ్బంది పాల్గొని ప్రజలకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సీజనల్ వ్యాధులు పట్ల ఏ విధమైన జాగ్రత్తలు తీసుకోవాలనే కార్యక్రమం పై విశాఖ పార్లమెంట్ కమిటీ జిల్లా కార్యదర్శి ఏడువాక సన్యాసిరావు మాట్లాడుతూ మలేరియా, డెంగ్యూ వ్యాధులు ముఖ్యంగా దోమల వల్ల వ్యాప్తి చెందుతాయని, జ్వరం వస్తే అశ్రద్ధ చేయకుండా డాక్టర్ వద్దకు వెళ్లి పరీక్షలు చేసుకుని తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఆరోగ్యం పట్ల అశ్రద్ధ వహించవద్దని,ఈ సీజనల్ వ్యాధులు చాలా ప్రమాదకరమని ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రధాన కార్యదర్శి పోతిన భరత్,దువ్వి సంతోష్, గోపల్లి రామకృష్ణ, పందిరి నర్సింగ్,మలేరియా సిబ్బంది, సచివాలయ శానిటేషన్ సిబ్బంది, ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ రహిత సమాజానికి ప్రతి ఒక్కరు కృషి చేద్దాం

### ఎం పి డి ఓ సీతా మహాలక్ష్మీ




**చింతపల్లి ఆగస్టు 23 మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించ తలపెట్టిన స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివాస్ కార్యక్రమంను విజయవంతం చేసేందుకు అందరూ కలిసి రావడం సంతోషకరమని స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి సిహెచ్ సీతా మహాలక్ష్మి అన్నారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకం గా చేపట్టిన "స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ కార్య క్రమం ప్రతి నెల 3 వ శనివారం జరుగుతున్న విషయం తెలిసిందే. కాగా 3 వ శనివారం జరగాల్సిన "స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివాస్ కార్యక్రమం అనివార్య కారణాల వలన 4 వ శనివారం నిర్వహించారు. ఈ నేపథ్యంలో శని వారం నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివాస్ కార్యక్రమ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సీతామహాలక్ష్మి మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివాస్ కార్యక్రమం జయప్రదానికి ప్రతి ఒక్కరూ వ్యక్తిగతంగా బాధ్యత తీసుకోవాలన్నారు. ప్లాస్టిక్ వినియోగం వలన ఏ ఒక్కరికో ప్రమాదం సంభవించదని, ప్రతి ఒక్కరిపై దాని ప్రభావం ఉంటుందన్నారు. ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తెరగాలన్నారు. ప్లాస్టిక్ రహిత సమాజానికి ప్రతి ఒక్క రూ సహకరించాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత ఎంత ముఖ్యమో, పరిసరాల పరిశుభ్రత కూడా అంతే ముఖ్యమన్నారు. ఈ కార్య క్రమంలో స్థానిక మండల కో ఆప్షన్ సభ్యుడు షేక్ నాజర్ వల్లి, మండల విద్యాశాఖ అధికారి పనసల ప్రసాద్, మండల వ్యవసాయ అధికారి టి మధుసూదన్, గ్రామీణ నీటిపారుదల శాఖ ఏఈ గడుతూరి స్వర్ణలత, ఏపీ గురుకుల కళాశాల ప్రధానా చార్యుడు రామేశ్వరం, స్థానిక పంచాయతీ కార్యదర్శి లక్ష్మి కుమార్, కూటమి పార్టీలకు చెందిన బిజెపి గిరిజన మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కదుల్ల శ్రీనివాస్, ఆ పార్టీ మండల అధ్యక్షుడు సాగిన బాలకృష్ణ, జిల్లా ఐటీ కన్వీనర్ పండా ఈశ్వరరావు, ప్రధాన కార్యదర్శి సాగిన నరేంద్ర ప్రసాద్, యువ మోర్చా మండ ల అధ్యక్షుడు దేపూరు సోమలింగం, గిరిజన మోర్చా అధ్యక్షుడు ఒంటరి చిన్నా రావు, జిల్లా మైనార్టీ మోర్చా ప్రధాన కార్యదర్శి సోమేష్, మండల కార్యదర్శి మాతే లక్ష్మణరావు, జనసేన మండల అధ్యక్షుడు వంతల బుజ్జి బాబు, సుర్ల వీరేంద్ర కుమార్, తెదేపా గ్రామ కమిటీ అధ్యక్షుడు ఆనందరావు, మైనార్టీ విభాగం నాయకుడు షేక్ ఖాసిం వల్లి, వివిధ శాఖలకు చెందిన ఉద్యోగులు, అధిక సంఖ్యలో విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరం



తగరపువలస ఆగస్టు 23 మేజర్ న్యూస్ : స్థానిక జివిఎంసి ఫస్ట్ వార్డ్ తగరపువలస నగరపు వీధి గాంధీ బొమ్మ సెంటర్ వద్దతెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తమ్మిన సూరిబాబు ఆధ్వర్యలో అనిల్ నీరుకొండ హాస్పిటల్ డెంటల్ వైద్యులు ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి స్థానిక ప్రజలకు ఉచితంగా పళ్ళకు సంబంధించిన పరీక్షలు చేసి సుమారు వందమంది స్థానిక ప్రజలు వైద్య పరీక్షలు చేయించుకుని తదుపరి సోమవారం వైద్య సిబ్బంది వచ్చి హాస్పిటల్కు తీసుకువెళ్ళు ఉచితంగా వైద్య సేవలు అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు స్థానిక పెద్దలు అందరూ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

# వర్షకాలంలో వచ్చే వ్యాధులపై అవగాహనా ర్యాలీ




**భీమిలి ఆగస్టు 23 (మేజర్ న్యూస్) :**భీమిలి సామజిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో శనివారం స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ స్వర్ణ ఆంధ్రప్రదేశ్ కార్య క్రమం లో భాగంగా భీమిలి లో ర్యాలీ నిర్వహించడం జరిగింది. వర్షాకాలం లో వచ్చే వ్యాధుల పై ప్రజలకు అవగాహనా కల్పించారు. ఈ కార్యక్రమంలో భీమిలి ప్రభుత్వ హాస్పిటల్ సూపరిండెంట్, వైద్యులు , సిబ్బంది పాల్గొన్నారు.

### ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ఎక్సీ గ్లోబల్ ఇన్ఫోటెక్ లిమిటెడ్

# కంప్యూటర్లు పంపిణీ

తగరపువలస ఆగస్టు 23 మేజర్ న్యూస్ :తగరపువలస ప్రభుత్వ డిగ్రీ కళాశాల కు ఎక్సీ గ్లోబల్ ఇన్స్టిట్యూట్ లిమిటెడ్ విశాఖపట్నం కంపెనీవారు శనివారం రెండు కంప్యూటర్లు మరియు కెనాన్ ప్రింటర్ కళాశాలకు అందించినట్లు కంపెనీ జనరల్ మేనేజర్ వి. సుబ్బారావు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.శ్రీ వాణి, అధ్యాపకులు మరియు విద్యార్థులు ఎక్సీ ఇన్ఫోటెక్ కంపెనీ వారికి కృతజ్ఞతలు తెలిపారు. కంప్యూటర్లు బహుకరించడం వలన విద్యార్థుల ప్రాక్టికల్లు నేర్చుకోవడానికి ఎంతగానో దోహదపడతాయని విద్యార్థులు సంతోషం వ్యక్తపరిచారు.

# స్వచ్ఛతతోనే ఆరోగ్యం



**డుంబ్రిగుడ, ఆగస్టు 23, మేజర్ న్యూస్:** స్వచ్ఛతతోనే ఆరోగ్యకరంగా ఉండడానికి దోహదపడుతుందని ఎంపీడీవో ప్రేమ్ సాగర్ అన్నారు. మండల కేంద్రంలో స్వచ్ఛాంధ్ర, సంస్థ దివాస్ కార్యక్రమంలో భాగంగా మండల పరిషత్తు కార్యాలయం నుంచి ర్యాలీని చేపట్టి, జాతీయ రహదారిలోని మూడు రోడ్ల కూడలిలో ప్రతిజ్ఞను నిర్వహించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో స్వచ్ఛతకు పాటుపడుతున్నాయన్నారు. వ్యక్తిగత శుభ్రతతోపాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకుంటే వ్యాధులు దరిచేరవన్నారు. వీఆర్వో సత్యనారాయణ, అధికారులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# ప్రజా ప్రతినిధుల ప్రాణాలతో చెలగాటం తగదు

- 39 వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ మహమ్మద్ సాదిక్



**విశాఖపట్నం, మేజర్ న్యూస్:** జీవీఎంసీ కౌన్సిల్ సభ్యులు వెళ్లే అధ్యాయన యాత్ర కు గతంలో ప్రమాదానికి గురిచేసిన ట్రావెల్స్ వారికి మళ్లీ ఈ ఏడాది కూడా అవకాశం ఇవ్వడం ప్రజా ప్రతినిధుల ప్రాణాలతో చెలగాటమేనని జనసేన పార్టీ నాయకులు, 39 వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ మహమ్మద్ సాదిక్ అన్నారు. శుక్రవారం ద్వారకానగర్ పౌర గ్రంధాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ఏడాది అధ్యాయన యాత్రకు వెళ్లిన బస్సు బ్రేకులు ఫెయిల్ అయి ప్రమాదానికి గురైందన్నారు. దీనిపై అలనాడు సదరు కాంట్రాక్టర్ పై జీవీఎంసీ అధికారులు తీరుపై ముక్తకంఠంతో అందరూ కార్పొరేటర్లు ఖండించడం జరిగిందన్నారు. ప్రస్తుతం మేయర్ గా కొనసాగిస్తున్న పీ లా శ్రీనివాసరావు టిడిపి ఫ్లోర్ లీడర్ హోదాలో ఈ ప్రమాద విషయంపై కౌన్సిల్లో కూడా మాట్లాడిన విషయాన్ని గుర్తు చేశారు. అప్పుడు కేటాయించిన బస్సు లో ఏసి పనిచే యకపోవడమే కాకుండా బ్రేకులు ఫెయిలై ప్రమాదానికి గురి అవ్వడంపై సదరు కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయడం కూడా జరిగిందన్నారు. భవిష్యత్తులో కూటమి అధికారంలోకి వస్తే ఇటువంటి సంఘటనలు జరగకుండా చూస్తామని అప్పట్లో పీలా శ్రీనివాసరావు చెప్పారన్నారు. కానీ త్వరలో జరగనున్న కార్పొరేటర్ల అధ్యయన యాత్రకు అవసరమైన బస్సులను గతంలో ప్రమాదానికి గురి చేసిన కాంట్రాక్టర్ కే కేటాయించేలా జీవీఎంసీ కమిషనర్ పై కొంతమంది కూటమి నేతలు ఒత్తిడి తెస్తున్నారని ఆరోపించారు. జీవీఎంసీ కమిషనర్ దీనిపై పరిశీలించి గతంలో ప్రమాదానికి గురి చేసిన వ్యక్తికే మళ్లీ కాంటాక్ట్ ఇవ్వకుండా చూడాలని అంతేకాకుండా ఆయనపై ఒత్తిడి తెస్తున్న నాయకులు ఎవ రో చెప్పాలని సాదిక్ డిమాండ్ చేశారు. ఈ విషయం తనకు తెలిసిన వెంటనే కమిషనర్ దృష్టికి తీసుకు వెళ్లినట్టు చెప్పారు. అయినప్పటికీ ఆయనపై ఉన్న ఒత్తిడి నేపథ్యంలో పాత వారికే ఈ కాంట్రాక్టు కట్టబెట్టే ప్రయత్నం జరుగుతుందన్నారు. ప్రజా ప్రతినిధుల ప్రాణాలతో చెలగాటమాడే ఇటువంటి నిర్ణయాలు తీసుకోవడం మంచిది కాదని హితవు పలికారు. ముందుగా ఈ టెండర్ ద్వారా పిలిస్తే చాలామంది వస్తారని.., వారి గత ట్రాక్ రికార్డు పరిశీలించి, వాహనం డ్రైవర్ ల వంటి అంశాలను క్షుణ్ణంగా పరిగణలోకి తీసుకోవాలని సాదిక్ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దీనిపై ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకు వెళ్ళనున్నట్లు తెలిపారు. గతంలో జరిగిన సంఘటనను గుణపాఠంగా కమిషనర్ తీసుకోవాలని సాధిక్ కోరారు.

## 12వ వార్డులో బాబు షూరిటీ
# మోసం గ్యారంటీ

అధ్యక్షులు మొల్లి హేమంత్



ఆరిలోవ, ఆగస్టు23, మేజర్ న్యూస్ : జీవీఎంసీ, 12వ వార్డు 54 వ బూత్ రాధాకృష్ణ నగర్,చినగదిలి ప్రాంతాల్లో బాబు షూరిటీ–మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని స్థానిక వార్డు కార్పొరేటర్ అక్కరమాని రోహిణి పర్యవేక్షణ లో 12వ వార్డు వైసిపి అధ్యక్షులు మొల్లి హేమంత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. గడపగడపకు వెళ్లి కూటమి ప్రభుత్వం చేస్తున్న మోసం ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో బూత్ కన్వీనర్ బంధం శ్రీను ,12వ వార్డు బూత్ కన్వీనర్స్ సూర్యారావు ,మౌళి ,వినోద్ జేమ్స్, నాయకులు మొల్లి అప్పలరాజు పాల్గొన్నారు.



## ప్రశాంతంగా పెసా ఎన్నికలు

**డుంబ్రిగుడ, ఆగస్టు 23, మేజర్ న్యూస్:** మండలంలో నిలిచిన పెసా కమిటీల ఎన్నికలు ప్రశాంతంగా జరిగిందని ఎంపీడీవో ప్రేమ్ సాగర్ తెలిపారు. కొర్రా, పోతంగి పంచాయతీల పరిధిలోని 19పెసా గ్రామాల్లో ఎన్నికలు ప్రశాంతంగా జరిగిగా, కించమండ గ్రామంలోని నాలుగు పెసా కమిటీలు వాయిదా పడ్డాయి. చంప పట్టిలో నిర్వహించాల్సిన ఎన్నిక గెడ్డ ఉధృతితో అధికారులు వెళ్లలేని పరిస్థితి ఏర్పడిందని అన్నారు.ఎన్నికల అధికారులతోపాటు సచివాలయ సిబ్బంది పర్యవేక్షణలో ఎన్నికలు జరిగిందన్నారు. గొడవలకు తావులేకుండా పోలీసుల బందోబస్తు నడుమ ఎన్నికలను నిర్వహించామన్నారు. ఎన్నికయిన కమిటీ సభ్యులకు ధ్రువపత్రాలను అందజేశామన్నారు. ఈనెల 25న కొర్రాయి, తూటంగి, సాగర, అరమ, గసభ, కితలంగి పంచాయతీల్లో వాయిదాలు పడిన ఎన్నికలను నిర్వహించేందుకు చర్యలు చేపట్టామని ఆయన పేర్కొన్నారు.

## ఆశా కార్యకర్తల ఉద్యోగ నియామకాలు
# పారదర్శకంగా చేపట్టాలి



**అరకులోయ,ఆగస్టు23,(మేజర్‌న్యూస్):** ఆశా కార్యకర్తల ఉద్యోగ నియామకాలు పారదర్శకంగా చేపట్టాలని అల్లూరి సీతారామరాజు జిల్లా ఆదివాసీ గిరిజన సంఘం ప్రధాన కార్యదర్శి పొద్దు. బాలదేవ్ కోరారు. స్థానిక గిరిజన సంఘం కార్యాలయ భవనంలో ఆయన విలేకరులతో శని వారం మాట్లాడుతూ అర్హత కలిగిన వారినే ఆశా కార్యకర్తలుగా నియమించాలన్నారు.ఆశా కార్యకర్తల ఉద్యోగ నియామకాలకు సంబంధించిన అంశాలపై పలు అనుమానాలు రేకెత్తుతున్నాయని,ఈ ఉద్యోగాల కోసం కొందరు కాసుల పంట పండిస్తున్నార న్న ప్రచారం ఈ ప్రాంతంలో జోరుగా జరుగుతోందని ఆయన తెలిపారు.ఆశా కార్యకర్తల ఉద్యోగ నియామకాల్లో దళారులు, మధ్యవర్తుల ప్రమేయం లేకుండా సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.అల్లూరి సీతారామరాజు జిల్లాలో 124 ఆశా కార్యకర్తల పోస్టులను భర్తీ చేసేందుకు అధికారులు అర్హుల నుంచి దరఖాస్తులు కోరగా,ఈ పోస్టులకు వేల సంఖ్యలో దరఖాస్తులు సంబంధిత కార్యాలయానికి అందినట్టు తెలిసిందన్నారు. ఈ మేరకు అధికారులు అవసరమైన జాగ్రత్తలు తీసుకొని అర్హులతోనే ఆశా కార్యకర్తల పోస్టులను భర్తీ చేయాలని పొద్దు.బాలదేవ్ డిమాండ్ చేశారు.

# కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డికి ఘన నివాళి






**తగరపువలస ఆగష్టు 23 మేజర్ న్యూస్:** ఈరోజు తగరపువలస సిపిఐ ఆఫీస్ లో కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి కి పార్టీ సభ్యులందరూ సంతాపం తెలిపారు.అనంతరం రెడ్ సెల్యూట్ రెడ్ సెల్యూట్ కామ్రేడ్ సుధాకర్ రెడ్డి అమర్ రహే అమర్ రహే కామ్రేడ్ సుధాకర్ రెడ్డి నినాదించడం జరిగినది .ఈ సమావేశంలో సిపిఐ కార్యదర్శి కానురు రాంబాబు మాట్లాడుతూ సుధాకర్ రెడ్డి విద్యార్థి దశనుండి ఎదిగిన వ్యక్తి అని పేడరేషన్ ఏఐ ఎస్ఎఫ్ నాయకులుగా ఎర్రజెండా భావజాలం మొదలు పెట్టారని అనంతరం అనేక భారత కమ్యూనిస్టు పార్టీ పదవులు నిర్వహించారని ఆయన లేని లో టు తీర్చలేనిదని సంతాపం తెలియజేశారు.సహాయ కార్యదర్శి మోర అప్పలరాజు మాట్లాడుతూ సుధాకర్ రెడ్డి కేంద్ర రాష్ట్ర స్థాయిలో అనేక పదవులను నిర్వహించి ముందు ఉంచిన అగ్ర నాయకుల్లో సుధాకర్ రెడ్డి ఒకరిని కొనియాడారు. భారతదేశం పార్లమెంటు ఎన్నికల్లో 1998 .2004లోనూ రెండు దఫాలుగా పార్లమెంటు సభ్యులుగా ఎన్నికయ్యారు. అప్పుడు ఉండే యూపీఏ గవర్నమెంట్ ఒప్పించి పనికి ఆహార పథకం. పంటల బీమా పథకం.సమాచార హక్కు చట్టం యొక్క చట్ట%శీ% ను తీసుకు రావడంలో కీలక పాత్ర పోషించారు ఈ కార్యక్రమంలో పార్టీ సభ్యులు రామ్ పైడి వీర్రాజు ఆదినారాయణ సన్నిబాబు లక్ష్మణరావు గోవిందు కార్యకర్తలు అందరూ పాల్గొని సుధాకర్ రెడ్డి కి సంతాపం తెలియజేశారు

**పెద గంట్యాడ , ఆగస్టు 23 మేజర్ న్యూస్ :** భారత కమ్యూనిస్ట్ పార్టీ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మృతి సిపిఐ పార్టీ కి తీరని లోటని సిపిఐ నేతలు స్పష్టం చేసారు. పెద గంట్యాడ పోతిన సన్యాసి రావు భవన్ లో శనివారం సురవరం సుధాకర్ రెడ్డి సంతాప సభ పెద గంట్యాడ సీపీఐ కార్యదర్శి పెదపూడి దుర్గా రావు అధ్యక్షతన జరిగింది . తొలుత సిపిఐ నేతలు సుధాకర్ రెడ్డి చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు . అనంతరం సిపిఐ జిల్లా సమితి సభ్యులు జి.ఆనంద్ ,కె.పోతయ్య , సీనియర్ నాయకులు పల్లేటి పోలయ్య , ఎల్లేటి శ్రీనివాస్ మాట్లాడుతూ సురవరం సుధాకర్ రెడ్డి రెండు సార్లు నల్గొండ లోక్ సభ నుంచి ఎన్నికయ్యారని అన్నారు. ఏ. ఐ.ఎస్ ఎఫ్ జాతీయ నేత గా , సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి గా పెద .బడుగు ,బలహీన వర్గాల కోసం ఎంతో కృషిచేశారని కొనియాడారు. ఇంకా ఈ కార్యక్రమం లో పోలయ్య , పెద పూడి దుర్గా రావు, జి.ఆనంద్ ,ఎల్లేటి శ్రీనివాస్, పోతయ్య ,కె.మాధవ రావు పాల్గొన్నారు

# 87వ వార్డ్‌లో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం



గాజువాక, **ఆగష్టు 23 మేజర్ న్యూస్:** సీజనల్ వ్యాధుల పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలని 87వ వార్డులో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న టిడిపి రాష్ట్ర కార్యదర్శి, స్థానిక వార్డు కార్పొరేటర్ బొండా జగన్నాథం (జగన్) అన్నారు. విష జ్వరాలు వ్యాపించే దోమలు మంచినీటిలోనే పుడతాయని నీటి నిలువలు ఉండకుండా మన పరి సర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని, సింగల్ యూస్ ప్లాస్టిక్ విని యోగం తగ్గించుకోవాలని,ప్రతీ ఒక్కరు తడి, పొడి చెత్తలను వేరుచేసి, ఇంటింటికి వచ్చి చెత్త సేకరించే వారికి అందించాలన్నారు.ఈ కార్యక్రమం లో వార్డ్ అధ్యక్షులు విజయరామరాజు, సెక్రటరీ బొట్టా ప్రకాష్, మాజీ హాస్పిటల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ రాజన్ రాజు, సీనియర్ నాయకులు పావాడ రమణమూర్తి, ద్రోణాద్రి అప్పలనాయుడు,ఆనంద్ కుమార్, వెంకటరావు కడుపుట్ల శ్రీను, బొడ్డేటి దేముళ్ళు, శానిటరీ ఇన్స్పెక్టర్ అప్పారావు, మలేరియా డిపార్ట్మెంట్ సూపర్వైజర్ నరేష్, శానీటరీ సిబ్బంది, మలేరియా డిపార్ట్మెంట్ సిబ్బంది, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా టంగుటూరి జయంతి వేడుకలు



**పార్వతీపురం, ఆగస్టు 23, మేజర్ న్యూస్ :** టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి వేడుకలు కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో శనివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జాయింట్ కలెక్టర్ ఎస్.ఎస్.శోబిక హాజరై టంగుటూరు ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాలను వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ టంగుటూరి ప్రకాశం పంతులు ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా పని చేశారని కొనియాడారు. స్వాతంత్ర్య ఉద్యమ పోరాటంలో బ్రిటిష్ తుపాకీకి ఎదురునిలిచి గుండె చూపిన ధైర్యశీలి అని అన్నారు. అకుంఠిత ధైర్యసాహసాలకు, అసమాన త్యాగనిరతికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచిన టంగుటూరి ప్రకాశం పంతులు నేటి తరానికి ఆదర్శమని ఆమె ప్రశంశించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ కార్యాలయంలోని పలు విభాగాల పర్యవేక్షకులు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## గొరడ, దేరువాడకు ఆర్టీసీ బస్సు సౌకర్యాన్ని కల్పించాలి

### ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇచ్చిన బిజెపి నాయకులు



**గుమ్మలక్ష్మీపురం, ఆగస్టు 23 (మేజర్ న్యూస్) :** గుమ్మలక్ష్మీపురం నుండి గొరడ, దేరువాడ కు ఆర్టీసీ బస్సు సౌకర్యాన్ని కల్పించాలని భారతీయ జనతా పార్టీ నాయకులు కద్రక అప్పలస్వామి, మద్ది దొరబాబు, మజ్జి ప్రసాదరావు, బోరిగి తిరుపతిరావు, కురుపాం ఎమ్మెల్యేకు శనివారం వినతి పత్రం అందజేశారు. మండలంలోని లోవ ముఠా గ్రామలైన గొరడ, దేరువాడ నుండి రాకపోకలకు గిరిజనులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారన్నారు. ఈ మేరకు గిరిజనులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ఆయా గ్రామాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యాన్ని కల్పించాలని కోరారు. ఈ బస్సును ఏర్పాటు చేస్తే గిరిజనులకు ఎంతో సౌకర్యం కలుగుతుందని, మండలంలోని బ్యాంకు పనులు గాని, తహసిల్దార్ ఆఫీస్, ఎంపీడీవో ఆఫీసు పనులుగాని సక్రమంగా తొందరగా జరుగుతాయన్నారు.

## పరిసరాలు పరిశుభ్రత ప్రతీ పౌరిడి బాధ్యత

### – ఐటిడిఏ పీఓ పవార్ స్వప్నిల్ జగన్నాద్





**సీతంపేట ఆగష్టు 23 మేజర్ న్యూస్ :** స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా సీతంపేట ఐటిడిఏ కార్యాలయ పరిసరాలను ఐటిడిఏ నూతన ప్రాజెక్టు అధికారి పవార్ స్వప్నిల్ జగన్నాథ్ శనివారం శుభ్రం చేశారు. ఈ సందర్భంగా కార్యాలయ పరిసరాలలో ఉన్న ప్లాస్టిక్ వ్యర్థాలను, ఇతర చెత్తను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ పరిసరాలను శుభ్రం చేయడంలో ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర యొక్క ప్రతిజ్ఞను అధికారులు సిబ్బందితో కలిసి చేశారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ ఏపీవో జి.చిన్నబాబు, ఏవో వి.సునీల్, అకౌంట్స్ అధికారి విజయరాణి, పీహెచ్ఓ వెంకట గణేష్, ఇతర అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అరకొర ఎరువుల సరఫరాతో అన్నదాతల అవస్థలు

- ఒక రైతుకు ఒక యూరియా ఒక డిఏపి బస్తా సరఫరా
- కర్షకుల కష్టాలు పట్టించుకోని వ్యవసాయశాఖ అధికారులు
- ఎరువుల కోసం రైతులకు తప్పని ఇబ్బందులు




**సీతానగరం ఆగస్టు 23, మేజర్ న్యూస్ :** ప్రస్తుత ఖరీఫ్ సీజన్ కు సంబంధించి ఎరువుల కోసం కర్షకులకు కష్టాలు తప్పడం లేదు. ప్రస్తుతం మండల పరిధిలోని ఆయా గ్రామా ల్లో వరి ఉభాలు ముమ్మరంగా జరుగుతున్న నేపథ్యంలో రైతులకు అవసరమైన ఎరువులు పూర్తిస్థాయి లో సరఫరాకు వ్యవసాయ శాఖ అధికారులు తగు చర్యలు చేపట్టడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు.ఎరువు ల కోసం రైతులు పడుతున్న ఇబ్బం దులను వ్యవసాయ శాఖ అధికారు లు పట్టించు కోకుండా రైతు సేవా కేంద్రాల ద్వారా అరకొర ఎరువులు సరఫరా చేస్తుండడంతో అన్నదాత లు అవస్థలకు గురవుతున్నారు. ఎరువుల సరఫరాలో వ్యవసాయ శాఖ అధికారుల ముందస్తు ప్రణాళిక లు లేని కారణంగా భూములు తక్కువ ఉన్న అదేవిధంగా ఎక్కువ ఉన్న ఒక రైతుకు ఒక యూరియా, ఒక డిఏపి బస్తా సరఫరా చేస్తుండ డంతో ఏమి చేయాలో అర్థం కావడం లేదని అన్నదాతలు ఆందోళన చెందు తున్నారు.ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి మండల పరిధిలోని ఆయా గ్రామాల్లోని రెండో విడత రైతు సేవా కేంద్రాలు ద్వారా డిఏపి, యూరియా సరఫరా ప్రారంభించారు.

అయితే ఎరువులు సరిపడినంత తెప్పించని కారణంగా ఆయా గ్రామాల రైతులకు రైతు సేవా కేంద్రాలు ద్వారా ఒక రైతుకు ఒక యూరియా, ఒక డిఏపి బస్తా ఇస్తుండడంతో ఏమి చేయాలో తెలియడం లేదని రైతులు పేర్కొం టున్నారు.సేవా కేంద్రాల పరిధి లోని ఆయా గ్రామాల రైతులు ఎరువులు కోసం అధిక సంఖ్యలో వస్తున్నారు. అయితే వ్యవసాయ శాఖ అధికారు లు తెప్పించిన యూరియా,డిఏపి బస్తాలు తక్కువ, రైతులు ఎక్కువ మంది రావడంతో వున్న మేరకు పంపిణీ చేస్తున్నామని చెప్తున్నప్పటికీ అనుమానాలు రాక మానదు. దీంతో ఎరువులు అందని రైతులు తీవ్ర నిరాశతో వెను తిరుగుతున్నారు.

## ప్రజలకు చేరువుగా అధునాతన వైద్యం

### ఉచిత గుండె వైద్య శిబిరాన్ని పరిశీలించిన డిఎంహెచ్ఓ డాక్టర్ భాస్కరరావు



**పార్వతీపురం,ఆగస్టు23, మేజర్ న్యూస్ :** పిల్లల మెరుగైన ఆరోగ్యం కోసం వైద్యారోగ్యశాఖ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. భాస్కరరావు పేర్కొన్నారు. ఎన్.హెచ్ఎమ్&ఆర్.బి.ఎస్.కె ప్రోగ్రాంలో బాగంగా జిల్లా బాలల సత్వర చికిత్సా కేంద్రంలో శనివారం నిర్వహించిన ఉచిత గుండె వైద్య శిబిరాన్ని ఆయన పరిశీలించారు. విశాఖపట్నం, మెడికవర్ హాస్పిటల్స్ నుండి విచ్చేసిన పిల్లల గుండె వైద్య నిపుణులు డాక్టర్ ఎ. అశోక్ రాజు ఆరోగ్య తనిఖీలు చేపట్టారు.గుండె సంబంధిత సమస్యలతో జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి కేంద్రానికి తీసుకువచ్చిన 18 ఏళ్ల లోపు బాలలకు ఆయన 2డి ఇఖో పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ అక్కడ వారి ఆరోగ్య పరీక్షల వివరాలు,ఆరోగ్య స్థితిగతులపై వైద్యుణ్ణి అడిగి తెలుసుకున్నారు. మొత్తం 26 మందికి పరీక్షలు నిర్వహించగా వారిలో నలుగురికి శస్త్ర చికిత్సలు,ముగ్గురికి కార్డియాక్ ఇంటర్వెన్షన్ కొరకు మొత్తం ఏడుగురు బాలలను మెడికవర్ ఆసుపత్రి రిఫర్ చేస్తున్నామని వీరికి ఎన్టీఆర్ వైద్య సేవా పథకం ద్వారా చికిత్స అందించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్.బి.ఎస్.కె అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరావు,డిపిఎంఓ డా రఘుకుమార్, డిఇఐసి పిల్లల వైద్య నిపుణులు డా.భరత్ చంద్ర, ఎపిడిమియాలజిస్ట్ డా కౌశిక్,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రులను కలసిన చొంగ శివానంద్





**పాలకొండ, ఆగస్టు 23,మేజర్ న్యూస్ :** హిందీ ప్రచార సభ హైదరాబాద్ ప్రతినిధి బృందంతో కలిసి స్థానిక హిందీ శిక్షక్ ట్రైనింగ్ కాలేజీ డైరెక్టర్, ఏపీ హిందీ ప్రచార సభ సభ్యులు చొంగ శివానంద్ ఢిల్లీలో పలువురు కేంద్ర మంత్రులను కలిసి రాష్ట్రంలో హిందీ భాషాభివృద్ధికి చర్యలు తీసుకోవలసినదిగా వినతి పత్రములు అందించి విజ్ఞప్తి చేశారు. కేంద్ర పౌర విమానయాన శాఖా మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడును కలిసి రాష్ట్రంలో హిందీ భాషాభివృద్ధికి సహకరించవలసినదిగా వినతి పత్రం అందించి కోరారు. కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు సానుకూలంగా స్పందించి హిందీ భాష అభివృద్ధికి సహకరిస్తానని అన్నారని శివానంద్ తెలిపారు. అనంతరం కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి నిత్యానంద రాయ్, కేంద్ర విద్యా శాఖా మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తదితరులను కలసి వినతి పత్రములు అందించారు. హిందీ ప్రచార సభ హైదరాబాద్ జనరల్ సెక్రెటరీ ఎస్. గైబువల్లి నేతృత్వంలో ప్రతినిధి బృందం సభ్యులు ప్రచార సభ రాష్ట్ర ప్రచార కార్యదర్శి కోనే శ్రీధర్, చొంగ శివానంద్, న్యాయ సలహాదారు నరసింహారెడ్డి, సభ్యులు పి.రవిప్రసాద్, ఏ.అభిమన్యు తదితరులు మంత్రులను కలిసిన వారిలో ఉన్నారు.

## శబాష్.. ప్రకృతాంబ



**పాలకొండ, ఆగస్టు 23, మేజర్ న్యూస్ :** పాలకొండ సబ్ డివిజన్లో శక్తి టీం 3లో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న చింతాడ ప్రకృతాంబ చేసిన సేవలను గుర్తించి జిల్లా ఎస్పీ మాదవ రావు అభినందిస్తూ ప్రశాంశ పత్రాన్ని అందజేశారు. శక్తి యాప్, సైబర్ క్రైమ్, డ్రగ్స్ సంబంధించినటువంటి వాటికోసం అనేక పాఠశాలలు, కళాశాలలతో పాటు ప్రజలు రద్దీగా ఉన్న ప్రాంతాలలో విద్యార్థిని, విద్యార్థులకే కాకుండా అనేక మంది ప్రజలకు సైబర్ క్రైమ్, డ్రగ్స్ గురించి అవగాహన కల్పించడంలో ముందుంజ ఉండడంతో తమ సేవలను గుర్తించి పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ చింతాడ ప్రకృతాంబను అభినందించడం పాటు ప్రశంసా పత్రాన్ని అందజేశారు దీంతో తోటి సిబ్బంది, బంధుమిత్రులు శ్రేయోభిలాషులు ఆమెను అభినందించారు.

### గణేష్ ఉత్సవాల నిర్వహణకు
# అనుమతులు తప్పనిసరి



**నెల్లిమర్ల, ఆగస్టు 23, మేజర్ న్యూస్ :** గణేష్ ఉత్సవాల నిర్వహణ, మండపాల ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని ఎస్ఐ బి.గణేష్ తెలిపారు. నెల్లిమర్ల పోలీసు స్టేషన్‌లో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. గణేష్ మండపాలు, పందిళ్ళ ఏర్పాటుకు మండల పరిధిలో ప్రతి ఒక్క గణేష్ విగ్రహానికి అనుమతులు తప్పనిసరిగా పొందాలని చెప్పారు. అయితే మండపాల ఏర్పాటుకు ఎటువంటి చలానాలు చెల్లించనవసరం లేదని చెప్పారు. ఈనెల 27న నిర్వహించనున్న వినాయక ఉత్సవాలు, నవరాత్రులను ఎలాంటి అవాంచనీయ సంఘటనలు, అసాంఘిక కార్యకలాపాలకు తావు లేకుండా పోలీస్ వారికి సహకరిస్తూ జరుపుకోవాలని సూచించారు. గణేష్ ఉత్సవాలు నిర్వహించనున్నవారు ముందుగా ఒక కమిటీగా ఏర్పడి, ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సింగిల్ విండో విధానంతో https://ganeshutsav.net క్లిక్ చేసి, నిర్ధేసించిన అనుమతులు పొందాలని చెప్పారు. సింగిల్ విండో విధానంతో ప్రజలు సులభంగా గణేష్ ఉత్సవాల నిర్వహణ, మండపాల ఏర్పాటు, ఊరేగింపులు, నిమజ్జనం అనుమతులు ఎటువంటి చలానాలు చెల్లించనవసరం లేకుండా పొందొచ్చన్నారు.

## కమ్యూనిస్టు నేత సురవరం మృతి తీరనిలోటు



**నెల్లిమర్ల, ఆగస్టు 23, మేజర్ న్యూస్ :** దేశంలో కార్మికులు, రైతులు, ప్రజల సమస్యలపై అలుపెరగని పోరాటం చేసిన సిపిఐ మాజీ జాతీయ కార్యదర్శి, మాజీ పార్లమెంట్ సభ్యులు సురవరం సుధాకర్ మృతి పార్టీకి తీరనిలోటని ఆపార్టీ మండల కార్యదర్శి మొయిద పాపారావు అన్నారు. మండలంలోని కొండగుంపాం గ్రామంలో సురవరం చిత్రపటానికి శనివారం ఘన నివాళ్లర్పించారు. పాపారావు మాట్లాడుతూ సురవరం మరణం కమ్యూనిస్టు ఉద్యమానికే కాకుండా దేశ తాడిత పీడిత ప్రజలకు తీరనిలోటని అన్నారు. చట్ట సభల్లో పేద ప్రజలు, కార్మికులు, రైతుల సమస్యలపై గొంతువిప్పి సమస్యలు పరిష్కరించేవారని చెప్పారు. సురవరం ఆశయ సాధనకు కృషి చేస్తామని చెప్పారు. సురవరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో యడ్ల పైడన్న, బెల్లాన ఆదినారాయణ, పోలిపల్లి సూరి తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీపురంలో "స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్" కార్యక్రమం



**బాడంగి, ఆగస్టు 23 (మేజర్ న్యూస్) :** బాడంగి మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో శనివారం "స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపిటిసి పాలవలస గౌరు, సర్పంచ్ పాలవలస పార్వతి ఆధ్వర్యం వహించారు.రాష్ట్రవ్యాప్తంగా పరిశుభ్రతను నెలకొల్పాలన్న దూరదృష్టితో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించిన ఈ ఉద్యమంలో గ్రామస్థులు చురుకుగా పాల్గొన్నారు. గ్రామంలోని వీధులు, ప్రజా ప్రదేశాల్లో శుభ్రతా కార్యక్రమాలు చేపట్టి ప్రజల్లో అవగాహన కల్పించారు గ్రామస్తుల ఇంటింటికి వెళ్లి తడి చెత్త పొడి చెత్త వేరు చేసి ఇవ్వాలని అవగాహన కల్పించారు ఈ సందర్భంగా మాట్లాడిన పాలవలస గౌరు గారు, "పరిశుభ్రత అంటే ఆరోగ్యం, పరిశుభ్రమైన వాతావరణంలోనే అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన తెలుపుతూ గ్రామంలో ర్యాలీ నిర్వహించి గ్రామస్తుల అందరి చేత ప్రతిజ్ఞ చేయించి అవగాహన కల్పించారు ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి" అని పేర్కొన్నారు.గ్రామ ప్రజలందరూ ఏకతాటిపైకి వచ్చి స్వచ్ఛ దివస్‌ను విజయవంతం చేయడంతో కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది.

# తెల్లదొరలను హడలెత్తించిన తెలుగు తేజం ప్రకాశం పంతులు



### – డాక్టర్ డివిజి శంకర్రావు

**విజయనగరం టౌన్, ఆగస్టు 23, మేజర్ న్యూస్ :** గాంధీజీ పిలుపుతో మద్రాసు నుంచి స్వాతంత్ర్య ఉద్యమంలో మనసా వాచా కర్మణా దూకిన ప్రకాశం పంతులు తెల్ల దొరలను హడలెత్తించారని ఎస్టీ కమిషన్ పూర్వ చైర్మన్, మాజీ ఎంపీ డాక్టర్ డివిజి శంకర్రావు పేర్కొన్నారు . తెలుగు భాషా పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో గురజాడ పాఠశాలలో ఏర్పాటుచేసిన టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ నేటి విద్యార్థులు టంగుటూరి ప్రకాశం ను స్ఫూర్తిగా తీసుకొని పట్టుదలతో అనుకున్న లక్ష్యాన్ని సాధించాలని పిలుపునిచ్చారు. తెలుగు భాషా పరిరక్షణ సమితి అధ్యక్షులు సముద్రాల గురు ప్రసాద్ మాట్లాడుతూ 'నాది అనేది నాకు ఉండకూడదు' అనే సిద్ధాంతాన్ని స్వీకరించి ఆజన్మాంతమూ నూటికి నూరు పాళ్ళూ అచరించిన కర్మ యోగి అని ,తన దీక్షలో విధి నిర్వహణలో పట్టింపువచ్చెనా, బ్రహ్మంతటి వాడినైనా నిలదీయగల ధీశాలి టంగుటూరి అని అభివర్ణించారు. కార్యక్రమంలో ముందుగా టంగుటూరి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సమావేశంలో గురజాడ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పూడి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్తవలసలో వర్ణాంధ్ర స్వచ్ఛంద

**కొత్తవలస, ఆగస్టు 23 (మేజర్ న్యూస్) :** స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర "స్వచ్ఛ" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇన్చార్జ్ ఎంపీడీవో శ్రీదేవి. ఈవో శైలజ ఆధ్వర్యంలో సానిటరీ సూపర్వైజర్ ఎం వి ఆర్ఎల్ఎస్ ప్రసాద్ పంచాయతీ సిబ్బందితో కలిసిశనివారం స్థానిక జంక్షన్లో మానవహారం నిర్వహించి అనంతరం నూకాలమ్మ గుడి వరకు ర్యాలీగా వెళ్లారు. రాష్ట్రవ్యాప్తంగా పరిశుభ్రతను నెలకొల్పాలన్న గ్రామంలోని వీధులు, ప్రజా ప్రదేశాల్లో శుభ్రతా కార్యక్రమాలు చేపట్టి ప్రజల్లో అవగాహన కల్పించారు. గ్రామస్తుల ఇంటింటికి వెళ్లి తడి చెత్త పొడి చెత్త వేరు చేసి ఇవ్వాలని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ "పరిశుభ్రత అంటే ఆరోగ్యం, పరిశుభ్రమైన వాతావరణంలోనే అభివృద్ధి సాధ్యమవుతుందని ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి" అని పేర్కొన్నారు. అనంతరం కలిసి అందరూ కలిసి ప్రతిజ్ఞ చేశారు ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.




# ఈ నెల 25 నుంచి 31 వరకు స్మార్ట్ కార్డుల పంపిణీ

### – తాసిల్దార్ జి.హేమంత్ కుమార్ పంపిణీకి శ్రీకారం



**తెర్లాం, ఆగస్టు 23, మేజర్ న్యూస్ :** ఈనెల 25 నుంచి 31వ తేదీ వరకు స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమం జరుపు తలపెట్టినట్టు తాసిల్దార్ జి హేమంత్ కుమార్ తెలిపారు. శనివారం తాసిల్దార్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ గ్రామ సచివాలయం సిబ్బంది మరియు రేషన్ డిపో డీలర్ సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని చేయనున్నట్టు ఆయన వివరించారు. ఈ కార్డులు పంపిణీలో సచివాలయం ఉద్యోగు డీలర్ చేతివాటం ప్రదర్శించినట్లు తన దృష్టికి వస్తే వారి పైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామాల్లో ఉన్న లబ్ధిదారులకు ఇంటింటికి వెళ్లి కార్డులు అందజేయాలన్నారు. ఒకవేళ కార్డుదారుడు వలస వెళ్లిన మరే ఇతర సమస్యలపై దూరమైన అలాంటి వారి కార్డులు తన కార్యాలయంలో ఉంచబడతాయన్నారు. అయితే రేషన్ కార్డు తీసుకునే లబ్ధిదారుడు ఆ కార్డులో ఏ ఒక్క సభ్యుడైన ఉంటే ఆ సభ్యుడికి కార్డు అందజేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని దీనిని విజయవంతం చేయవలసిన బాధ్యత ఆంధ్రపైన ఉందని ఆయన తెలియజేశారు.

**స్మార్ట్ కార్డులు బాక్సులు పంపిణీ :** శనివారం స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో సచివాలయం ఉద్యోగులు రేషన్ డిపో డీలర్లు తో సమాసమై స్మార్ట్ కార్డులు వారికి తాసిల్దార్ జి హేమంత్ కుమార్ అందజేశారు. కార్డు ఏ విషయంలోనైనా తనకి అందలేదని ఫిర్యాదులు అందితే క్షమించేది లేదని ఆయన హెచ్చరించారు. ఈ ఐదు రోజుల కార్యక్రమం సచివాలయం ఉద్యోగులు చేపట్టి విజయవంతం చేసేందుకు కృషి చేయాలని ఒకవేళ గడువు దాటిన తదుపరి ఉన్న కార్డులను రేషన్ డిపో డీలర్లకు అందించాలని ఆయన సూచించారు కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ గొంగాడ సత్యనారాయణ రెవెన్యూ ఉద్యోగులు వీఆర్వోలు సచివాలయం ఉద్యోగులు వీఆర్ఏలు తదితరులున్నారు.

## బొబ్బిలి పట్టణంలో నాలుగు బార్‌లు మంజూరు : ఎక్సైజ్ సిఐ



**బొబ్బిలి, ఆగస్టు 23, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాబోయే మూడు సంవత్సరాలకు కొత్తగా బార్ పాలసీని ప్రకటించిందని ఎక్సైజ్ సిఐ పి.చిన్నం నాయుడు చెప్పారు. దీనిలో భాగంగా మన బొబ్బిలి మున్సిపాలిటీ పరిధిలో నాలుగు కొత్త బార్లకు దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఈ దరఖాస్తులు ఆగష్టు 18 నుంచి స్వీకరిస్తున్నామని చెప్పారు.దరఖాస్తు దాఖలు చేయడానికి చివరి తేదీ ఈ నెల 26 సాయంత్రం ఐదు గంటల వరకు స్వీకరిస్తామని, అప్లికేషన్ ఫీజు 5 లక్షల రూపాయలు ఇది తిరిగి ఇవ్వబడదు. బార్లకు సంబంధించిన అప్లికేషన్స్ విజయనగరం పట్టణంలో గల కలెక్టరేట్ వద్దగల జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి(ఈ ఎస్ ఆఫీసు) వారి కార్యాలయంలో స్వీకరించబడును.ఒక సంవత్సరానికి లైసెన్స్ ఫీజు 55 లక్షలు. ఒక వ్యక్తి ఎన్ని అప్లికేషన్లు అయినా వేయవచ్చును. లాటరీ ఈ నెల ఆగష్టు 28 విజయనగరంలో నిర్వహించబడును. లాటరీలో సెలెక్ట్ అయిన వ్యక్తి ఈ బారును మూడు సంవత్సరాలు పాటు వ్యాపారం నిర్వహించుకోవచ్చునని ఎక్సైజ్ సిఐ చిన్నం నాయుడు చెప్పారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

## – నగర పంచాయతీ చైర్ పర్సన్ సరోజిని, కమిషనర్ జయరాం



**నెల్లిమర్ల, ఆగస్టు 23, మేజర్ న్యూస్ :** ప్రతిఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని చైర్ పర్సన్ బంగారు సరోజిని, కమిషనర్ జయరాం సూచించారు. నెల్లిమర్ల నగరపంచాయతీ కార్యాలయం నుంచి రామతీర్థం జంక్షన్ వరకు స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర ర్యాలీ శనివారం నిర్వహించారు. వర్షాకాలం దృష్ట్యా సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని చెప్పారు. పట్టణవాసులు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిసరాలను పరిశుభ్రంగా ఉంచితే రోగాలకు దూరంగా ఉండొచ్చన్నారు. ఎక్కడైనా పారిశుధ్య పనులు సక్రమంగా నిర్వహించకపోతే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో శానిటేషన్ ఇన్స్పెక్టర్ ఉమాభాస్కర్, కౌన్సిలర్ జనా సంధ్యారాణి, కూటమి నాయకులు లెంక అప్పలనాయుడు, అప్పికొండ రవికుమార్, బైరెడ్డి కళ్యాణ్, పారిశుధ్య సిబ్బంది, మెప్మా ఆర్పీలు పాల్గొన్నారు.

### గణేష్ ఉత్సవాల నిర్వహణకు


# అనుమతులు తప్పనిసరి ఎస్ఐ



**లక్క వరపు కోట ఆగస్టు 23, మేజర్ న్యూస్ :** గణేష్ ఉత్సవాల నిర్వహణ, మండపాల ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని ఎస్ఐ నవీన్ పడాల్ తెలిపారు. ఎల్ కోట పోలీసు స్టేషన్ లో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. గణేష్ మండపాలు, పందిళ్ళ ఏర్పాటుకు మండల పరిధిలో ప్రతి ఒక్క గణేష్ విగ్రహానికి అనుమతులు తప్పనిసరిగా పొందాలని చెప్పారు. అయితే మండపాల ఏర్పాటుకు ఎటువంటి చలానాలు చెల్లించనవసరం లేదని చెప్పారు. ఈనెల 27న నిర్వహించనున్న వినాయక ఉత్సవాలు, నవరాత్రులను ఎలాంటి అవాంచనీయ సంఘటనలు, అసాంఘిక కార్యకలాపాలకు తావు లేకుండా పోలీస్ వారికి సహకరిస్తూ జరుపుకోవాలని సూచించారు. గణేష్ ఉత్సవాలు నిర్వహించనున్నవారు ముందుగా ఒక కమిటీగా ఏర్పడి, ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సింగిల్ విండో విధానంతో https://ganeshutsav.net క్లిక్ చేసి, నిర్ధేసించిన అనుమతులు పొందాలని చెప్పారు. సింగిల్ విండో విధానంతో ప్రజలు సులభంగా గణేష్ ఉత్సవాల నిర్వహణ, మండపాల ఏర్పాటు, ఊరేగింపులు, నిమజ్జనం అనుమతులు ఎటువంటి చలానాలు చెల్లించనవసరం లేకుండా పొందొచ్చన్నారు వూరే గింపులో డిజేలు బాణా సంచా పేలుళ్లతో ప్రజలకు ఇబ్బంది కల్పించే వారి పై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

# కాళికాదేవి కరుణించవమ్మా

## 108 కడప కలసాల పవిత్ర జలాలతో అమ్మవారికి శుద్ధోదక స్నానం





**పూసపాటిరేగ, ఆగస్టు 23, మేజర్ న్యూస్ :** శ్రావణమాసం చివరి అమావాస్య తో పాటు శనివారం కూడా కలిసి రావడంతో మండలంలోని పురాతన ద్వాదశ దేవాలయంలో ఉన్న శ్రీ మహంకాళి అమ్మవారికి 108 కడప కలస పవిత్ర జలాలతో సుధోధిక స్నానాన్ని శనివారం నిర్వహించారు. అదేవిధంగా వివిధ వర్ణాలతో కూడిన చక్ర స్నానాన్ని అమ్మవారికి నిర్వహించారు. అమ్మవారికి పంచామృతాలతో కూడిన అభిషేకాలను కూడా నిర్వహించారు. అనంతరం అమ్మవారికి పట్టు వస్త్రాలతో పాటు వివిధ పుష్పాలతో అలంకరించారు. అమ్మవారికి దేవి ఖడ్గమాలతో పాటు లలితా సహస్రనామాలను కూడా నిర్వహించగా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అనంతరం అమ్మవారిని దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ప్రధాన అర్చకులు ప్రసాదరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ అభిషేక కార్యక్రమంలో దేవస్థాన అధికార సిబ్బంది బ్రహ్మానంద రెడ్డి కూడా పాల్గొన్నారు.

# టంగుటూరి జీవితం భావితరాలకు ఆదర్శం

## – జయంతి వేడుకల్లో జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేడ్కర్



**విజయనగరం, అగస్టు 23, మేజర్ న్యూస్ :** ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జీవితం భావి తరాలకు ఆదర్శమని జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ అభిప్రాయం వ్యక్తం చేశారు. కలెక్టరేట్ ఆడిటోరియంలో శనివారం టంగుటూరి 154వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రకాశం పంతులు చిత్ర పటానికి పూల మాలలు వేసి జిల్లా కలెక్టర్, సంయుక్త కలెక్టర్ తదితరులు నివాళులర్పించారు. పేదరికంలో పుట్టి , పూట కూలీగా పని చేస్తూ ఉన్నత విద్యావంతునిగా, పత్రికా సంపాదకునిగా, ప్రజా నాయకునిగా, స్వాతంత్ర్య సమర యోధునిగా, ముఖ్యమంత్రిగా ఎదిగి, సంపాదించిన దానిని ప్రజలకే పంచి, పేదవానిగా మరణించిన మహా నీయుడని కొనియాడారు . వీరి జీవితం అందరికీ ఆదర్శమని కలెక్టర్ పేర్కొన్నారు.

సంయుక్త కలెక్టర్ సేతు మాధవన్ మాట్లాడుతూ సైమన్ గోబాక్ నినాదంతో బ్రిటిష్ వారికి ఎదురొడ్డి గుండె చూపిన ధైర్యశాలి అని పేర్కొన్నారు. రైతుల కోసం అనేక ప్రోజెక్టులను చేపట్టారని, వాటి ఫలాలను రైతులు నేడు అనుభవిస్తున్నారని తెలిపారు. అలాగే విద్యా పరంగా శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయాన్ని స్థాపించి విద్యా వ్యాప్తికి కృషి చేశారని తెలిపారు. యువతకు వారు చూపిన మార్గం ఆదర్శమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.ఓ శ్రీనివాస మూర్తి, సి.పి.ఓ బాలాజీ, జిల్లా వ్యవసాయ అధికారి తారక రామారావు, మార్కుఫెడ్ డి.ఎం వెంకటేశ్వర రావు, పలు శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# స్వీయ నియంత్రణ, సానుకూల దృక్పథం పోలీసు వృత్తిలో కీలకం

## – సీనియర్ సైకాలజిస్ట్ డా.సూర్యనారాయణ



**విజయనగరం టౌన్, ఆగస్టు 23, మేజర్ న్యూస్ :** ప్రముఖ సైకాలజిస్ట్ మరియు సెంట్రల్ ట్రైబల్ యూనివర్శిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ పరిపాలనాధికారి డా. ఎన్.వి.ఎస్.సూర్యనారాయణ పోలీస్ ట్రైనింగ్ కాలేజ్, విజయనగరంలో వ్యక్తిత్వ వికాసంపై ట్రైనర్స్ ఆఫ్ ట్రైనర్స్ కార్యక్రమంలో భాగంగా శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇది ప్రత్యేకంగా పోలీస్ ట్రైనర్స్ కోసం నిర్వహించబడిందని, వీరు తదుపరి కొత్తగా నియమించబడిన పోలీస్ కానిస్టేబుళ్లకు ఈ శిక్షణ మాడ్యూల్స్‌ను అందించనున్నామన్నారు. ఈ టిఓటి శిక్షణ ట్రైనర్స్ సామర్థ్యాన్ని పెంపొందించి, కొత్త కానిస్టేబుళ్లకు సమర్థవంతమైన వ్యక్తిత్వ వికాస శిక్షణ అందించడానికి తోడ్పడుతుందని అన్నారు. అనంతరం పవర్ పాయింట్ ప్రెజెంటేషన్, ప్రత్యక్ష ఉదాహరణలు, మరియు ఇంటరాక్టివ్ ఆక్టివిటీస్ ద్వారా వ్యక్తిత్వ వికాసంలోని పలు అంశాలను వివరించారు. ముఖ్యంగా స్వీయ నియంత్రణ, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, భావోద్వేగ ప్రజ్ఞ, సానుకూల దృక్పథం, నాయకత్వ లక్షణాలు, ఒత్తిడి నిర్వహణ వంటి అంశాలను ప్రాముఖ్యతతో వివరించారు. ఈ కార్యక్రమంలో పీటీసీ అధికారులు, సీఐలు, ఎస్ఐలు మరియు వివిధ హెూదాలలో ఉన్న పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రత పాటించాలి : డిఎల్‌డిఓ



**చీపురుపల్లి, ఆగస్టు 23 మేజర్ న్యూస్ :** పరిసరాల పరిశుభ్రతను అందరూ పాటించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని చీపురుపల్లి మండల ప్రత్యేక అధికారి, డిఎల్‌డిఓ హేమ సుందరరావు కోరారు. చీపురుపల్లి గ్రామపంచాయతీ ఏరియా ఆసుపత్రి పరిసరాల్లో ప్రత్యేక స్వర్ణంద్ర, స్వచ్ఛ ఆంధ్ర సందర్భంగా పారిశుధ్య కార్యక్రమాలు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా శివరాం రోడ్, కొత్త అగ్రహారం, సెగిడి వీధి, విజయ కాలనీ తదితర ప్రాంతాల్లో కాలువల పూడుకలు తొలగిస్తూ పారిశుధ్య కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారి డి.ధర్మరాజు, రెవిన్యూ, మండల పరిషత్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి వై.ఝాన్సీరాణీ, శానిటరీ ఇన్స్పెక్టర్ వేణుగోపాలరావు, నాసక రాము తదితరులు పాల్గొన్నారు.

# పి-ఫోర్ నియోజకవర్గ కమిటీ సభ్యునిగా ఆళ్ల వెంకటేశ్వరరావు



**భోగాపురం, ఆగస్టు 23: మేజర్ న్యూస్ :** స్వర్ణాంధ్ర పి-ఫోర్ ఫౌండేషన్ నియోజకవర్గ కమిటీ సభ్యునిగా భోగాపురానికి చెందిన పదవీ విరమణ ఉపాధ్యాయుడు ఆళ్ల వెంకటేశ్వరరావు నియామకమయ్యారు. ఈ సందర్భంగా శనివారం ప్రభుత్వం నుండి అధికారికంగా ఉత్తర్వులు వచ్చాయి. విద్య, ఆరోగ్యం, యువతకు ఉపాధి అవకాశాలను కల్పించడంలో వెంకటేశ్వర రావు పాత్ర ఎంతో గొప్పది. ఇటువంటి సేవ సామాజిక కార్యక్రమాల్లో గత 30 ఏళ్లుగా అనుభవజ్ఞుడైన ఈయన నియామకంపై పలువురు అభినందనలు తెలియజేశారు. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా, జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ కోఆర్డినేటర్ గా, అనేక కార్యక్రమాలకు జాతీయస్థాయి న్యాయ నిర్ణేతగా ఉంటూ అనేక కార్యక్రమాలను తన భుజస్కందాలపై వేసుకొని నడిపించేవారు. పదవీ విరమణ పొందిన తరువాత కూడా నిరక్షరాస్యత నిర్మూలన, కళాజాతలు నిర్వహిస్తూ తన బాధ్యతను నెరవేర్చేవారు. కమిటీ చైర్మన్ నియోజకవర్గ ఎమ్మెల్యే లోకం నాగమాధవి ఆధ్వర్యంలో ఇంతటి అవకాశం ఇవ్వడంపై కృతజ్ఞతలు తెలిపారు.

### ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం ఆవరణలో

# పిచ్చి మొక్కలు తొలగించిన అంగన్వాడీ కార్యకర్తలు



**బొబ్బిలి, ఆగస్టు 23: మేజర్ న్యూస్ :** ఐసీడియస్ కార్యాలయం నందు స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా మాన్సున్ హైజిన్ కార్యక్రమంలో భాగంగా శనివారం కార్యలయ ఆవరణలో పిచ్చి మొక్కలు తొలగించడం జరిగింది. ఖాళి సీసాలు డబ్బాలు తొలగించడం జరిగింది. కార్యాలయం ఆవరణ అంతా శుభ్రపరచడం జరిగింది. అనంతరం ప్రతిజ్ఞ చేయమైనది. ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్స్ ప్రభావతి, రాజు, శుభలక్ష్మి, పద్మ, మరియు రూరల్ అంగన్వాడీ హెల్పర్స్ పాల్గొన్నారు.

## టంగుటూరి ప్రకాశం పంతులుకి ఘనంగా నివాళులు



**బొబ్బిలి ఆగస్టు 23: మేజర్ న్యూస్ :** బొబ్బిలి మండల ప్రజా పరిషత్ కార్యాలయం బొబ్బిలి నందు శ్రీ లేటు టంగుటూరి ప్రకాశం పంతులు (ఆంధ్ర కేసరి) వారి జయంతి ఉత్సవములు ఘనముగా జరపడమైనది. ఈ కార్యక్రమమునకు డిడివో ఎం.కిరణ్ కుమార్, స్థానిక ఎంపీడీవో పి.రవికుమార్, డిప్యూటీ అల్లు భాస్కరరావు, ఎంపీడీవో మండల పరిషత్ సిబ్బంది టైపిస్టు శ్రీనివాసరావు, ఉపాధి ఎపిఓ రాజు, సుధాకర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మండల తెదేపా అధ్యక్షునిగా మహంతి



పూసపాటిరేగ, ఆగస్టు 23, మేజర్ న్యూస్: మండల తెదేపా అధ్యక్షునిగా రెల్లి వలసకు చెందిన మాజీ సర్పంచ్ మహంతి శంకరరావు ఎన్నికయ్యారు. గతంలో తెలుగు తమ్ముళ్ల అలకల మధ్య మొదటిసారి ఎన్నికైన శంకరరావు రెండోసారి తెదేపా మండల అధ్యక్షునిగా ఏ ఎన్నిక అయ్యేందుకు కూడా నాయకులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకొని రెండోసారి కూడా శంకర్రావు మండల శాఖ అధ్యక్షునిగా శనివారం తెలుగు తమ్ముళ్లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అయితే ఈసారి ఎన్నికల్లో కొంతమంది తెలుగు తమ్ముళ్లకు చెప్పకుండానే శంకర్రావును ఎన్నుకోవడంపై పలు విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికే తెదేపాలో వర్గ పోరుతో సతమతమవుతున్న పార్టీ రెండోసారి పద్యాలు చేపట్టిన శంకర్రావు పార్టీకి కంచు కోటగా ఉన్న తెలుగు తమ్ముళ్లను ఏకతాటిపై పసుపు మయంగా మారుస్తారా అన్నది వేచి చూడాల్సిందే మరి.

## కేజీబీవిలో విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు



**మెరకముడిదాం ఆగస్టు 23, మేజర్ న్యూస్ :** మెరకముడిదాం పి.హెచ్.సి పరిధిలో ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను డాక్టరు అజిత్ బాబు సందర్శన చేసారు. శనివారం సిబ్బందితో పాటు హాజరై బాలికలందరిని పరీక్షించి, తనిఖీలు నిర్వహించారు. పాఠశాలలో పారిశుధ్యం జరిగే విధానం పై ప్రిన్సిపాల్ గౌస్య బేగం ను డాక్టర్ అజిత్ బాబు అడిగి తెలుసుకున్నారు. పాఠశాల ప్రాంగణంలో తరగతి గదులను, వంట గది, శానిటరీ, స్నానపు గదుల నిర్వహణను పరిశీలించి తగు సూచనలు, సలహాలను సిబ్బందికి తెలియచేయడం జరిగినది. చిన్న రుగ్మతలు ఉన్న బాలికలు అందరికి తనిఖీ చేసి మందులు ను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో కౌమార కిశోర బాలికలు అందరికీ రోజు వారీ హెండ్ వాష్ పైన, వ్యక్తిగత పరిశుభ్రత పైన అవగాహన కల్పించి, సీజనల్ వ్యాధులు రాకుండా కాచి చల్లార్చిన నీటిని త్రాగమని డాక్టర్ అజిత్ బాబు అవగాహన కల్పించారు. పాఠశాల ప్రిన్సిపల్ గౌస్య బేగం, సిబ్బందికి సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ అజిత్ బాబు, సిహెచ్ఓ రామ రావు, సూపర్ వైజర్స్, ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్త పాల్గొన్నారు.

## పరిసరాలు పరిశుభ్రతతోనే ప్రజల ఆరోగ్యం : ఎంపీడీఓ జి.భాస్కర రావు






**మెరకముడిదాం ఆగస్టు 23 మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని మెరకముడిదాం మండల పరిషత్ అభివృద్ధి అధికారి గొర్లె. భాస్కరరావు పిలుపు నిచ్చారు. శనివారం స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా చినబంటుపల్లి గ్రామంలో గ్రామ సందర్శన చేసారు. పంచాయతీ సర్పంచ్ ప్రతినిధి మాజీ జడ్పీటీసీ కోట్ల.విశ్వేశ్వర రావుతో కలిసి గ్రామ సందర్శన చేసి ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ప్రజలతో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ప్రతిజ్ఞ చేయించి, స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర పై అవగాహన కల్పించారు. మురుగ కాలవలును శుభ్రము చేయుట, నీరు నిల్వ లేకుండా చేసి, దోమలు ఉత్పత్తి చేయకుండా నిరోధించుట, చెత్త సేకరణ చేసి తడి చెత్త పొడి చెత్త విభజించి యస్ డబ్ల్యూ పిసిలకు తరలించడం పై పలు సూచనలు చేశారు. మాజీ జడ్పీటీసీ, సర్పంచ్ ప్రతినిధి కోట్ల. విశ్వేశ్వర రావు మాట్లాడుతూ, వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రభలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సచివాలయ సిబ్బంది అంతా ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు వీధులను శుభ్రంగా ఉంచాలని కోట్ల కోరారు .ఎక్కడైనా పారిశుధ్యం పనులు నిర్వహించకపోతే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీఓ శ్రీరాముల నాయుడుతో పాటు పంచాయతీ కార్యదర్శి అప్పారావు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ పోస్టులకు ఎంపికైన గురువులు వీరే













**తెర్లాం, ఆగస్టు 23 మేజర్ న్యూస్ :** 2025 డీఎస్సీ ఫలితాల్లో తెర్లాం మండలం నుంచి సత్తా చాటిన ఉపాధ్యాయ గురువులు వీరే.. అందుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. మండలం బూరిపేట గ్రామానికి చెందిన బూరీ తవిటి నాయుడు మూడు ఉపాధ్యాయ పోస్టులకు ఎంపికైన నందుకు ఆ గ్రామ ప్రజలు ప్రజా ప్రతినిధులు కుటుంబ సభ్యులు అందరూ హర్షం వ్యక్తం చేశారు. బి. తవిటీ నాయుడు తో పాటు అతని శిష్యుడు టి.గణేష్ కూడా వ్యాయామ ఉపాధ్యాయుడు గా ఎంపికైనాడు. అందుకు వారి తలిదండ్రులు బందువులుకూడ ఆనందం వ్యక్తం చేశారు.అలాగే అంట్లవార గ్రామానికి చెందిన రెడ్డి ఉమా మహేశ్వరి కూడా మూడు పోస్టులకు ఎంపికైన నందుకు ఆమె భర్త తోపాటు కుటుంబ సభ్యులు తదితరులు హర్షం వ్యక్తం చేశారు. అలాగే జగన్నాథ వలస గ్రామంలో ఇద్దరు వాకాడ మధు రమణ సాయిలు విజయం సాధించి గ్రామానికి మంచి పేరు. తీసుకు వచ్చారని ఆ గ్రామ పంచాయితీ సర్పంచ్ ప్రతినిధి జి.వెంకట్రావు తదితరులు హర్షం ప్రకటించారు.

అలాగే వెలగ వలస గ్రామంలో అల జింగి శ్రీనివాస రావు సోమిద వలస లో నక్కెల సింహాచలంలు ఉపాధ్యాయ పోస్టులకు ఎంపికైన నందుకు ఆయా గ్రామ ప్రజలు అందరూ సంతోషాలు వ్యక్తం చేశారు. వీరందరి ఎంపికపైన మండల ప్రజలు ప్రజా ప్రతినిధులు అధికారులు అనధికారలు, తోటి ఉద్యోగులు తమ హర్షం ప్రకటించారు.

## పరిశుభ్రతే ఆరోగ్యం : ఎంపీడీఓ సన్యాసి రావు



**రామభద్రపురం, మేజర్ న్యూస్ :** వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతే ఆరోగ్యం అని రామభద్రపురం మండల అభివృద్ధి అధికారి సన్యాసిరావు (ఎఫ్ఏసి) అన్నారు. స్వర్ణాంధ్ర స్వచాంధ్ర కార్యక్రమంలో భాగంగా నాయుడువలస గ్రామంలో స్వచాంధ్ర కార్యక్రమాన్ని పంచాయితి కార్యదర్శి రామ రాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, గ్రామ ప్రజలచే ప్రతిజ్ఞ చేయించారు. గ్రామంలో ర్యాలీ నిర్వహించి స్వచాంధ్రాపై అవగాహన కల్పించారు. మొక్కలను నాటరు. అనంతరం ఎమ్ పి డి ఓ మాట్లాడుతూ స్వచ్ఛ నాయుడు వలసగా గ్రామాన్ని తీర్చ దిద్దవల్సిన అవసరమం గ్రామంలో ఉన్న ప్రతివారిపై ఉందన్నారు. ఇళ్లు మురుగు కాల్వలు, రోడ్లు పాఠశాల , పరిసరాలు పరిశుభ్రతతో ఉండాలన్నారు ఆంగ్ల భాష పాఠశాల సహాయకులు జెసి రాజు మాట్లాడుతూ పరిశుభ్రత అనేది జీవన విధానంగా అలవాటు చేసుకోవాలన్నారు. వర్షాకాలంలో వచ్చే సీసనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. కాచి చల్లార్చి వడాపోసిన నీటిని తాగాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ ఎం రెడ్డి వేణు పంచాయితీ సిబ్బంది రామ కృష్ణ, మాలతి, రాజేష్, ఉపాధ్యాయులు కృష్ణం నాయుడు, జగదీశ్వరి, ఎన్ వి రమణ విద్యార్థులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మండల తెదేపా అధ్యక్షునిగా మహంతి శంకరరావు ఎన్నిక



**పూసపాటిరేగ, ఆగస్టు 23, మేజర్ న్యూస్ :** మండల తెదేపా అధ్యక్షునిగా రెల్లి వలసకు చెందిన మాజీ సర్పంచ్ మహంతి శంకరరావు ఎన్నికయ్యారు. గతంలో తెలుగు తమ్ముళ్ల అలకల మధ్య మొదటిసారి ఎన్నికైన శంకరరావు రెండోసారి తెదేపా మండల అధ్యక్షునిగా ఏ ఎన్నిక అయ్యేందుకు కూడా నాయకులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకొని రెండోసారి కూడా శంకర్రావు మండల శాఖ అధ్యక్షునిగా శనివారం తెలుగు తమ్ముళ్లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అయితే ఈసారి ఎన్నికల్లో కొంతమంది తెలుగు తమ్ముళ్లకు చెప్పకుండానే శంకర్రావును ఎన్నుకోవడంపై పలు విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికే తెదేపాలో వర్గ పోరుతో సతమతమవుతున్న పార్టీ రెండోసారి పద్యాలు చేపట్టిన శంకర్రావు పార్టీకి కంచు కోటగా ఉన్న తెలుగు తమ్ముళ్లను ఏకతాటిపై పసుపు మయంగా మారుస్తారా అన్నది వేచి చూడాల్సిందే మరి.

# పరిసరాలు పరిశుభ్రతతో వ్యాధులు దూరం



**పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ ఎన్ఎంకె తిరుమలప్రసాద్**

**పిహెచ్‌సి ఆవరణలో పరిసరాలు పరిశుభ్రం చేసిన సిబ్బంది**

**డాక్టర్ తిరుమలప్రసాద్ ఆధ్వర్యంలో పరిసరాలు పరిశుభ్రం**

**గరుగుబిల్లి, ఆగస్టు 23, మేజర్ న్యూస్ :** పరిసరాలు పరిశుభ్రతతో వ్యాధులు దూరం అని ఈమేరకు ప్రతి ఒక్కరు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని మండల కేంద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎన్ఎంకె తిరుమలప్రసాద్ అన్నారు.

మండల కేంద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో పరిసరాలు పరి శుభ్రం చేయడంతో పాటు మానవ హారం కార్యక్రమంను నిర్వహించారు.

అనంతరం జరిగిన సమావేశంలో వైద్యాధికారి డాక్టర్ ఎన్ఎంకె తిరుమలప్రసాద్ మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు.అదే విధంగా గ్రామ పంచాయతీల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకుగాను పూర్తి స్థాయిలో పారిశుద్ధ్యం మెరుగు పరిచేందుకు చర్యలు చేపట్టాలని పేరొన్నారు. ప్లాస్టిక్‌ను నిషేధించి పర్యావరణంను కాపాడుకోవా లని డాక్టర్ ఎన్ఎంకె తిరుమలప్రసాద్ తెలిపారు.ప్లాస్టిక్ వస్తువులు,పాల ధిన్ కవర్లు,బ్యాగులు వాడకం వలన కలిగే అనర్ధాలను ప్రజలకు అవగా హన కల్పించడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది రమణమ్మ, చింతాడ ఉదయకుమారి, దాసరి మృత్యుంజయరావు, పొన్నగంటి శ్రీనువాసరావు,బురిడి ఫకీరునాయుడు తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో సబ్ కలెక్టర్ డాక్టర్ ఆర్.వైశాలి

**పార్వతీపురం, ఆగస్టు 23, మేజర్ న్యూస్ :** స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ప్రధాన లక్ష్యం గ్రామాలను, పట్టణాలను పరిశుభ్రంగా ఉంచడమే అని పార్వతీపురం సబ్ కలెక్టర్ డాక్టర్ ఆర్.వైశాలి అన్నారు. శనివారం పార్వతీపురం సబ్ కలెక్టర్ కార్యాలయం ఆవరణలో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొని చుట్టూ ఉన్న పరిసరాలను శుభ్రం చేశారు. స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతో భాగస్వాములు కావాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడానికి వ్యక్తిగత, సామాజిక బాధ్యతను పెంచడం దీని యొక్క ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. పరిసరాల పరిశుభ్రత తో పాటు వ్యక్తిగత పరిశు భ్ర అవసరం అన్నారు. పరిసరాల శుభ్రత కేవలం పారిశుధ్య కార్మికుల బాధ్యత మాత్రమే కాదని మనందరి బాధ్యతని గుర్తు చేశారు. ప్రజల్లో పరిశుభ్రత ఆవశ్యకతపై అవగాహన కల్పించి ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించాలన్నారు. నీరు నిల్వ ఉన్న ప్రదేశలను పాత టైర్లు ను, కొబ్బరి చిప్పలను, ప్లాస్టిక్ డబ్బాలను, పూల కుండీలను, లేదా ఏ ఇతర వస్తువులలోనైనా నీరు నిల్వ ఉంటే వాటిని ఖాళీ చేయాలన్నారు. ప్రతి ఇంటికి మరుగుదొడ్లను నిర్మించడం ద్వారా బహిరంగ మలవిసర్జనను



పూర్తిగా నిర్మూలించొచ్చని తెలిపారు. చెత్తను సేకరించి దాన్ని శాస్త్రీయ పద్ధతుల్లో వేరు చేసి రీసైకిల్ చేయాలన్నారు. డయేరియా, మలేరియా, చికున్ గునియా వంటి తదితర రోగాల బారిన పడకుండా ఉండాలంటే పరిశుభ్రత వాతావరణం నిర్మించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో పార్వతీపురం సబ్ కలెక్టర్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులకు చట్టాలపై అవగాహన ఉండాలి



**పార్వతీపురం, ఆగష్టు 23, మేజర్ న్యూస్ :** అసంఘటిత కార్మికులకు చట్టాలపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని రెండవ అదనపు జిల్లా జడ్జి మరియు మండల న్యాయ సేవా కమిటీ అధ్యక్షులు ఎస్.దామోదరరావు అన్నారు. శనివారం జిల్లా కోర్టు ప్రాంగణంలో అసంఘటిత కార్మికుల సంక్షేమ పథకాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ అసంఘటిత రంగం అనధికారిక రంగంలో ఎక్కువగా గ్రామీణ కార్మికులు మరియు పట్టణ కార్మికులు ఉన్నారని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాయని తెలిపారు. అసంఘటిత కార్మికులకు వివిధ చట్టాలు, పథకాలు, మరియు సామాజిక భద్రతా ప్రయోజనాల గురించి అవగాహన కల్పించేందుకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో అసంఘటిత కార్మికుల సామాజిక భద్రతా చట్టాలు, ఈ-శ్రమ్ కార్డ్ ప్రయోజనాలు, ప్రధాన మంత్రి శ్రమ యోగి మాన్-ధన్ పెన్షన్ పథకాలు, మరియు జాతీయ న్యాయ సేవా అధికార సంస్థ అందించే న్యాయ సలహాల అంశాలపై సమగ్రంగా కార్మికులకు అవగాహన కల్పించారు. కార్మికశాఖలో అమలవుతున్న కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి సవివరంగా తెలియజేశారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ పథకాల ద్వారా జిల్లాలో ఎంతమంది కార్మికులు లబ్ధి పొందుతున్నారో ఆరాతీశారు. కార్మిక వేతన సవరణ చట్టం, హక్కులు, బాధ్యతల గురించి జడ్జి కార్మికులకు తెలియజేశారు. జాతీయ న్యాయ సేవా అధికార సంస్థ ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నంబర్ 15100 కు ఫోన్ చేసి న్యాయ సలహాలను పొందవచ్చని జడ్జి కార్మికులకు సూచించారు.ఈ అవగాహన కార్యక్రమంలో అసిస్టెంట్ లేబర్ కమీషనర్ పి.సువర్ణ, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ బి.కొండలరావు, లోక్ అదాలత్ సభ్యులు టి. జోగారావు, అప్ హెూల్డ్ స్వచ్ఛంద సంస్థ నుండి ఎస్. సత్యనారాయణ, వన్ స్టాప్ సెంటర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సబ్ జైల్ ఆకస్మిక తనిఖీ చేసిన అదనపు జడ్జి



**పార్వతీపురం, ఆగష్టు 23, మేజర్ న్యూస్ :** అదనపు జడ్జి, ఫస్ట్ క్లాస్ క్లాస్ మేజిస్ట్రేట్ జె. సౌమ్య జోసెఫిన్ శనివారం స్థానిక సబ్ జైల్ ను ఆకస్మిక తనిఖీ చేశారు. జైలులో వసతులను పరిశీలించారు. ఖైదీలతో ముఖాముఖి మాట్లాడి పరిస్థితులు పట్ల ఆరా తీశారు. నాణ్యమైన ఆహారం అందుతుందా లేదా అని ఖైదీలను అడిగి తెలుసుకున్నారు. నిబంధనల ప్రకారం నడుచుకోవాలని ఆదేశించారు. చక్కటి నడవడిక, నైతిక విలువలు వల్ల మానసిక ప్రశాంతత లభిస్తుందని తెలిపారు. జైలు రికార్డులను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. జైలు లీగల్ ఎయిడ్ క్లీనిక్‌ను తనిఖీ చేశారు. జైలులోని పలు విభాగాలను పరిశీలించారు. ప్రిజన్ లీగల్ ఎయిడ్ క్లినిక్ గురించి ఖైదీలకు వివరించారు. ఒక అడ్వకేట్, ఒక పారాలీగల్ వాలంటీర్ ఉంటారని, వారు ఖైదీలకు న్యాయసలహాలు అందిస్తారని చెప్పారు. ఖైదీలు సత్ప్రవర్తనతో శిక్షను పూర్తిచేసుకోవాలని జడ్జి సూచించారు. ఖైదీల ఆరోగ్యం కోసం తీసుకుంటున్న చర్యలను న్యాయమూర్తి సబ్ జైల్ సూపరింటెండెంట్ ను అడిగి తెలుసుకున్నారు. 70ఏళ్లు పైబడిన ఖైదీలకు, అనారోగ్యంతో బాధపడేవారికి బెయిల్ మంజూరయ్యేలా కృషి చేస్తామని ఆమె పేర్కొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం



**గుమ్మలక్ష్మీపురం, ఆగస్టు 23 (మేజర్ న్యూస్) :** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల గుమ్మ లక్ష్మీపురంలో శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీవరం పాల్గొని విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఎన్ఎస్ఎస్ ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ఎస్ పిఓలు డి.రామయ్య, శ్రీవాణి పాల్గొన్నారు. అనంతరం టంగుటూరి ప్రకాశం పంతులు పుట్టినరోజును చరిత్ర అధ్యాపకు రాలు శ్రీవాణి ఆధ్వర్యంలో నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ శ్రీవరం మాట్లాడుతూ టంగుటూరి ప్రకాశం పంతులు ధైర్య సాహసాలు ఆంధ్ర రాష్ట్రానికి చేసినటువంటి సేవలను విద్యార్థులకు తెలియ జేశారు. దీనిలో భాగంగా విద్యా ర్థులు, అధ్యాపకులు రామయ్య, సత్యరావు, జమ్మయ్య పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ స్వచ్ఛఆంధ్ర-స్వర్ణ ఆంధ్రలో భాగస్వాములు కావాలి

**సంతోషపురంలో సర్పంచ్ అంబటి రాంబాబు ఆధ్వర్యంలో ర్యాలీ**

**ప్రత్యేక అధికారి ప్రభాకరరావు, ఎంపీడీవో పైడితల్లి ఆధ్వర్యంలో మానవహారం**



**గరుగుబిల్లి, ఆగస్టు 23, మేజర్ న్యూస్ :** స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగ స్వామ్యులు కావాలని మండల ప్రత్యేక అధికారి ఓ ప్రభాకరరావు అన్నారు.మండల పరిధిలోని గరుగుబిల్లి, సంతోష పురం గ్రామ పంచాయతీల్లో శనివారం స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణ ఆంధ్ర కార్యక్రమమును నిర్వహిం చారు. ఈసందర్భంగా గ్రామ ములోని ఆయా వీధులలో ర్యాలీ నిర్వహిస్తూ కార్యక్రమం యొక్క ఆవశ్యకతను ప్రజలకు తెలియ జేశారు. అదేవిధంగా మానవహారం కార్యక్ర మంను నిర్వహించారు.అనం తరం జరిగిన సమా వేశంలో మండల ప్రత్యేక అధికారి ప్రభాకరరావు మాట్లా డుతూ పరిసరాలు పరిశు భ్రంగా ఉంటే ఎటు వంటి వ్యాధులు ప్రబలవని పేర్కొన్నారు.సంతోష పురం గ్రామ పంచాయతీ సర్పంచ్ అంబటి తవిటినాయుడు (రాంబాబు) మాట్లాడుతూ స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయతీల పరిధిలో పరిసరాలు పరిశుభ్రం చేయడం జరిగిందన్నారు.రక్షిత మంచినీటి పథకాలు, మంచినీటి బోరుబావులు సమీపంలో మురుగు నీరు నిలవకుండా ఉండేలా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి మాట్లాడుతూ స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావా లని కోరారు.ఈకార్యక్రమంలో మండ ల ఈ వో పీ ఆర్ డి ఎల్ గోపాలరావు, వెలుగు ఏపీఎం పెదిరెడ్ల అప్పల నాయుడు, సీసీలు చందాన తిరుపతిరావు, బొంగు రామినాయుడు, వడిశాపు లక్ష్మణరావు, తోయక చంద్రమోహన్, కోటిపల్లి మరియ దాసు, అంగన్వాడి కార్యకర్తలు పల్లి కృష్ణవేణి, మహంతి పద్మావతి, మూడడ్ల స్వాతి, తదితరులు పాల్గొన్నారు.

# మన చుట్టూ ఉన్న పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**ఇరిడి స్వర్ణాంధ్ర స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమంలో ఎమ్మెల్యే జగదీశ్వరి**





**గుమ్మలక్ష్మీపురం, ఆగస్టు 23 (మేజర్ న్యూస్) :** గ్రామాల్లో మన చుట్టూ ఉన్న పరిసరాలను ఎప్పటి కప్పుడు పరిశుభ్రంగా ఉంచుకొని ప్రజలు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కురుపాం నియోజకవర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి కోరారు. మండలంలోని ఇరిడి గ్రామంలో శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛంద్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే జగదీశ్వరి పలు వీధుల్లో పర్యటించి చీపురు పట్టి చెత్త ను తొలగించి వీధులను శుభ్రపరిచారు. గ్రామంలో ర్యాలీ నిర్వహించి పరిసరాల పరిశుభ్రత మన బాధ్యత అంటూ పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ వాడకం పూర్తిగా నిషేధించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కురుపాం మార్కెట్ కమిటీ చైర్మన్ కడ్రక కళావతి, రాష్ట్ర మహిళా కార్యదర్శి బిడ్డిక పద్మావతి, మండల కన్వీనర్ అడ్డాకుల నరేష్, కూటమి నాయకులు, ఎంపిడిఒ త్రివిక్రమ్ రావు, ఎంఇఒ చంద్ర శేఖర్, ఇతర శాఖల అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

# డిగ్రీలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానం

**– ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీ వరం**



**గుమ్మ లక్ష్మీపురం, ఆగస్టు 23 (మేజర్ న్యూస్) :** ఇంటర్మీడియట్ ఉత్తీర్ణతలై, ఇంటర్మీడియట్ తో సమానమైన వివిధ వృత్తి విద్యా కోర్సులలో పాసైన విద్యార్థుల నుండి డిగ్రీలో వివిధ గ్రూపుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతున్నట్లు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.టి.శ్రీవరం తెలిపారు. ఉన్నత విద్యా శాఖ డిగ్రీప్రవేశానికి అర్హులైన విద్యార్థుల నుండి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఉత్తర్వులు అందడంతో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు. అనుభవం కల అధ్యాపకులు, విశాలామైన తరగతి గదులు, మంచి ల్యాబ్ పరికరములు, కంప్యూటర్లు, ప్రాజెక్టర్లు, లైబ్రరీ, ఎన్ ఎస్ ఎస్, ఆట మైదానాలు, అన్నిటికి మించి బాగా చదువుకోడానికి ఆహ్లాదకరమైన వాతావరణం కళాశాల ప్రత్యేకతలు అన్నారు. చదువుకోవాలనే ప్రతి విద్యార్థిని డిగ్రీ లో చేరడానికి మా కళాశాలకు ఆహ్వానిస్తున్నామని ప్రిన్సిపాల్ తెలిపారు. కళాశాలలో బి.ఏ రెండు సెక్షన్ లు తో పొలిటికల్ సైన్స్ మేజర్ –ఎకనామిక్స్ మైనర్, బికం కంప్యూటర్ అప్లికేషన్స్, బి.ఎస్సి బోటనీ మేజర్ –కెమిస్ట్రీ మైనర్, బి ఎస్సి కంప్యూటర్ సైన్స్ కంప్యూటర్ మేజర్–మాథ్స్ మైనర్ గ్రూపులతో సబ్జెక్టులు ఉన్నాయని అర్హులైన వారు త్వరగా అప్లై చేసుకొని రిజిస్ట్రేషన్ చేసుకొని సీట్ రిజర్వ్ చేసుకోవాలని కోరారు. తరగతులు ఈ రెండు రోజుల్లో ప్రారంభమవుతయని చెప్పారు. ఇప్పటికే చాలామంది రిజిస్ట్రేషన్ చేసుకొన్నారని చెప్పారు. అత్యున్నతమైన విద్యాబోధన తో పాటు వివిధ కంపిటేటివ్ పరీక్షలకు ఉచిత శిక్షణ ఇస్తామని చెప్పారు. కాబట్టి గుమ్మలక్ష్మీపురం మండల పరిసర అబ్బాయిలు, అమ్మాయిలు ఎవ్వరైనసరే ఈ సువర్ణవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మీ బంగారు భవిష్యత్తుకు పునాది ప్రభుత్వ డిగ్రీ కళాశాల గుమ్మలక్ష్మీపురం భరోసానిస్తుందని తెలిపారు.

# ఆర్ట్స్ సంస్థ కార్యాలయంలో శక్తి టీం అవగాహన కార్యక్రమం




**పాలకొండ, ఆగస్టు 23,మేజర్ న్యూస్ :** పిల్లలు మరియు బాల బాలికలు వారికి కౌన్సిలింగ్ ద్వారా మంచి నడవడికలు నేర్పించాలని అలాగే తల్లిదండ్రులు పిల్లలు పై ప్రత్యేక శ్రద్ధ చూపించలని ఎస్సై ప్రవల్లిక అన్నారు. శనివారం ఆర్ట్స్ సంస్థ కార్యాలయం లో శక్తి టీమ్ అవగాహన కార్యక్రమం లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన బాలికలకు సెల్ ఫోన్ రాత్రి సమయాల్లో వాడకుండా వారికి అవగాహన కల్పించి కల్పించాలని అలాగే సైబర్ నాటకాలు సైబర్ నేరాలు మన సెల్ ఫోన్ ట్రాప్ చేయడం ద్వారా మన అకౌంట్లో ఉన్న మొత్తం కూడా కోల్పోవాల్సి వస్తుంది కనుక మనకు తెలియని యాప్ నుంచి మెసేజ్లు వస్తే వాటిని డిలీట్ చేయాలనే దాని పైన ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు అలాగే ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ సంస్థ డైరెక్టర్ నూక సన్యాసిరావు మాట్లాడుతూ బాలికలకు తల్లిదండ్రులు వారి ఆచార సాంప్రదాయాలు నేర్పించి మంచి మార్గంలో నడిచే విధంగా అవగాహనపరిచి వారికి తగిన జీవనోపాదులు కార్యక్రమాలు పొందే విధంగా ఖుషి చేయాలని అదేవిధంగా ఆర్ట్స్ సంస్థ ద్వారా నుండి 18 సంవత్సరాల లోపు బాల బాలికలకు బాల్యవివాహాలు మరియు బాల హక్కుల గురించి గ్రామాల్లో తెలియజేయడం జరుగుతుందని కనుక ప్రతి ఒక్కరు దీనిపై శ్రద్ధ తీసుకొని ఒక మంచి సమాచారం తయారు చేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ సుస్మిత మాట్లాడుతూ బూర్జువారు మాట్లాడుతూ పిల్లలకు చదువుపై ప్రత్యేక శబ్దం కనబరచాలని వారికి చదువుపై దృష్టి సాగించే విధంగా తల్లిదండ్రులు కౌన్సిలింగ్ చేయాలని తద్వారా మంచి మంచి ఫలితాలు వస్తాయని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ కోఆర్డినేటర్ ఎన్.అనూప్, మన్యం సహజ ఉత్పత్తుల కంపెనీ సిఇఒ శంకర రావు, ఎం రవి సీఈవో మా తోట వనసాగా ఉత్పత్తిదారులు కంపెనీ శ్రీ పద్మ ప్రసన్న ఆర్ట్స్ కోఆర్డినేటర్ మనీషా డెవలప్మెంట్ అసోసియేట్ మరియు మహిళా పోలీసుల తులసి, పెద్ద పేట సచివాలయం మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని అవగాహన కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# మాదకద్రవ్యాలను తరిమికోడదాం... యువతను కాపాడుకుందాం...

**మత్తుపదార్థాలకు వ్యతిరేఖంగా విద్యార్థిని, విద్యార్థులు, అధ్యాపకులతో ప్రతిజ్ఞచేయించిన జిల్లా ఎస్పీ**










**సీతానగరం, ఆగస్టు 23 మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మండలంలోని, జోగింపేట గ్రామంలో గల అంబేద్కర్ గురుకుల పాఠశాల,కళాశాల ప్రాంగణంలో సంకల్పం కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు మాదకద్రవ్యాల పై అవగాహన కార్యక్రమం సీఐ గోవింద్. ఎస్సై ఎం రాజేష్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో అంబేద్కర్ గురుకుల పాఠశాల. స్కూల్ ఎక్ష్ లెన్సు, కస్తుర్భ, చుట్టుపక్కల ఉన్న పాఠశాల,కళాశాల విద్యార్థిని,విద్యార్థుల (సుమారు 2000 మంది) తో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి ముఖ్యాతిదిగాహాజరైనారు. జిల్లా ఎస్పీ కి కళాశాల ప్రిన్సిపాల్ . అధ్యాపకులు, విద్యార్థులు పూలమొక్కను అందజేసి సాదర స్వాగతం పలికారు. అనంతరం కార్యక్రమానికి హాజరయ్యిన విద్యార్థిని,విద్యార్థులతో జిల్లా ఎస్పీ మమేకమై మాదకద్రవ్యాల వలన కలిగే దుష్ప్రభావాలను సైబర్ నేరాలు వల్ల జరిగే అనర్థాలను, మహిళల రక్షణ కొరకు నిర్వహించే శక్తి యాప్ గురించి తెలియజేసి వాటినుంచి ఎలా రక్షణ పొందాలి, వివరించి వారిని చైతన్యపరిచాలనే సదుద్దేశంతో వారికి అవగాహన కల్పించారు. ఈ మేరకు జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ పరంగా మత్తుపదర్థాలు, సైబర్ క్రైమ్, మహిళల రక్షణ కొరకు ఏర్పాటు చేసిన శక్తి యాప్ ఈ మూడు అంశాల మీద జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నామన్నారు. మత్తుపదార్ధల వినియోగం ప్రపంచానికి పెనుసవాలుగా మారిందని, ప్రస్తుత సమాజంలో నేరాలుపరంగా ఈ మధ్యకాలంలో ఎక్కువగా నమోదవుతున్న కేసుల్లో మాదకద్రవ్యాలు, సైబర్ నేరాలు కేసులు ఘననీయంగా పెరిగిపోయినాయి. ముఖ్యంగా యువత సరైనటువంటి మార్గంలో పడకుండా ఎక్కడైనా తప్పు త్రోవ పట్టినట్లయితే అది మీ యొక్క వ్యక్తిగత నష్టమే కాకుండా సమాజానికి కూడా చెడు జరుగుతుంది అనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం విద్యార్థులను ఉద్దేశించి నిర్వహించడం జరుగుతుందని యువత దేశ భవిష్యత్తుకు పునాదిలాంటి వారని, కొన్ని పాశ్చాత్య దేశాలు మత్తు పదార్ధాలు వినియోగానికి అలవాటు పడి దేశ వినాశనానికి పాల్పడ్డారని తెలియజేస్తూ, ఈ మాదక ద్రవ్యాల వినియోగం వలన కలిగే అనర్ధాలను మీ యువత ద్వారానే ప్రజలకు, వివరించి వారిలో చైతన్యం తీసుకొని వచ్చి, వారిలో మార్పు తెచ్చి, విద్యార్థులు, యువత డ్రగ్స్ బారిన పడకుండా మాదక ద్రవ్యాల నిర్మూలనకు వారిలో అవగాహన ముఖ్యమని భావనతో అవగాహనా కల్పిస్తున్నాం అన్నారు. మత్తుపదార్ధల వాడకం సరదాగా చేసే పని జీవితాన్ని నాశనం చేస్తుందని గంజాయి సేవించడం వల్ల మెదడు చురుకుగా పని చేస్తుందని తెలియని శక్తి లభిస్తుందని చెప్పి మిమ్మల్ని వాటికి దగ్గర చేస్తుంటారని తెలియజేశారు. గంజాయి కేసుల్లో కఠిన శిక్షలు ఉంటాయని కూడా తెలియజేశారు. ఈ అవగాహనా కార్యక్రమంలో ఎస్పీ తో పాటుగా, పార్వతీపురం సబ్ డివిజనల్ అధికారి అంకిత సురాన,ఐపిఎస్, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి నాగేశ్వరరావు, అంబేద్కర్ గురుకుల పాటశాల/ కళాశాల ప్రిన్సిపాల్ రాజారావు, డి సి పి ఓ అల్లు సత్యన్నారాయణ, మెడికల్ ఆఫీసర్ ఉషారాణి, మండల విద్యాశాఖ అధికారి లు సూరి దేముడు, రమణ , కొమరాడ ఎస్సై నీలకంఠం , బలిజిపేట ఎస్సై సింహాచలం, శక్తి టీం సిబ్బంది లంక శ్రీనివాసు. రవణమ్మ, పోలీసు సిబ్బంది, కళాశాల అధ్యాపకులు,విద్యార్ధిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బి.ఎస్.ఎన్.ఎల్–సరికొత్త ట్రిపుల్ ప్లే ఆఫర్ కేవలం 400 రూపాయికే

**– బిఎస్ఎన్ఎల్ డీజీఎం డి.దాలినాయుడు**




**గుమ్మలక్ష్మీపురం, ఆగస్టు 23 (మేజర్ న్యూస్) :** ప్రభుత్వ రంగ సంస్థ బి.యస్.యన్.యల్ సరికొత్త ట్రిపుల్ ప్లే ప్లానను ప్రకటించింది. నెలకు కేవలం రూ.400 చెల్లించడం ద్వారా హై స్పీడ్ ఇంటర్నెట్ తో పాటు 400 పైగా టీవీ చానల్స్, 9 ఓటిటి చానల్స్, అపరిమిత ఫోన్ ఫోన్ కాల్స్ సేవలను బిఎస్ఎన్ఎల్ ఎఫ్టిటిహెచ్ వాడుతున్న వినియోగదారులు కూడా 140 రూపాయలు చెల్లించి ఈ యొక్క టీవీ, మరియు ఓటీటి చానల్స్ పొందవచ్చునన్నారు. ఈ అవకాశాన్ని వినియోగదారులందరూ సద్వినియోగం చేసుకోవాలని భారత్ సంచార్ నిగం లిమిటెడ్ (బి.యస్.యన్.యల్) విజయనగరం ఆపరేషన్ ఏరియా డిప్యూటీ జనరల్ మేనేజర్ డి.దాలినాయుడు తెలియచేశారు.కావలసిన వారు దగ్గరలోని బి.యస్.యన్.యల్ సేవా కేంద్రాన్ని లేదా బిఎస్ఎన్ఎల్ టెలికం ఇన్ఫ్రా పార్ట్నర్స్‌ను సంప్రదించవలసినదిగా ఆయన కోరారు.

# మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకుల మండల కమిటీ సమావేశం



**సీతానగరం, ఆగస్టు 23, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకుల మండల కమిటీ సమావేశం నిర్వహించడం అయింది, ఈ సమావేశంలో సిఐటియు మండల కార్యదర్శి గవర వెంకటరమణ మాట్లాడుతూ మధ్యాహ్న భోజన నిర్వాహకులు గత పాతికేళ్లుగా అరకొర వేతనాలతో పనిచేస్తున్నారని, ఎంతో వ్యయ ప్రయాసలతో సొంత డబ్బులు పెట్టుకుని అప్పులు తెచ్చి పెట్టుబడులు పెడుతున్నారని, అయినా సకాలంలో వంట బిల్లులు అందడం లేదని, దీనికి తోడు ప్రభుత్వము ప్రైవేటు సంస్థలకు వంట నిర్వాహణను అప్పగించి మ పొట్టలు కొట్టాలని చూస్తుందని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారము కనీస వేతనాలు అమలు చేయాలని కోరారు. అనంతరం ఆయన ఆధ్వర్యంలో మండల కమిటీ 18మందితో ఎన్నిక జరిగింది. వై.శాంతి కుమారి, కార్యదర్శి పి.సావిత్రి,అధ్యక్షులు . కమిటీ సభ్యులు పి.గౌరమ్మ, డి, కృష్ణవేణి, సిహెచ్, ఆదిలక్ష్మి, సనపతి రాధమ్మ, సురపాటి పద్మ, పెంకి ఉష, మరిశర్ల సత్యవతిలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

# అవార్డులు మరింత బాధ్యతను పెంచుతాయి

**– ఏపిఎం అప్పలనాయుడు,దుర్గా భవాని దంపతులకు ఘన సన్మానం – రెండుసార్లు ఉత్తమ వెలుగు ఏపీఎం అవార్డు అందుకోవడం అభినంద నీయం**

**– సిసిలు తిరుపతిరావు, రామినాయుడు,లక్ష్మణరావు, చంద్రమోహన్, మరియదాసులు – బోకేలు అందజేసిన రమేష్, ఉడమల శాంతికుమారిలు**



**గరుగుబిల్లి ,ఆగస్టు 23, మేజర్ న్యూస్ :** అవార్డులు మరింత బాధ్య తను పెంచుతాయని....అదే విధంగా ఒకే మండలంలో రెండు పర్యాయా లు ఉత్తమ వెలుగు అసి స్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ అవార్డు అందు కున్న ఘనత పెదిరెడ్ల అప్పల నాయుడుకు దక్కిందని వెలుగు క్లస్టర్ కోఆర్డినేటర్లు (సి సి) లు చందాన తిరుపతిరావు బొంగు రామినాయుడు, తోయక చంద్ర మోహన్‌లు అన్నారు. ఉన్నతాధి కారులు నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించడంతో పాటు విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మండల వెలుగు ప్రెసిడెంట్ ప్రాజెక్టు మేనేజర్ పెదిరెడ్ల అప్పలనాయుడు ఇటీవల పార్వతీ పురం మన్యం జిల్లా కేంద్రంలో జరి గిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా రాష్ట్ర గిరిజన సంక్షేమ మరియు స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు గుమ్మడి సంధ్యా రాణి మరియు జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ చేతుల మీదుగా ఉత్తమ వెలుగు ఏ పి ఎం అవార్డును అందు కోవడం పట్ల మండల వెలుగు సిబ్బం ది శనివారం మండల వెలుగు కార్యా లయంలో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా వెలుగు ఎపిఎం పెదిరెడ్ల అప్పలనాయుడు, దుర్గా భవాని దంపతులకు వెలుగు సిసిలు చందాన తిరుపతిరావు, బొంగు రామినాయుడు, వడిశాపు లక్ష్మణ రావు, తోయక చంద్రమోహన్, కోటిపల్లి మరియ దాసు,కార్యాలయ సిబ్బంది కొప్పర రమేష్ ,ఉడమల శాంతికుమారి (శాంతి)లు శాలువ కప్పి ఘనంగా సన్మానించారు.

మండల వెలుగు ఏపిఎంగా పెదిరెడ్ల అప్పలనాయుడు బాధ్యతలు చేపట్టిన దగ్గర నుంచి క్లస్టర్ కోఆర్డినేటర్లు (సి సి)లు, వివోఏల సహకారంతో ఉన్నతాధికారులు నిర్దేశించిన లక్ష్యా లను అధిగమిస్తూ పార్వతీపురం మన్యం జిల్లాలో గరుగుబిల్లి మండ లంను ముందు వరసలో ఉండేలా ఏపీఎం అప్పలనాయుడు తన వంతు కృషి చేయడం పట్ల సిబ్బంది అభినందనలు తెలిపారు.

సన్మాన గ్రహీత పెదిరెడ్ల అప్పలనాయుడు మాట్లాడుతూ మహిళా సంఘాల సభ్యులు ఆర్థికంగా అభివృద్ధి చెందేం దుకు వెలుగు ఆధ్వర్యంలో అమలు చేస్తున్న పలు కార్యక్ర మాలకు సంబం ధించి ఇటు ప్రభుత్వం, అటు ఉన్నతా ధికారులు నిర్దేశించిన సమయంలోగా లక్ష్యాలను సిబ్బంది సహకారంతో అధిగమిం చేందుకు తన వంతు కృషి చేస్తున్నానన్నారు. వెలుగు సీసీలు చందాన తిరుపతిరావు,బొంగు రామినాయుడు,వడిశాపు లక్ష్మణ రావు,తోయక చంద్రమోహన్, కోటిపల్లి మరియదాసు,కార్యాలయ సిబ్బంది కొప్పర రమేష్, ఉడమల శాంతికుమారి (శాంతి),లు తమ వంతు సహకారం అందించడం జరు గుతుందన్నారు. ఈకార్యక్రమంలో వివోఏలు ఇజ్జురోతు గౌరీ, వావిలపల్లి స్వాతి, గొట్టాపు జ్యోతి, బొబ్బిలి జ్యోతి, పిల్లి విజయ,కైంకర్యం కిరణ్మయి, బంటు రాజేశ్వరి ,మండల కళ్యాణి,యేగిరెడ్డి భవాని, చదురు వరలక్ష్మి, అల్లు ఉషారాణి, ఓలేటి పావని, గంట యశోధ, భేత సర స్వతి, గొట్టాపు సుజాత, గంట శ్రీదేవి, చింత ఉషారాణి, బలగ మంగమ్మ, గులిపల్లి అనూరాధ, గంట క్రాంతి కుమారి, పెనుగంటి తులసి, వెలగాడ శ్రీదేవి, గుంట కల్పన, నెల్లి లీలాకు మారి, ఎన్ తనూజ, అల్లు యశోద, బోను విజయలక్ష్మి, బడే సుధారాణి, మంత్రబుడ్డి సుజాత, బొబ్బిలి సుశీల,డోళ్ళు మానస, బలగ పద్మ, దాసరి సీతారాం, జామి సువర్ణ, ధనలక్ష్మి, గుల్ల రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# ఎరువులు దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు



**సీతానగరం ఆగస్టు 23 మేజర్ న్యూస్ :** మండలంలో ఎరువుల దుకాణాల్లో మండల తాహాశిల్దార్ ప్రసన్న కుమార్ .ఎస్సై ఎం రాజేష్. మండల వ్యవసాయ శాఖ అధికారి ఎస్ అవినాష్ కలిసి ఆకస్మిక తనికి చేయడం జరిగింది. ఈ మేరకు మండల తాహాశిల్దార్ ప్రసన్న కుమార్ మాట్లాడుతూ మండలంలో గల ఎరువుల దుకాణాల్లో తనిఖీలు చేయడం జరిగింది అని, ఈ తనిఖీల్లో ఎరువుల దుకాణం దస్త్రాలను పరిశీలించి, గోదాము నిల్వలలో ఎరువుల నిల్వలను పరిశీలించామని అలానే ఎరువుల దుకాణం లో నిల్వలను, ధరల పట్టిక ను దుకాణం ముందు ప్రదర్శించాలని. ఎవరైనా అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తే కటిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని హెచ్చరించారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ మండలంలో ఎక్కడైనా అక్రమ నిల్వలు ఉంచితే వాళ్ళ మీద 6 ఎ కింద కేసు నమోదు చేయడం జరుగుతుంది అని తెలిపారు. వ్యవసాయ అధికారి మాట్లాడుతూ మండలంలో గల మూడు రైతు సేవ కేంద్రాలకు అలానే రెండు పి.ఏ.సి.ఎస్ లకు యూరియా రావడం జరిగింది అని తెలియచేశారు. రైతులకు అవసరం అయిన యూరియా అందుబాటులో ఉంది అని తెలియచేశారు ప్రతి రైతు సేవ కేంద్రం అలానే ఎరువుల దుకాణం నందు ప్రతి రైతుకు ఆధార్ కార్డు . భూమి పుస్తకం ఆధారంగా డి.బి.టి ద్వారా వేలు ముద్ర వేసిన తర్వాత మాత్రమే ఒక్కో రైతుకు ఒక్కో బస్తా చొప్పున పంపిణీ చేస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో వ్యవసాయ శాఖ. రెవెన్యూ శాఖ సిబ్బంది ఎరువుల దుకాణం యజమానులు తదితరులు పాల్గొన్నారు.

## సేవా కార్యక్రమాలు చేయడం ఎంతో సంతృప్తి కలుగుతుంది

**అరకు పార్లమెంటు టిడిపి అధికార ప్రతినిధి ద్వారపురెడ్డి సత్తిబాబు**



**గరుగుబిల్లి, ఆగస్టు 23, మేజర్ న్యూస్ :** పిల్లలకు చిన్న వయస్సు నుండే సాటి వారిపట్ల సేవాభావము కలిగే ఉండేలా చూడాలని అరకు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మరియు నాగూరు ఎంపిటిసి సభ్యులు ద్వారపురెడ్డి సత్యనారాయణ (సత్తిబాబు) అన్నారు. మండల పరిధిలోని చిల కాము గ్రామంలో నాగూరు ఎంపిటిసి సభ్యులు ద్వారపురెడ్డి సత్యనారా యణ తన మనవరాలు ద్వారపురెడ్డి హరిణి పుట్టినరోజు సందర్భంగా శనివారం సాయంకాలం కుటుంబ సభ్యులతో కలిసి పేదలకు దుప్పట్లు పళ్ళు పంపిణీ చేశారు. ఈసందర్భంగా జరిగిన సమావేశంలో ఎంపిటిసి సభ్యులు సత్తిబాబు మాట్లాడుతూ మనము చేసిన ఏ చిన్న సాయమైనా నిరుపేదలకు ఎంతో కొంత ఆదుకుం టుందన్నారు. అదేవిధంగా సేవా కార్యక్రమాలు చేయడం వల్ల ఎంతో సంతృప్తి కలుగుతుందని ఈసంద ర్భంగా సత్తిబాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ద్వారపురెడ్డి గౌరమ్మ, యూనియన్ బ్యాంక్ మేనేజర్ ద్వారపురెడ్డి రాజ శేఖర్, డాక్టర్ హేమాక్షి తదితరులు పాల్గొన్నారు.

**ఇరిడి అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించిన**

## ఐసిడిఎస్ జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ కనకదుర్గ



**గుమ్మలక్ష్మీపురం, ఆగస్టు 23 (మేజర్ న్యూస్) :** గుమ్మలక్ష్మీపురం మండలం, ఇరిడి గ్రామంలో ఉన్న అంగన్వాడి కేంద్రాన్ని పార్వతీపురం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ టి.కనక దుర్గ శనివారం సందర్శిం చారు. చిన్నారులకి పెట్టిన ఆహారాన్ని పరిశీలించి ప్రతి నెల ప్రభుత్వం అందిస్తున్న పాలు గుడ్లు అందుతున్నాయా లేనిది తల్లిదండ్రులకు అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో శాశ్వత అంగన్వాడి బిల్డింగు లేకపోవడం వలన వర్షం పడేటప్పుడు పిల్లలు ఇబ్బంది పడుతున్నారని గ్రామస్తులు ప్రాజెక్ట్ డైరెక్టర్ కి తెలియజేశారు. ఆమె వెంటనే స్పందించి అద్దె భవనం ఉంటే వెంటనే తీసుకోమని, నెలనెలా అద్దె చెల్లిస్తామని తెలిపారు.

పిల్లలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా అన్ని సక్రమంగా చూడాలని ప్రాజెక్ట్ డైరెక్టర్ కనకదుర్గ తెలియజేశారు. ఈమె వెంట భద్రగిరి సిడిపిఓ కె.విజయ గౌరీ, సిబ్బంది ఉన్నారు.

## ఎరువులు అధిక ధరలకు అమ్మితే చర్యలు తప్పవు

**మండలంలో ఎరువుల దుకాణాలను పరిశీలించిన విజిలెన్స్ బృంద సభ్యులు**



**గుమ్మలక్ష్మీపురం, ఆగస్టు 23 (మేజర్ న్యూస్) :** జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు మండలంలో ఎవరైనా ఎరువుల వ్యాపారులు అధిక ధరలకు అమ్మితే అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని విజిలెన్స్ బృంద సభ్యులు తాసిల్దార్ శేఖరం, వ్యవసాయాధికారి శంకర్రావు, సబ్ ఇన్స్పెక్టర్ శివప్రసాద్‌లు తెలిపారు. మండలంలో ముగ్గురు అధికార్ల తో ఒక విజిలెన్స్ టీంని, మండల వ్యవసాయ అధికారి, తహసీల్దార్ మరియు సబ్ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్‌తో కలిపి ఏర్పాటు చేసిన పెద్ద మండలంలో ఉన్న ఎరువుల దుకాణాలన్నింటినీ శనివారం పరిశీలించారు. ముఖ్యంగా మండలంలో వున్నా ప్రైవేట్ ఎరువుల షాప్ యజమానులు ఎరువులను అధిక ధర్లకు అమ్మరాదని, ముఖ్యంగా యూరియా,డి.ఏ.పి ఎరువులను బ్లాక్ చెయ్యకుండా ఏ ఇతర ఎరువులను ముడి పెట్టకుండా రైతులకు సరఫరా చెయ్యాలన్నారు. అదేవిధంగా ఎరువులు కొన్న రైతులకు, డీలర్ సంతకంతో పాటుగా రైతు సంతకం మరియు రైతు ఫోన్ నెంబర్ ఖచ్చితంగా బిల్ ఇవ్వాలని, ఎలాంటి చిరిగిన మరియు కాలం చెల్లిన ఎరువులు ఇవ్వరాదని డీలర్ లకు హెచ్చరించారు. అలాగే మండలంలో అనధికారికంగా లైసెన్స్ లేకుండా ఎవరైనా ఎరువులు అమ్మిన అట్టి వారిపై క్రిమినల్ కేసులు పెడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆంధ్ర రాష్ట్ర మొట్టమొదటి ముఖ్యమంత్రి టంగుటూరిని మరిచిన మండల అధికారులు

**గుమ్మలక్ష్మీపురం, ఆగస్టు 23 (మేజర్ న్యూస్) :** ఆంధ్ర రాష్ట్ర మొట్టమొదటి ముఖ్యమంత్రి, ఎన్నో సేవలను అందించిన మహెూన్నత వ్యక్తి టంగుటూరి ప్రకాశం పంతులును మండలాధికారులు మరిచారు. సాధారణంగా మాజీ ముఖ్యమంత్రిలు, రాష్ట్రపతిలో ప్రధాన మంత్రులు గవర్నర్లను ప్రతి ప్రభుత్వ కార్యాలయాల్లోనూ జయంతి వేడుకలను నిర్వహిస్తుంటారు. కానీ మండలంలోకి వస్తే ఏ ప్రభుత్వ కార్యాలయంలోనూ కూడా టంగుటూరి ప్రకాశం పంతులను మరిచిన దాఖలాలు కనిపించాయి. ఆనాడు స్వాతంత్ర పోరాటంలో బ్రిటిష్ తుపాకీలకు ఎదురుగా నిలబడిన అత్యంత ధైర్యశాలి టంగుటూరి ప్రకాశం పంతులు మరవడం చాలా బాధాకరమని పలువురు అన్నారు. ఆంధ్ర రాష్ట్రానికి తొలి తరానికి ఆయన చేసిన సేవలు నేటి తరానికి ఆదర్శం కావాలని కొనియాడారు. అటువంటి మహెూన్నత వ్యక్తులను కనీసం ప్రభుత్వ కార్యాలయాల్లో ఫోటోలు పెట్టి దండలు వేయకపోవడం బాధాకరమన్నారు.

## విజయవంతమైన ఉచిత నేత్ర వైద్య శిబిరం

**– తనిఖీలు నిర్వహించిన పుష్పగిరి కంటి వైద్యులు డాక్టర్ నిఖిల్**



**గరుగుబిల్లి, ఆగస్టు 23, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని శ్రీషిరిడి సాయిబాబా ఆల యంలో శనివారం నిర్వహిం చిన ఉచిత నేత్ర వైద్య శిబిరం విజయవంత మైంది. శ్రీషిరిడి సాయి దేవ సంస్థానం ఆధ్వ ర్యంలో జిల్లా అందత్వ నివారణ సంస్థ పార్వ తీపురం మన్యం జిల్లా మరియు విజయనగరం శ్రీవెంకటేశ్వర పుష్ప గిరి కంటి ఆసుపత్రి సహకారముతో ఉచిత నేత్ర వైద్య శిబిరమును నిర్వ హించారు. ఉచిత నేత్ర వైద్య శిబిరం లో విజయనగరం శ్రీవెంకటేశ్వర పుష్ప గిరి కంటి ఆసుపత్రికి చెందిన కంటి వైద్య నిపుణులు డాక్టర్ నిఖిల్ పర్యవేక్షణలో తనిఖీలు నిర్వహించ డం జరిగింది. అదే విధముగా ఉచిత నేత్ర వైద్య శిబిరంలో కంటి పరీక్షలు నిర్వహించిన అనంతరం ఆపరేషన్ లకు గుర్తించిన మేరకు విజయన గరం శ్రీవెంకటేశ్వర పుష్పగిరి కంటి ఆసుపత్రిలో ఆపరేషన్‌లు బస్సులో తీసుకువెళ్లారు. ఉచిత నేత్ర వైద్య శిబిరమును గరుగుబిల్లి గ్రామంతో పాటు పెద్దూరు,గొట్టివలస, బురద వెంకటాపురం,రావుపల్లి, కొత్తూరు, కొత్తపల్లి ,రావుపల్లి, తదితర గ్రామాల ప్రజలు సద్విని యోగం చేసుకోవడం జరిగిందని శ్రీషిరిడి సాయి దేవ సం స్థానం కమిటీ సభ్యులు తెలిపారు.

## అంతరిక్ష పరిశోధనల ప్రాముఖ్యతను తెలుసుకోవాలి

**ప్రిన్సిపాల్ జె.వెంకటలక్ష్మి**




**పలాస, ఆగష్టు 23, మేజర్‌న్యూస్:** విద్యార్థులు అంతరిక్ష పరిశోధనల ప్రాముఖ్యతను తెలుసుకోవాలని పలాస ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జె.వెంకటలక్ష్మి కోరారు.పలాస ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో శనివారం నేషనల్ స్పేస్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపల్ వెంకటలక్ష్మి మాట్లాడుతూ అంతరిక్ష పరిశోధనల ప్రాముఖ్యతను,భారత దేశం ఈ రంగంలో సాధించిన విజయాలను వివరించారు.చంద్రయాన్-3 విజయవంతం కావడాన్ని ఒక చారిత్రక ఘట్టంగా పేర్కొంటూ, ఇది యువతలో సైన్స్ పట్ల ఆసక్తిని పెంచుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే,ఇస్రో శాస్త్రవేత్తల కృషిని అభినందించారు.ఈ కార్యక్రమానికి భౌతిక శాస్త్ర అధ్యాపకుడు హేమాచలం సమన్వయకర్తగా వ్యవహరించారు.వైస్ ప్రిన్సిపల్ ఎల్.గణపతి రావు,లైబ్రేరియన్ నరసింహులు,పీడీ డాక్టర్ మధు అధ్యాపకులు ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు అంతరిక్ష విజ్ఞానంపై విలువైన విషయాలను ప్రసంగించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు పోస్టర్ ప్రజెంటేషన్ పోటీలు నిర్వహించారు.అందులో గెలుపొందిన విద్యార్థులు బి.గాయత్రి,బి.రూప,సౌమ్య నాయక్ ప్రథమ,ద్వితీయ,తృతీయ బహుమతులు అందజేశారు.ఇది విద్యార్థుల్లో అంతరిక్ష విజ్ఞానం పట్ల ఆసక్తిని,పరిశోధనా దృక్పథాన్ని పెంపొందిస్తుందని కళాశాల అధ్యాపక సిబ్బంది తెలిపారు.కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ బీమా పథకాలపై

## అందరికీ అవగాహన ఉండాలి

**శాసనసభ్యులు గొండు. శంకర్**



**శ్రీకాకుళం, ఆగస్టు 23, మేజర్‌న్యూస్:** కళ్లేపల్లి ఏపీజీవీబీ బ్యాంక్ ప్రాంగణంలో ఇన్సూరెన్స్ పాలసీలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. జన సురక్ష, ఫైనాన్సియల్ ఇంక్లూజన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీకాకుళం నియోజకవర్గ ఎమ్మెల్యే గొండు. శంకర్ పాల్గొని అవగాహనా కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ బీమా పథకాలపై అందరికీ అవగాహన ఉండాలని, జీవితబీమా సౌకర్యం, ప్రమాద బీమా సౌకర్యం, అటల్ పెన్షన్ యోజన వంటి పథకాలపై అవగాహనకలిగి ఉంటె, రానున్న రోజులలో వాటి అవసరాలను వినియోగించుకోవచ్చని అన్నారు. ప్రత్యేకంగా ఈ రోజు ఇన్సూరెన్స్ పాలసీలపై అవగాహన కల్పించిన బ్యాంకు మేనేజర్ కు ధన్యవాదాలన్నారు. ఆర్థిక సామర్థ్యం పెంపుదల, సాంకేతిక పురోగతి, అధునాతన సాంకేతిక వేదికలను ఏర్పాటు చేయడం ద్వారా కస్టమర్లకు మెరుగైన సేవలు అందించవచ్చుని, గ్రామస్థులు ఏపీజీవీబీ బ్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం అర్హులైన గ్రామస్థులకు పాలసీ చెక్కులను అందించారు. ఈ అవగాహన కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్ష బృందం సభ్యులు, గ్రామా అధికారులు, పాలసీ గ్రహీత కుటుంబ సభ్యులు, ఏపీజీవీబీ బ్యాంక్ సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

# సేవకు ప్రతిరూపం శ్రీనివాసరావు

**పుట్టినరోజు సందర్భంగా పలు సేవా, అన్న, వస్త్ర, రక్తదాన కార్యక్రమాలు నిర్వహణ**



**శ్రీకాకుళం, ఆగస్టు 23, మేజర్‌న్యూస్:** మంచితనానికి నిలువెత్తు రూపం.. నిస్వార్థ ప్రజా సేవకు ప్రతిరూపం..శ్రీకాకుళం ఆశాకిరణం.. సూర శ్రీనివాసరావు పుట్టినరోజు వేడుకలు శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనునిత్యం ప్రజాసేవకే అంకితం అయిన సూర శ్రీనివాసరావు సేవకు ప్రతిరూపం అని పలువురు వక్తలు అన్నారు. ప్రముఖ వ్యాపారవేత్త డాక్టర్ సూర శ్రీనివాసరావు పుట్టినరోజు సందర్భంగా నగరంలోని పాలిటెక్నిక్ కళాశాల వద్ద ఉన్న క్రిస్టల్ ప్యాలెస్‌లో వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. నగరంలోని బెహర మనో వికాస కేంద్రంలో అల్పాహారం పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. పలు దేవాలయాల్లోనూ, క్రిస్టల్ ప్యాలెస్‌లో ముస్లీం, క్రైస్తవ సోదరులు కలసి సర్వమత ప్రార్థనలు చేశారు. అనంతరం రక్తదాన శిబిరం నిర్వహించారు. నగరంలోని యువత పెద్ద సంఖ్యలో హాజరై రక్తదానం చేశారు. ఈ సందర్భంగా సూర శ్రీనివాసరావు మాట్లాడుతూ రక్తదాతలు ప్రాణదాతలతో సమానమని తెలిపారు. తనపై చూపుతున్న అభిమానానికి ఎల్లప్పుడూ కృతజ్ఞతుడినై ఉంటానని తెలిపారు. అనంతరం ఎచ్చెర్ల మండలం తోటపాలెం, చిలకపాలెం గ్రామాల్లో ప్రజలు సూర శ్రీనివాసరావుకు మంగళహారతులు, పూలదండలతో ఘనస్వాగతం పలికారు. సూర శ్రీనివాసరావు సేవలను కొనియాడుతూ మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోవాలని ఆకాంక్షించారు. ఈ రెండు చోట్ల కేక్ చేసి మహిళలకు అందజేశారు. అలాగే తోటపాలెం ప్రభుత్వ పాఠశాలలో కేక్ కట్ చేసి విద్యార్థులకు అందజేశారు. క్రమశిక్షణతో విద్యనభ్యసించి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, మీ గ్రామానికి మంచిపేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. పాలిటెక్నిక్ కళాశాలలో 50 మొక్కలను ఈ సందర్భంగా నాటారు. మొక్కలను సంరక్షించాలని కళాశాల సిబ్బందికి సూచించారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. అలాగే సుమారు 1000 మంది మహిళలకు చీరలు, దుస్తులు పంపిణీ చేశారు. అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. వివిధ స్వచ్ఛంద సేవా సంస్థల ద్వారా సేవలు విస్తృతం చేసిన వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఫెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు చౌదరి పురుషోత్తంనాయుడు మాట్లాడుతూ ధనవంతులు ఎందరు ఉన్న పేదలకు సేవ చేయాలన్న తలంపు మాత్రం కొందరికే ఉంటుందని, అటు వ్యక్తుల్లో సూర శ్రీనివాసరావు ఒకరని తెలిపారు. ఎందరో నిరుపేద విద్యార్థులకు, క్రీడాకారులకు ఆర్థిక ప్రోత్సాహకాలు అందిస్తూ వారి ఎదుగుదలకు సహకరించడం గొప్ప విషయమన్నారు. తన పుట్టినరోజున ప్రజల మధ్యే ఉంటూ సేవా కార్యక్రమాలు నిర్వహించుకోవడం పట్ల పలువురు అభినందనలు తెలిపారు. రచయిత లోకనాథం, ట్రాఫిక్ సీఐ నాగరాజుతో పాటు నగరానికి చెందిన ప్రజాప్రతినిధులు, అధికారులు, యువత పెద్ద ఎత్తున హాజరై సూర శ్రీనివాసరావుకు అభినందనలు తెలిపారు. సూర శ్రీనివాసరావు మాట్లాడుతూ తాను ఎంత ఎత్తుకు ఎదిగినా మూలాలను మాత్రం ఏనాడూ మరిచిపోలేదన్నారు. పేదలకు చేసే సేవలోనే తనకు నిజమైన సంతృప్తి లభిస్తుందని చెప్పారు. ప్రతీ ఏటా నిర్వహించే తనకు అభిమానులు పెరుగుతుండడం ఆనందంగా ఉందన్నారు.

## ప్రభుత్వ మహిళా కళాశాలలో స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర" కార్యక్రమం



**శ్రీకాకుళం, ఆగష్టు 23, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ మహిళా కళాశాల (స్వయం ప్రతిపత్తి)లో ఆగస్టు 23న "స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర" కార్యక్రమం ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సూర్యచంద్రరావు ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ప్రతిజ్ఞ, మొక్కల నాటడం, క్లీన్ గ్రీన్ కార్యక్రమాలు నిర్వహించారు. పరిశుభ్రత, వర్షాకాల జాగ్రత్తలపై ప్రిన్సిపాల్ విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెడ్ క్రాస్ కోఆర్డినేటర్స్ రమణ, చైతన్యతో పాటు కళాశాల అధ్యాపకులు, విద్యార్థినిలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## నూతన మూల్యాంకన విధానం

## బోధనకు గొడ్డలి పెట్టు లాంటిది

**ఎస్టీయు జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రమణ**



**ఎల్ ఎన్ పేట, ఆగష్టు 23, మేజర్‌న్యూస్:** రోజురోజుకీ ప్రభుత్వ పాఠశాలలో కొత్తగా ప్రవేశపెడుతున్న మార్పులన్నీ ఉపాధ్యాయుల బోధన సమయాన్ని తగ్గిస్తున్నాయని ఉపాధ్యాయుడిని తరగతి గదికి దూరం చేస్తున్నాయని ఉపాధ్యాయుడి విద్యార్థి భాగస్వామ్యాన్ని తగ్గిస్తుందని ప్రభుత్వం చేపడుతున్న సంస్కరణలు విద్యార్థులు విద్యా ప్రమాణాలను పెంచడానికి కాకుండా ప్రభుత్వ పాఠశాలలపై ప్రజలకు విశ్వాసం తగ్గించేందుకు అధికారులు తెలివితేటలు ఉపయోగిస్తున్నారు తప్ప ప్రభుత్వ పాఠశాల పై వీరికి చిత్తశుద్ధి లేదని ఎస్టీయు జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రమణ ప్రభుత్వాన్ని విమర్శించారు. నేడు ఆయన లక్ష్మీనర్సుపేట మండలంలో సమస్యల సేకరణ, సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా బొర్రంపేట, శ్యామలాపురం, మల్లికార్జునపురం, చింతలబడవంజ, దొంకలబడవంజ, కరకవలస పాఠశాలలను సందర్శించారు.ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కరకవలస నందు ఉపాధ్యాయులతో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన మదింపు విధానంలో భాగంగా తెచ్చిన అసెస్మెంట్ పుస్తకాల పేరిట మౌఖిక పరీక్షల్లో విద్యార్థి ప్రతిస్పందనల నమోదు కోసం ఉపాధ్యాయులు వందలాది పేజీలు రాయవలసి ఉంటుందని పరీక్షలు పూర్తి అయిన 10రోజుల వరకూ ఇవి రాయడానికి సమయం కావాలని ఇంకా బోధన చేయడానికి సమయం ఎక్కడదని పేద విద్యార్థుల అభ్యున్నతికి పాటుపడతామని గొప్పలు చెప్పుకునే ప్రభుత్వాలు చేయదగిన పని ఇది కాదని వెంటనే మూల్యాంకన పుస్తకాల్లో మార్పులు చేపట్టాలని ఒకటి, రెండు తరగతులకు ఓఎంఆర్ బబ్లింగ్ ఉండకూడదని అపార్ ఐడి, పేపర్ కోడింగ్ బబ్లింగ్ తీసేయాలని మౌఖిక పరీక్ష ను ముందు పద్ధతిలోనే తరగతి గదిలో వారి ప్రతిస్పందన ఆధారంగా మార్కులు వేసే పద్ధతి ఉండాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అలాగే ప్రభుత్వం నూతనంగా భర్తీ చేయబోతున్న డీఎస్సీ పోస్టు విషయంలో ముందుగా మెరిట్ లిస్ట్ విడుదల చేసి ఆ తర్వాత సెలక్షన్ లిస్ట్ ప్రకటించి తర్వాత డీఎస్సీ నియామకాలు చేపట్టాలని డీఎస్సీ ప్రక్రియలో అభ్యర్థులకు ఉన్న అయోమయాలన్నింటినీ నివృత్తి చేయాల్సిన అవసరం ఉందని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సమావేశంలో ఎస్టీయూ మండల నాయకులు పి.రామకృష్ణ, ఏ.వెంకట్,ప్రధానోపాధ్యాయులు మరియు ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో
## నష్టపోతున్న ఆటో కార్మికులను ఆదుకోవాలి :సిఐటియు




**అచ్చుతాపురం, ఆగస్టు 23, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభిస్తున్న సందర్భంగా నష్టపోతున్న ఆటో కార్మికులను ఆదుకోవాలని ఈరోజు సిఐటియు ఆధ్వర్యంలో అచ్చుతాపురం లో ర్యాలీ నిర్వహించి తహసిల్దార్ కి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ రాము, మండల కన్వీనర్ కూండ్రపు మాట్లాడుతూ ఉన్నత చదువులు చదువుకొని స్వయం ఉపాధి పొందుతున్న ఆటో కార్మికులకు ఉచిత బస్సు ప్రయాణం వలన ఆటో కార్మికులు నష్టపోతారు వీరికి వాహన మిత్ర ద్వారా సంవత్సరానికి 25000 భృతి ప్రతి ఆటో లైసెన్స్ పొందిన ప్రతి కార్మికుడికి ఇవ్వాలని ఇన్సూరెన్స్ ,ఫైన్ లు వంటివి రద్దు చేయాలని ఉబర్, వాలా వంటి సర్వీసులు ప్రభుత్వమే నిర్వహించాలని ,డీజిల్ ,గ్యాస్ ధరలు తగ్గించాలని ,ఆటో కొనుగోలుకు ఐదు లక్షలు వడ్డీ లేని రుణం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొండకర్ల ఆటో స్టాండ్ నాయకులు ,సంతోష్, అచ్చుతాపురం యువశక్తి చోడమాంబిక యూనియన్ నాయకులు దమ్ము చండీ ,రాజు ,కర్రీ నాయుడు ,శ్రీను మరిడిమాంబ ఆటో యూనియన్ నాయకులు పైడికొండ ఎల్లారమ్మ ఆటో యూనియన్ నాయకులు ప్రవీణ్ జగన్నాపురం ఆటో యూనియన్ నాయకులు బి రమణ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర" కార్యక్రమం



**సబ్బవరం, ఆగస్టు 23, మేజర్‌న్యూస్:** సబ్బవరం మండలం మొగలిపురం గ్రామంలో స్వచ్ఛభారత్ స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా తడి చెత్త, పొడి చెత్త మరియు పరిసరాల శుభ్రత గురించి పారిశుద్ధ్యం నిర్మూలనపై మనవహారం చేసి ప్రజలకు శుభ్రత పరిశుభ్రత పై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గండి అరుణ గ్రామ పెద్దలు తమరాన బంగారు నాయుడు తమరామ సత్యనారాయణ అంగటి నానాజీ మేడపాటి రాము బైలపూడి రాంబాబు కొటాన సంపత్ గ్రామ సెక్రెటరీ రజిని సచివాలయ సిబ్బంది మరియు డ్వాక్రా లీడర్స్ వి ఆర్ పి వెల్నెస్ సిబ్బంది గ్రామ ప్రజలు మరియు కుటమి నాయకులు పాల్గొన్నారు.

## రైతులకు హెరిటేజ్ డైరీ ద్వారా లబ్ధి
### మేనేజర్ కూండ్రపు శేషు



**మునగపాక, ఆగస్టు 23, మేజర్‌న్యూస్:** మండలంలో చూచుకొండ గ్రామంలో చూచుకొండ గ్రామం లో హెరిటేజ్ డైరీ మేనేజర్ కూండ్రపు శేషు శనివారం రైతులతో అవగాహన సదస్సు నిర్వహించారు,పాడి రైతులు అందరితో నిర్ణయించడం జరిగింది మాట్లాడుతూ పాడి రైతులందరకు హెరిటేజ్ డైరీ డాక్టర పి. శ్యామ్ సుందర్ పాలల్లో మెలికల గురించి పూర్తిగా వివరించడం జరిగింది అదే విధంగా 30 పాడి ఆవులకి గేదలకి ఉచిత వైభ శిబిరం చేయడం జరిగింది 20 పాడి పశువులకు డి వార్మింగ్ చేయడం జరిగింది రైతులందరూ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ సిహెచ్ రాము సూపర్వైజర్ జి గోవింద్, కాండ్రేగుల శంకర్ గ్రామ టిడిపి నాయకుడు కాండ్రేకులు గణేష పెంటకోట గణేష ఏ ప్రసాద పరమేశ్వరరావు అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## జిల్లాలో విధిగా స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర
### జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి హైమవతి



**అనకాపల్లి ప్రతినిధి, ఆగస్టు 23, మేజర్‌న్యూస్:** ప్రతి నెల 3వ శనివారం స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం విధిగా జిల్లాలో అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలోను, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో ఉన్న సచివాలయాల్లోనూ, హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్స్ లోను జరిపిందాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎమ్ హైమవతి తెలియజేశారు. అనకాపల్లి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయములో నాలుగవ శనివారం పురస్కరించుకుని డీ ఎమ్ అండ్ హెచ్ ఒ డాక్టర్ ఎమ్ హైమవతి ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్రలో భాగంగా వర్షాకాలంలో వరదలు, అంటువ్యాధులు నివారించడం" అను కాన్సెప్ట్ తో ఉదయం జిల్లా వైద్య ఆరోగ్యశాఖధికారి కార్యాలయ సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ. ఈ వర్షాకాలంలో అందరూ కాచి వడపోసిన నీటిని మాత్రమె త్రాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపరిండేంట్ శేషుకుమార్, డిప్యుటి డెమో ఎస్.రమణ, డిఎస్ఒ షరీఫ్, వైద్య, ఆరోగ్యశాఖ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## జాబ్ మేళాలో100 మందికి ఉద్యోగాలు
### - ఎమ్మెల్యే సుందరపు



**మునగపాక, ఆగస్టు 24, మేజర్‌న్యూస్:** మండలంలో తిమ్మరాజుపేట గ్రామంలో డావెన్సీ స్కూల్ నందు నిర్వహించిన మెగా జాబ్ మేళా ద్వారా ఎంపికైనా 100 మందికి నియామక పత్రాలు అందజేసిన నియోజకవర్గ ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ చేతుల పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ మాట్లాడుతూ యువతలో నైపుణ్యం ద్వారా ఉద్యోగాలు సంపాదించడానికి అవకాశం ఉంటుందని తెలిపారు ప్రతి ఒక్కరు కమ్యూనికేషన్ స్కిల్స్ పెంచుకునే ప్రతిరోజు కృషి చేయాలని తెలిపారు రానున్న రోజుల్లో మరిన్ని జాబ్ మేళాలో ఏర్పాటు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలోఅధికారులు స్కూలు యాజమాన్యం కర్రీ సుందరయ్య, కర్రీ రమణ జి, కూటమి నాయకులు చంద్రరావు, టెక్కలి పరుశురాం, కాళ్ళ చంద్రమోహన్, మొల్లేటి ఆనంద్, కాండ్రేగుల గాంధీ, అధిక సంఖ్యలో యువత పాల్గొన్నారు.

## డీఎస్సీలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన రవిశంకర్



**దేవరాపల్లి, ఆగస్టు 23, మేజర్‌న్యూస్:** ఇటీవల విడుదలైన డీఎస్సీ ఫలితాల్లో మండల కేంద్రం దేవరాపల్లిలోని అంబేద్కర్ కాలనీకి చెందిన యువకుడు కాటపల్లి రవి శంకర్ ఉత్తమ ప్రతిభ కనబరిచారు. గతంలో నిర్వహించిన టెట్ పరీక్షల్లో 150 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో ప్రథమ ర్యాంకు పొందాడు. ప్రస్తుతం డీఎస్సీ ఫలితాల్లో ఎస్ జి టి విభాగంలో 88.99 మార్కులతో రాష్ట్రంలో 23 వ ర్యాంకు సాధించాడు. రవిశంకర్ తల్లి రోడ్డు ప్రమాదంలో మరణించగా, తండ్రి అచ్చిబాబు కూలి పని చేస్తూ రవిశంకర్ ను చదివించాడు. డీఎస్సీలో రవిశంకర్ ప్రతిభ కనబరచడం పట్ల గ్రామస్తులు, పెద్దలు, అంబేద్కర్ ఆశయ సాధన సంఘం మండల కమిటీ ప్రతినిధులు, స్థానిక అంబేద్కర్ యూత్ సంఘం సభ్యులు అభినందనలు తెలిపారు.

## స్టీల్ ప్లాంట్ అమ్మకానికి కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను తక్షణమే ఆపాలి
### - రైతుకూలీసంఘం(ఆంధ్రప్రదేశ్)

**అనకాపల్లి ప్రతినిధి, ఆగస్టు 23, మేజర్‌న్యూస్:** విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ విధానాలను ఆపాలని డిమాండ్ చేస్తూ,రైతుకూలీసంఘం(ఆంధ్రప్రదేశ్) జిల్లా కమిటీ, అనకాపల్లిలోని బౌలువాడ గ్రామంలో ప్రకటన విడుదల చేసింది. ఈ సందర్భంగా రైతుకూలీ సంఘం(ఆంధ్రప్రదేశ్) జిల్లా కార్యదర్శి కోన మోహన్ రావు, నవ యువ సమాఖ్య రాష్ట్ర నాయకులు నందారపు భాస్కరరావు లు మాట్లాడుతూ, విశాఖ ఉక్కు- ఆంధ్రుల హక్కు అనే నినాదంతో, 32 మంది ప్రాణత్యాగాలతో, వందలాది గ్రామాల ప్రజలు నిర్వాసితులై 26 వేల ఎకరాలు భూములను త్యాగం చేసి పోరాడి సాధించుకున్న"విశాఖ స్టీల్ ప్లాంట్" ను, ఏ ప్రభుత్వాలు అధికారంలో ఉన్నా దెబ్బతీసే విధానాల్నే అనుసరిస్తున్నాయని అన్నారు. దీనిలో భాగంగానే దశాబ్దాల కాలంగా సొంత గనులను కూడా కేటాయించ లేదని అన్నారు.

2014లో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం ప్రభుత్వ సంస్థల అమ్మకంలో భాగంగా నవ రత్నాల్లో ఒకటిగా పేరు గడించిన స్టీల్ ప్లాంట్ అమ్మకానికి కుట్ర పూరితంగా ప్రయత్నాలు మొదలు పెట్టిందని అన్నారు. దీనిలో భాగంగానే ప్లాంట్ కి నష్టాలు కలిగించే విధంగా గంగవరం



పోర్టును అదానీకి అప్పగించిందనీ. ఇప్పటికే విఆర్ఎస్ పేరుతో దశలవారీగా 1150 మంది ఉద్యోగులను తొలగించింది. 4000 మంది కాంట్రాక్టు ఉద్యోగుల్ని తొలగించిందనీ అన్నారు. ఇప్పుడు మరింత వేగవంతంగా ప్రైవేటీకరించడం కోసం స్టీల్ ప్లాంట్ లోని 32 విభాగాలను సెప్టెంబర్ 10వ తేదీ నాటికి అమ్మి వేయడానికి బిడ్లు దాఖలు చేయాలని ఈవోఐ లు ప్రయత్నించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో క్వారీ కార్మిక సంఘం నాయకులు, సభ్యులు చింతల రమేష్, సేనాపతి అప్పలనాయుడు,సాలాపు బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాతలు సుభిక్షంగా ఉండేందుకే - అన్నదాత సుఖీభవ

### రైతులు ఇంటికి వెళ్లిన జిల్లా కలెక్టర్


### అన్నదాత సుఖీభవ ప్రయోజనం అందరికీ చేరేలా చర్యలు



**పలాస/మందస, ఆగస్టు 23, మేజర్‌న్యూస్:** అందరికీ అన్నం పెట్టే అన్నదాతలు సుభిక్షంగా ఉండేందుకే ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేసిందని,ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'అన్నదాత సుఖీభవ %-% పిఎం కిసాన్' ప్రయోజనాలు అందరికీ అందేలా చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలిపారు.మందస మండలం సువర్ణపురం గ్రామంలో శనివారం ఆయన క్షేత్రస్థాయి పర్యటన నిర్వహించారు. గ్రామంలోని పలువురు రైతుల ఇళ్ల వద్దకు వెళ్లి వారు అన్నదాత సుఖీభవ పథకం కింద డబ్బులు అందుకున్నారా లేదా అని ప్రత్యక్షంగా అడిగి తెలుసుకున్నారు.ఎవరైనా లబ్ధిదారు డబ్బులు పొందకపోతే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. "పథకం అమలులో ఎలాంటి లోపాలు లేకుండా పర్యవేక్షణ కఠినంగా ఉండాలి" అని స్థానిక అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా రైతులు పథకం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.కలెక్టర్ స్వయంగా ఇంటింటికీ వెళ్లి వివరాలు తెలుసుకోవడంతో వారంతా ఎంతో సంతోషం వ్యక్తం చేశారు.పర్యటనలో కలెక్టర్ పలువురు విద్యార్థులతో ముచ్చటించారు.వారి భవిష్యత్తు లక్ష్యాలను అడిగి తెలుసుకుని,పలు సూచనలు చేశారు. కలెక్టర్ వెంట జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, అసిస్టెంట్ కలెక్టర్ దొనక పృథ్వీరాజ్ కుమార్, తాసిల్దార్ శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

## గణేష్ మండపాలు ఏర్పాటుకు ఆన్లైన్లో అనుమతులు సులభతరంగా పొందండి

### జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి



**శ్రీకాకుళం, ఆగస్టు 23, మేజర్‌న్యూస్:** జిల్లాలో గణేష్ మండపాలు ఏర్పాటుకు సులభతరంగా ఆన్లైన్ లో అనుమతులు పొంది, మండపాలు, నిమజ్జన ప్రదేశాలలో జిల్లా పోలీసు వారు జారీచేసిన జాగ్రత్తలు నియమ నిబంధనలు తూచా తప్పకుండా పాటించాలని జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి, , తెలిపారు. గణేష్ మండపాలు ఏర్పాటుపై జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వర్ రెడ్డి ఓ పత్రిక ప్రకటన ద్వారా మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీస్ శాఖ వారు ప్రవేశ పెట్టిన సింగిల్ విండో విధానంతో https://ganeshutsav.net క్లిక్ చేసి, నిర్దేశించిన గణేష్ ఉత్సవాలు నిర్వహించబోయే నిర్వాహకులు ముందుగా అనుమతులు పొందాలన్నారు.

జిల్లా పోలీస్ వారి సూచనలు మరియు తీసుకోవల్సిన జాగ్రత్తలు. ఉత్సవ విగ్రహాలను రహదారి మార్గంనకు అంతరాయం లేకుండా ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేసుకోవాలి.కమిటీ మెంబర్స్ ఆధార్ మరియు అడ్రసు లు ఫోన్ నెంబర్ లు ,విగ్రహాలు ఎత్తు ,బరువు , పూజ దినముల వినాయక నిమజ్జనం చేసే సమయాలను మరియు రూట్ మ్యాప్ ను వివరములు తెలపాలి. నిర్వాహకులు మండపాలు ఉండే ప్రదేశం వద్ద సిసి కేమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి,నిమజ్జనం నిర్దేశించిన సమయములో ఊరేగింపు ప్రారంభించి, నిర్ణీత సమయంలో నిర్దేశించిన ప్రాంతంలో మాత్రమే నిమజ్జనము చేయవలెను.నిమజ్జనం రాత్రి 10 గంటల లోపు ముగించాలి.విగ్రహాలు నిమజ్జనం జరిగేనప్పుడు చిన్నపిల్లలు నిమజ్జనం ప్రదేశాలలో ఉండరాదు. వినాయక చవితి మండపాల వద్ద ఎక్కువ శబ్ద కాలుష్యం చేసే స్పీకర్లను ఉపయోగించరాదని, సాధారణ స్పీకర్లను ఉదయం 6.00 గంటల నుండి రాత్రి 10.00 గంటల వరకు మాత్రమే వినియోగించాలి. ఉత్సవ మండపాలు వద్ద విగ్రహాలకు భద్రతగా కమిటీ సభ్యులు రాత్రులు మండపాలు వద్దనే ఉండాలి. వినాయక నిమజ్జనం ఉపయోగించే వాహనం యొక్క వివరాలు, రికార్డ్స్ , డ్రైవరు లైసెన్సు తీసుకోవాలి మరియు మద్యం చేవించి వాహనం నడపరాదు.డ్రైవరు వద్ద అండర్ టేకింగ్ లెటర్ తీసుకోవాలి. వినాయక చవితి మండపాల వద్ద ట్రాఫిక్ కు ఎటువంటి అంతరాయం కలగకుండా వాహనాలను ఒక ప్రక్కగా పార్కింగ్ చేసేలాగా ఏర్పాట్లను చేయాలి. దీపారాధన సమయం నందు మరియు మండపాలు దీపాలంకరణ లో జి.ఎ వైర్ వినియోగించరాదు, విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల అగ్నిప్రమాదాలు జరగకుండా నిర్వాహకులు,ఇసుక ,బస్తాలు ,వాటర్ డ్రమ్స్ ఏర్పాటుకు ముందు జాగ్రత్తలు తీసుకోవాలి, అవసరమైన %టఅతీవ వశ్‌అఅన్ర్తబఅంష్ఠవతీ% అందుబాటులో ఉంచుకోవాలి. వినాయక ఉత్సవ మండపాల వద్ద గాని ఊరేగింపులలో గాని బాణసంచాను ఉపయోగించరాదు.వినాయక నిమజ్జనం సమయంలో అశ్లీల దాన్సులను గాని డీజె శబ్దాలు ఎక్కువగా చేయకూడదు. రాజకీయ,మత పరమైన ఇతర వ్యక్తులను రెచ్చగొట్టే విధంగా ప్రవర్తించకూడదు. బలవంతపు చందాలు, వసూళ్ళు గాని మరియు దర్శనాల టికెట్ల గానీ పెట్టరాదు. ఎవరైనా అటువంటి చర్యలకు పాల్పడితే వాటిపై ఫిర్యాదులు చేయుటకు డయల్ 100 కి ఫోన్ లేదా 6309990933 నంబరుకు వాట్స్ అప్ చేయగలరు.ప్రతి మండపానికి వారి సంబంధిత పోలీస్ స్టేషన్ నుండి ఒక పోలీసును కో-ఆర్డినేటర్ గా నియమించడం జరుగును. ప్లాస్టర్ ఆఫ్ పారిస్, కృత్రిమ రంగులు ఉపయోగించిన విగ్రహాలను పర్యావరణ పరిరక్షణ నిమిత్తం ఉపయోగించరాదని మరియు మట్టితో తయారు చేసిన విగ్రహాలను ఉపయోగించవలెను. హుండీ రాత్రి పుట మండపం లో ఉంచ రాదు,సురక్షితంగా భద్ర పరుచుకోవాలి .కమిటీ సభ్యులు రాత్రి సమయంలో మండపం వద్ద కాపలాగా ఉండాలి, మండపాలు ఉండే ప్రదేశం వద్ద ట్రాఫిక్ అంతరాయం కలిగించకూడదు విగ్రహాల దగ్గర వాహనాలు పార్కింగ్ చేయరాదు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో వేడుకలు నిర్వహించాలని నిర్వాహకులకు విజ్ఞప్తి చేయడమైనది. విగ్రహం వద్ద పాయింట్ బుక్ మరియు రిజిస్టర్ ఉండాలి. జిల్లాలోని గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించడానికి జిల్లా పోలీస్ శాఖ పటిష్టమైన చర్యలు చేపడుతున్నామని ప్రజలు,కమిటీ నిర్వాహకులు, సభ్యులు ప్రతి ఒక్కరు గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా జిల్లా పోలీస్ శాఖకు పూర్తి సహాయ సహకారాలు అందించాలని జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డి కోరడమైనది.

## ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో స్వచ్ ఆంధ్ర -స్వచ్ దివస్




**టెక్కలి ఆగస్టు 23, మేజర్‌న్యూస్:** స్థానిక ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల "ఎన్ ఎస్ ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో" మండలానికి చెందిన కొణుసుల కొత్తూరు గ్రామంలో స్వచ్ ఆంధ్ర -స్వచ్ దివస్. కార్యక్రమాన్ని ఎస్. వి. మారుతీ ప్రసాద్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో పరిసరాల పరిశుభ్రత లో పాల్గొని వ్యక్తిగత సుచి, సుబ్రత పై అవగాహనా కల్పించారు. ఈ సందర్బంగా పలు సేవ క్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వి వి నాగేశ్వరావు పర్యవేక్షిస్తూ,పర్యావరణ- పరిశుభ్రత మానవుని వ్యక్తిగత జీవితంలో ఎంతో అవసరం అని అన్నారు. వీరితో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ ఎస్ శ్రీనివాసరావు, డాక్టర్ ఆర్ శాంతికుమార్, వి గోపాలకృష్ణ ఉన్నారు.

## వికలాంగుల పెన్షన్లు తొలగింపు అన్యాయం



**ఆమదాలవలస, ఆగస్టు 23, మేజర్‌న్యూస్:** అర్హత కలిగిన వికలాంగుల పెన్షన్లు తొలగించడం అన్యాయమని వైఎస్సార్సీపీ నియోజకవర్గ సమన్వయకర్త చింతాడ రవికుమార్ అన్నారు. ఆమదాలవలస పట్టణంలో పార్టీ కార్యాలయంలో శనివారం మీడియాతో మాట్లాడుతూ..ఏ పని చేసుకోలేక, ఎటువంటి జీవనాధారం లేక ప్రభుత్వ సంక్షేమ పథకం ద్వారా జీవనం సాగిస్తున్న వికలాంగుల పెన్షన్లు అకస్మాత్తుగా తొలగించి వారిని రోడ్డున పడేయటం అమానుషమని అన్నారు. నియోజకవర్గంలో దాదాపు 450 మంది వికలాంగుల పెన్షన్లు తొలగించారని, ఇందులో ఎంతోమంది గత 20 సంవత్సరములుగా వికలాంగుల కేటగిరిలో పెన్షన్లు పొందుతున్నారని వారి పెన్షన్లు అకస్మాత్తుగా ఆపేయడం వారి జీవితాలను చిదిమేయడమేనని ఆరోపించారు. పెన్షన్లు రద్దయిన లబ్దిదారులు మరల సంబంధిత ఎంపీడీవోలకు అప్పీలు చేయాలని, అప్పటికి న్యాయం జరగకపోతే కోర్టుకు వెళ్లి న్యాయం జరిగేలా పార్టీ తరపున పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో పార్టీ పట్టణ అధ్యక్షులు పొదుగు శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి పొన్నాడ చిన్నారావు, జిల్లా ఇంటలెక్చువల్ ఫారం అధ్యక్షులు కొప్పలి ఈశ్వరరావు, మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ దుంపల శ్యామలరావు, పార్టీ నాయకులు బొడ్డేపల్లి నాగరాజు, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యం ప్రతి ఒక్కరిది కావాలి

### ఎమ్మెల్యే గొండు శంకర్




**శ్రీకాకుళం, ఆగస్టు 23, మేజర్‌న్యూస్:** స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ లక్ష్యం ప్రతి ఒక్కరిదీ కావాలని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. రూరల్ మండలం కల్లేపల్లి గ్రామంలో పరిసరాలలో శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ దేశంలోనే ఆంధ్రప్రదేశ్ ను పరిశుభ్రమైన రాష్ట్రాల్లో నెంబర్ వన్ గా నిలపాలని లక్ష్యంతో సీఎం చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారన్నారు. అందులో భాగంగానే నెలలో రాష్ట్రవ్యాప్తంగా స్వచ్ఛ్ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని వివరించారు. నెలకి ఒకటి చొప్పున 12 నెలలకు 12 థీమ్ లతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. స్వచ్ఛ ఆంధ్ర %-% స్వచ్ఛ దివస్ కార్యక్రమాలను అన్ని నివాసిత ప్రాంతాలు, గ్రామ పంచాయితీలు, మున్సిపాలిటీలు, పాఠశాలలు, ఆస్పత్రులు, బస్టాపులు, రైల్వేస్టేషన్లు, పరిశ్రమలు తదితర ప్రభుత్వ, ప్రైవేటు సెక్టార్లలో పరిశుభ్రత కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్న స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు అంకితభావంతో భాగస్వాములు కావాలన్నారు. ప్రధానంగా పర్యావరణాన్ని పరిరక్షించడం, పరిశుభ్రమైన వాతావరణాన్ని నెలకొల్పడం, ప్రజారోగ్య పరిరక్షణ, పర్యావరణంపై కాలుష్య ప్రభావాన్ని తగ్గించడం, పర్యాటకులు, యాత్రికులు, పెట్టుబడిదారులను ఆహ్వానించే రీతిలో ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించడం, ఆర్థిక ప్రయోజనాలను మెరుగుపరచడం, పిల్లలు, భవిష్యత్తు తరాల వారికి పర్యావరణ పరిశుభ్రతపై అవగాహన కల్పించడం అనే లక్ష్యాలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అన్ని గ్రామాలలో పెద్ద ఎత్తున పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టి రోడ్లు, చెత్తకుప్పలు, బోరుబావులు, కుంటలు, చెరువులు, కాలువలు లోని వ్యర్థ పదార్థాలను తొలగించడంతోపాటు మెగా శుభ్రత డ్రైవ్ లు నిర్వహించాలన్నారు. అనంతరం స్వచ్ఛందర స్వచ్ఛ దివస్ కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు, ఈవోపీఆర్డి, రూరల్ మండలం అధ్యక్షులు,సచివాలయ సిబ్బంది, నాయకులు కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సంచార జాతుల విముక్త దినోత్సవ కరపత్రాల పంపిణీ



**టెక్కలి, ఆగస్టు 23, మేజర్‌న్యూస్:** రాష్ట్ర బిజెపి అధ్యక్షులు పివిఎన్ మాధవ్ ఆధ్వర్యంలో మరియు బిజెపి రాష్ట్ర ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు రంగోల గోపి శ్రీనివాస్ పర్యవేక్షణలో ఆగస్టు 30వ తేదీన విజయవాడలో జరుగు సంచార జాతుల విముక్త దినోత్సవం మరియు సంచార జాతుల సభ నిమిత్తము టెక్కలి మండలం అక్కవరం గ్రామంలో నివసిస్తున్న బేడా, బుడగ ,జగ్గాం పెద్దలును కలిసి జాతుల వారికి ఆగస్టు 30వ తారీఖున జరగబోవు స్ఫూర్తి కార్యక్రమం( సంచార జాతుల దినోత్సవం ) భారతీయ జనతా పార్టీ టెక్కలి మండల నాయకులు కరపత్రములు పంపిణీ చేశారు.సంచార జాతులు కు కేంద్రం ప్రభుత్వం ఇస్తున్న సీడ్ పథకం మరియు డి యన్ టి కమిషన్ ఏర్పాటు,అదేవిధంగా కులవృత్తులు చేసుకోవడానికి బ్యాంకు నుండి లోన్లు కేంద్ర ప్రభుత్వం పేదలకు అందిస్తున్న అనేక సంక్షేమ పథకాలు గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టెక్కలి మండల అధ్యక్షులు జర్జాన రాంజీ,జనరల్ సెక్రెటరీ నేతింటే రాజారావు,స్టేట్ కౌన్సిల్ మెంబర్ జన్నీ పరమేశ్వరరావు,మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## సాయి గణపతి పాలిటెక్నిక్‌లో విద్యార్థుల వ్యక్తిత్వ వికాస అవగాహన



**విశాఖపట్నం, ఆగస్టు 23, మేజర్‌న్యూస్:** ఆనందపురం మండలం గిడిజాలలోని సాయి గణపతి పాలిటెక్నిక్ కళాశాలలో ప్రథమ సంవత్సరం విద్యార్థుల కోసం రెండు రోజులపాటు వ్యక్తిత్వ వికాసంపై ప్రత్యేక అవగాహన తరగతులు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ సుధీర్ సంద్ర పాల్గొని విద్యార్థులకు పలు సూచనలు చేశారు విద్యార్థులు చదువులో, ప్రవర్తనలో ఎదుర్కొనే భయాలను అధిగమించి, తమలోని సృజనాత్మకతను వెలికితీయ గలిగితే అద్భుత ఫలితాలు సాధ్యమవుతాయని ఆయన సూచించారు విద్యార్థి దశలో తీసుకునే ప్రతి నిర్ణయం భావి జీవితానికి పునాది అవు తుందని గుర్తుచేస్తూ తప్పు అడుగులు వేయరాదని హితవు పలికారు ఈ కార్య క్రమంలో కళాశాల కరస్పాండెంట్ ఎస్. వేణుగోపాల్ ప్రిన్సిపాల్ డాక్టర్ వై. మహే శ్వరరావు, విభాగాధిపతులు మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.

### మహిళ అజాగ్రత్త డ్రైవింగ్‌తో

## బోయపాలెం బ్రిడ్జిపై ప్రమాదం

### ట్రాఫిక్ కానిస్టేబుల్ అప్రమత్తతతో ఆసుపత్రికి తరలింపు



**విశాఖపట్నం, ఆగస్టు 23, మేజర్‌న్యూస్:** భీమిలి నియోజకవర్గం ఆనందపురం మండలం బోయపాలెం బ్రిడ్జిపై శనివారం సాయంత్రం ఐదున్నర ప్రాంతంలో రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది సమాచారం ప్రకారం ఒక మహిళ హెల్మెట్ పెట్టుకోకుండా అజాగ్రత్తగా ద్విచక్ర వాహనం నడుపుతూ సిగ్నల్‌ను క్రాస్ చేయడంతో వాహనం అదుపు తప్పి రోడ్డు పై బలంగా పడిపోయింది ఈ ఘటనలో ఆమె తలకు తీవ్ర గాయమయ్యింది అప్పటికే అక్కడ విధుల్లో ఉన్న ట్రాఫిక్ కానిస్టేబుల్ కే.మనోహర్ ప్రసాద్ పరిస్థితిని గమనించి వెంటనే స్పందించారు గాయ పడిన మహిళను రక్షిస్తూ అంబులెన్స్‌కు ఫోన్ చేసి వెంటనే ఆసుపత్రికి తర లించేలా చర్యలు చేపట్టారు స్థానికుల సహాయంతో బాధి తురాలిని గాయత్రి హాస్పిటల్ కు తరలించారు ప్రస్తుతం ఆమెకు చికిత్స జరుగు తోందని ఆమె ఎక్కడి నుంచి ఎక్కడికి వెళ్తోంది అనే పూర్తి వివరాలు ఇంకా వెలువడాల్సి ఉందని ట్రాఫిక్ పోలీసులు తెలిపారు ఈ ఘటనతో అక్కడ కొంతసేపు ట్రాఫిక్ అంతరాయం ఏర్పడగా పోలీసులు వాహనాలను మళ్లించడం ద్వారా పరిస్థితిని అదుపులోకి తెచ్చారు.

## ఎరువులను ఎమ్మార్పీ ధరకు మించి అమ్మితే లైసెన్స్ రద్దు



**రావికమతం, ఆగస్టు 23, మేజర్‌న్యూస్:** ఎరువులు క్రిమిసంహారక మందులు ఎమ్మార్పీ ధరకు మించి అమ్మితే లైసెన్స్ రద్దు చేస్తామని మండల వ్యవసాయ శాఖ అధికారి రమేష్ బాబు హెచ్చరించారు. శనివారం అయన మండలంలో త్రినేత్ర ఆగ్రో ఏజెన్సీస్ ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎరువులు క్రిమిసంహారక మందులు ఎమ్మార్పీ కి మించి అమ్మడం బ్లాక్ మార్కెట్ కు తరలించడం నేరమన్నారు దుకాణంలో రైతులు కొనుగోలు చేసిన వాటికి విధిగా బిల్లు ఇవ్వాలని ఆదేశించారు. చోడవరంలో వెలుగు చూసిన కల్తీ ఎరువులు మండలానికి వ్యాపించకుండా నిఘా పెట్టామని విలేకరులకు ఆయన తెలిపారు.

## గంజాయి రవాణాకు ఉపయోగపడే కాలిబాటలు గుర్తింపు



**రావికమతం, ఆగస్టు 23, మేజర్‌న్యూస్:** గంజాయి రవాణాకు ఉపయోగపడే కాలి బాటలను కొత్తకోట

ఎస్సై ఎం శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం డ్రోన్ కెమెరాతో చిత్రీకరించారు. ఏజెన్సీ ప్రాంతంలో సేకరించిన గంజాయిని నెత్తిన పెట్టుకొని కాలి బాట ద్వారా మైదాన ప్రాంతానికి తరలిస్తున్నారని గతంలో పలు సందర్భాలలో వెల్లడయ్యిందన్నారు. స్టేషన్ పరిధిలో చీమలపాడు పంచాయతీ ఏజెన్సీ గ్రామాలకు ముఖ ద్వారం అయినందున ములకలపల్లి ప్రాంతంలో కాలిబాటలను డ్రోన్ ద్వారా గుర్తించమన్నారు. ఇకపై ఈ మార్గాల్లో కూడా నిఘా ఉంచుతామని ఆయన చెప్పారు.

## కోఆర్డినేటర్ కన్నబాబుని పరామర్శించిన వైయస్సార్ పార్టీ నాయకులు



**అచ్చుతాపురం, ఆగస్టు 23, మేజర్‌న్యూస్:** మాజీ మంత్రివర్యులు,ఉత్తరాంధ్ర జిల్లాల వైఎస్ఆర్ సీపీ రీజినల్ కో–ఆర్డినేటర్ కురసాల కన్నబాబుని పరామర్శించిన మాజీ మంత్రివర్యులు అంబటి రాంబాబు గారు,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి అరకు పార్లమెంట్ పరిశీలకులు బొడ్డేడ ప్రసాద్ గారు అనకాపల్లి నియోజకవర్గం సమన్వయకర్త మలసాల భరత్ కుమార్ గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకులు పోతిన వెంకట్ మహేష్ పితృవియోగంతో బాధపడుతున్న ఉత్తరాంధ్ర జిల్లాల వైయస్ఆర్‌సీపీ రీజినల్ కోఆర్డినేటర్,మాజీ మంత్రివర్యులు శ్రీ కురసాల కన్నబాబుని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి అరకు పార్లమెంట్ పరిశీలకులు బొడ్డేడ ప్రసాద్ అనకాపల్లి నియోజకవర్గం సమన్వయకర్త మనసాల భరత్ కుమార్ మరియు నియోజకవర్గానికి చెందిన వైయస్ఆర్ సీపీ నేతలు ఈరోజు కాకినాడ లోని ఆయన స్వగృహంలో కలిసి పరామర్శించారు. ఆయన తండ్రి కురసాల సత్యనారాయణ మృతి పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అనంతరం కీఎఃశేఎఃఎ కురసాల సత్యనారాయణ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారుబి.

## ఘనంగా టంగుటూరి ప్రకాశం పంతులు 153వ జయంతి వేడుకలు

### - ఆంధ్ర కేసరి టంగుటూరి స్ఫూర్తితో దేశ సేవ చేయాలి

### - జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్



**అనకాపల్లి ప్రతినిధి, ఆగస్టు 23, మేజర్‌న్యూస్:** ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు చూపిన సాహసం, స్వాతంత్ర్య పోరాటాల స్ఫూర్తితో మన వంతుగా తగిన దేశ సేవ చేయాలని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య సమర యోధుడు, ఆంధ్ర రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు 153 వ జయంతి కార్యక్రమం కలెక్టర్ కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్, డి.ఆర్.ఓ, జిల్లా అధికారులు ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన చేసిన సేవలను కొనియాడారు. కలెక్టర్ మాట్లాడుతూ మద్రాసులో సైమన్ కమిషన్ వ్యతిరేక ప్రదర్శనలో బ్రిటీష్‌వారిని ఎదురిస్తూ, తుపాకీకి ఎదురుగా నిలిచి, తన గుండె ను చూపిస్తూ నిలవడంతో ఆంధ్రకేసరి అయ్యారని చెప్పారు. ప్రత్యేకాంధ్ర రాష్ట్ర సాధనలో నిర్ణాయాత్మక పాత్ర పోషించి, ఆంధ్రరాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రిగా పనిచేశారని కొనియాడారు. ఆయన దేశానికి, రాష్ట్రానికి చేసిన సేవలు నేటి తరానికి స్ఫూర్తి దాయకమన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యనారాయణరావు , స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు సుబ్బలక్ష్మి, రమామణి ఇతర జిల్లా అధికారులు తదితరులు సిబ్బంది పాల్గొన్నారు.

## రైతుల ఉసురు... ప్రభుత్వానికి తగులుతుంది



**ఆమదాలవలస, ఆగస్టు 23, మేజర్‌న్యూస్:** రైతులను ఉసురు మనిపించి కంట కన్నీరు కార్చితే, ఆ కన్నీటి ఉసురులో ఉద్దండులైన పాలకులు కొట్టుకుపోయిన చరిత్ర ప్రజాస్వామ్య పాలనలో లిఖించబడి ఉన్నదని మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. ఆమదాలవలసలో తన స్వగృహంలో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభమై మూడు నెలలు గడిచిన ఇప్పటికీ వ్యవసాయ సాగుకు అవసరమయ్యే ఎరువులు కొరత కూటమి ప్రభుత్వంలో కొట్టుకొచ్చినట్లు కనిపిస్తుందని అన్నారు. శ్రీకాకుళం జిల్లాలో రైతాంగం చేసిన తప్పేమిటిని ఆయన ప్రశ్నించారు. నియోజకవర్గలలో రైతాంగానికి రైతు భరోసా కేంద్రాల ద్వారా అందించాల్సిన ఎరువులు కూడా సకాలంలో అందించకపోవడం దారుణం అన్నారు. బహిరంగ మార్కెట్లో కూడా ఎరువుల కొరత సృష్టించి, బ్లాక్ మార్కెట్ దందాలకు పాల్పడటం దారుణమైన చర్య అన్నారు. తన రాజకీయ చరిత్రలో ఇటువంటి దుస్థితి ఎప్పుడు చూడలేదన్నారు. ఎరువులు కోసం రైతులు రోడ్డెక్కే పరిస్థితులు రావడం, కూటమి సర్కార్ పాలనా వైఫల్యానికి నిదర్శనం అన్నారు. నియోజకవర్గంలో రైతులు ఎదుర్కొంటున్న ఎరువుల సమస్యలపై గతంలో జిల్లా కలెక్టర్ తో పాటు రాష్ట్రస్థాయి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందన్నారు. ఇదే విషయమై రెండు మార్లు మీడియా సమావేశం నిర్వహించి రైతుల పడుతున్న బాధలను వివరించడం జరిగిందన్నారు. ఇది ముమ్మాటికీ పాలకుల వైఫల్యమే అని తమ్మినేని మండిపడ్డారు. ఆముదాలవలస నియోజకవర్గంలో ప్రభుత్వం నుండి వస్తున్న ఎరువులను టిడిపి నేతల స్వప్రయోజనాల కోసం వాడుకుంటున్నట్లు అదే విధంగా పక్కదారి పడుతున్నట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి అన్నారు. అయినప్పటికీ క్షేత్రస్థాయిలో కనీసం అధికారం యంత్రాంగం స్పందించకపోవడం బాధాకరమన్నారు. ఎరువులు వ్యాగన్ ఆమదాలవలస రైల్వే గూడౌన్ కు చేరుకున్న విషయం తెలుసుకున్న మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం, రైతుల తరఫున నిరసన తెలిపేందుకు శనివారం సిద్ధపడ్డారు. ఇదే సమయంలో పోలీసులు తమ్మినేని నివాసానికి చేరుకున్నారు. రైల్వే వ్యాగన్ వద్దకు వెళ్లకుండా అడ్డుకున్నారు. అయినప్పటికీ ద్విచక్ర వాహనంతో రైల్వే గోడౌన్ వద్దకు చేరుకుంటున్న సమయంలో తమ్మినేని పోలీసులు అడ్డుకున్నారు. బలవంతంగా వెళ్ళనీయకుండా నిలువరించి పోలీస్ జీప్ లో ఎక్కించి తమ్మినేని ని తన నివాసం వద్దకు పోలీసులు తరలించారు. అనంతరం తన నివాసం వద్ద తమ్మినేని మీడియాతో మాట్లాడారు. జిల్లావ్యాప్తంగా ఎరువులను ఆముదాలవలస కేంద్రంగా రైల్వే వ్యాగన్ నుండి సరఫరా చేయటం జరుగుతుందన్నారు. రైతు భరోసా కేంద్రాలకు, ఎరువుల డీలర్లకు ఇక్కడినుండే సరఫరా జరుగుతున్నప్పటికీ, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాతే ఎరువుల కొరత జిల్లాలో నెలకొంది అన్నారు. వైసిపి పాలనలో ఎటువంటి ఎరువులు కొరత ఏర్పడలేదు అన్నారు. రైల్వే గోడౌన్ కు వచ్చిన ఎరువులు పక్కదారి పడుతుంటే, అధికార యంత్రాంగం కూడా నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరించడం తగదన్నారు. ప్రభుత్వం స్పందించకపోతే, రైతాంగానికి అవసరమయ్యే విధంగా ఎరువులు అందించకపోతే రైతులతో ప్రజా పోరాటానికి సిద్ధమని తమ్మినేని ప్రకటించారు.

## స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర సాధనకై మానవహారం



**కోటబొమ్మాళి, ఆగస్టు 23, మేజర్‌న్యూస్:** నాలుగో శనివారం సందర్భంగా ఈ ఓ పి ఆర్ డి జే. ఆనందరావు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులుతో కలిసి ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో జి. హరిప్రసాద్, గ్రామపంచాయతీ సిబ్బంది, ఇతర అధికారులుతో కలసి కోటబొమ్మాళి మెయిన్ రోడ్డులో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణ ఆంధ్ర సాధన మన అందరి బాధ్యత అని అన్నారు. అలాగే ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటించాలని కోరుతూ పలు నినాదాలు చేశారు. స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర ప్రతిజ్ఞ చేశారు. అనంతరం మెయిన్ రోడ్డులో మానవహారం నిర్వహించారు.

## ముగిసిన శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు...



**నరసన్నపేట, ఆగస్టు 23, మేజర్‌న్యూస్:** నరసన్నపేటలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు 8 రోజులు దిగ్విజయం గా నిర్వహించబడింది. శ్రీ శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు దివ్య ఆశీస్సులతో త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి హిందూ జ్ఞాన వేదిక తలసముద్రం కమిటీ ఆధ్వర్యంలో నరసన్నపేట పట్టణం గాంధీనగర్ మూడవ వీధిలో ఆగస్టు 16వ తేదీన నుండి శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ప్రతిరోజు నిత్య పూజలు జ్ఞానరీత్యా ఘనంగా నిర్వహించడం జరిగింది అనేకమంది భక్తులు పాల్గొని స్వామిని నమస్కరించుకొని ప్రతిరోజు పూజలు చేశారు. శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు శనివారంతో ముగిశాయి. చివరి రోజు అనేకమంది భక్తులు ప్రబోధ సేవా సమితి సభ్యులు జిల్లా నుండి త్రైత సిద్ధాంత భక్తులు విచ్చేసి స్వామివారిని దర్శించుకుని కాయ కర్పూరం సమర్పించి సంతోషంతో భజనలు చేసి ముగించారు. కార్యక్రమంలో శ్రీనివాస్ కృష్ణ వెంకట్ రమేష్ సాయి కోమలి గుప్తరాజు భాస్కరరావు నవ్యశ్రీ మౌనిక జ్యోతిలు పాల్గొన్నారు త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి హిందూ జ్ఞాన వేదిక తలసముద్రం కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్ తెలియజేశారు.

## స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి



**ఎల్ ఎన్ పేట, ఆగస్టు 23, మేజర్‌న్యూస్:** లక్ష్మీ నర్సు పేట గ్రామంలో గల మోడల్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు మేరకు స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా గ్రామంలో వర్షాకాలంలో సంభవించే అంటు రోగాలు,ప్రకృతి వైపరీత్యాలు,పరిసరాలు పరిశుభ్రత గూర్చి గ్రామంలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి అవగాహన,ప్రతిజ్ఞ ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత,సామాజిక వేత్త,లయన్స్ క్లబ్ సర్వీస్ ఛైర్పర్సన్,దివ్యాంగ ఉద్యోగ సంఘం రాష్ట్ర నాయకుడు లయన్.డా.ఎం.కె.మిశ్రో, హెచ్.ఎం.బి.రమాదేవి, ఉపాధ్యాయులు పి.లక్ష్మణరావు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎరువులు దుఖాణం ఆకస్మిక తణిఖీ



**పలాస, ఆగస్టు 23, మేజర్‌న్యూస్:** కాశీబుగ్గ భగవతి థియేటర్ రోడ్డు లో గల తాళాసు గోవిందరావు ఎరువులు దుఖాణాన్ని శనివారం సాయంత్రం అధికారులు ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. చీఫ్ సెక్రటరీ అదేశాలు మేరకు అన్ని ఎరువులు దుకాణాలు, ఎరువులు కంపెనీలు తణీఖీలలో భాగంగా వలన, కాశీబుగ్గలోని ఎరువుల దుఖాణాలను వలాస ఆర్డీఓ జి.వెంకటేష్, కాశీబుగ్గ డిఎస్పి వి.వెంకట అపారావు, జిల్లా సివిల్ సప్లై మేనేజర్ వేణుగోపాలరావు, వలాస వ్యవసాయశాఖ ఎడిఎ ఎం.రామారావు తణిఖీలు చేపట్టి గోదాంలో ఉన్న ఎరువులను వరిశీలించారు. రికార్డులో ఉ న్న నరుకు, గోదాంలో నిల్వ ఉంచిన నరుకును పొల్చి చూశారు. వరుకు వక్రమంగా ఉన్నట్లు గుర్తించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ జి.వెంకటేష్ మాట్లాడుతూ ఎరువులు దుఖాణాలలో అధిక ధరలకు విక్రయాలు చేపట్టినా, నిల్వ ఉంచి బ్లాక్ చేసినా కఠిన చర్యలు తీసుకోవడం జరుగతుందని హెచ్చరించారు. యూరియా కన్నా నానో యూరియా ఎక్కువ ఫలితం ఇస్తుందని దీనిని గుర్తించి రైతులు ఎక్కువుగా నానో యూనియా వాడకాన్ని చేపట్టాలన్నారు. ప్రైవేటు ఎరువులు వ్యాపారులు రైతులకు ఇబ్బంది కలిగించ కుండా వారు కావాల్సిన ఎరువులను సకాలంలో వారికి సరఫరా చేయాలని వ్యాపారులకు ఆదేశించారు. రైతులు తమ ఆధార్తో పాటు వన్ బి. తీసుకువస్తే ఎరువులు పంపిణీ చేయాలని వ్యాపారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారి పొలారావు, వ్యాపారి తాళాను గోవిందరావు, వివిద శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనాల చోరీకి పాల్పడ్డ నిందితులు అరెస్టు

### రెండు ద్విచక్ర వాహనాలు స్వాధీనం



**పలాస, ఆగస్టు 23, మేజర్‌న్యూస్:** పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ,పలాస మండలంలో రెండు ద్విచక్ర వాహనాల చోరీకి పాల్పడ్డ ఇద్దరు నిందితులను అరెస్టు చేసి వారి వద్ద నుంచి వాహనాలను స్వాధీనం చేసుకున్నామని కాశీబుగ్గ డిఎస్ పి వెంకట అప్పారావు తెలిపారు. కాశీబుగ్గ పోలీస్ స్టేషన్ లో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పలాస మండలం గరుడఖండి గ్రామానికి చెందిన కవిటి నిఖిలాస్,ఒడిశా గజపతి జిల్లా కాశీనగర్ కు చెందిన తూముల కార్తీకేయ అనే ఇద్దరు నిందితులను పట్టుకొని వారి వద్ద నుంచి రెండు మోటారు సైకిళ్లను స్వాధీనం చేసుకున్నామని డిఎస్పీ వి.వెంకట అప్పారావు తెలిపారు. పలాస మండలం టెక్కలిపట్నం గ్రామానికి చెందిన దొర సురేష్ తన ద్విచక్రవాహనం ఇంటి బయట పెట్టాడని ఆది రాత్రి చోరీకి గురయ్యిందిని,గార మండలం మండపేట గ్రామానికి చెందిన మండ డిల్లేశ్వరరావు కాశీబుగ్గ డాక్టర్ మల్లేశ్వరరావు ఆసుపత్రి వద్ద తన ద్విచక్ర వాహనం ఉంచి తన పనులు ముగించుకొని తిరిగి వచ్చినప్పటికి తన వాహనం చోరీకి గురి కావడంతో కాశీబుగ్గ పోలీసులకు ఫిర్యాదు చేశారన్నారు. ఈ మేరకు దర్యాప్తు చేయగా చోరీ చేసిన వాహనాలను విశాఖలో విక్రయించేందుకు వెళుతున్న ఇద్దరు నిందితులను పట్టుకొని వారిని అరెస్టు చేసి, వాహనాలను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. నిందితులు ఇద్దరు పదో తరగతి వరకు శ్రీకాకుళంలో కలసి ఒకే స్కూల్లో చదువుకొని స్నేహితులుగా మారారని, చెడు వ్యసనాలకు బానిసై దొంగతనాలు ప్రారంభించారని, విశాలో వీరు చోరిలు ప్రారంభించి, కాశీబుగ్గలో రెండు ద్విచక్ర వాహనాలు చోరీ చేసి పట్టుబడ్డారని తెలిపారు. ముఖ్యంగా యువత బెట్టింగ్, గంజాయి వంటి చెడువ్యసనాలకు బానిసలు కాకుండా తల్లిదండ్రులు మరికొంత అప్రమత్తంగా ఉండి వారిని పర్యవేక్షిస్తు ఉండాలని ఆయన సూచించారు. ఆయనతో పాటు సిఐ పి.సూర్యనారాయణ, క్రైం కానిస్టేబుల్ గవరయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అరకులోయలో ఉత్సాహంగా స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర



**అరకులోయ, ఆగస్టు 23, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వ మార్గదర్శకాలు,అల్లూరి సీతారామరాజు జిల్లా ప్రభుత్వ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అరకులోయ మండల వ్యాప్తంగా స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమాలను శనివారం నిర్వహించారు. స్థానిక మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి ఎ.లవరాజు,డిప్యూటీ ఎంపీడీవో ఏ.వి. సత్యనారాయణ,మండల విద్యాశాఖ అధికారి వంతల. త్రినాధరావు ఆధ్వర్యంలో వివిధ ప్రభుత్వశాఖల ఉద్యోగులు,ఉపాధ్యాయులు, గిరిజన ప్రజా ప్రతినిధులు, పలు రాజకీయ పార్టీల నాయకులు పరిసరాల పరిశుభ్రత వంటి పనులు చేపట్టారు.ఆగస్టు నెల థీమ్ వర్షాకాలం పరిశుభ్రతకు ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు,కళాశాలలు, గిరిజన సంస్కృతి మ్యూజియంలలోని చెత్తాచెదారాలు,పిచ్చి మొక్కలు తొలగించడంతోపాటు దోమలు వ్యాప్తి చెందకుండా దోమల నివారణ మందులను పిచికారి చేశారు.అంతేకాకుండా నీటి నిల్వ ఉండే ప్రాంతాలను, మురుగు నీటి కాలువలను శుభ్రం చేశారు.అనంతరం ప్రభుత్వ ఉద్యోగులు,గిరిజన ప్రజా ప్రతినిధులు,వివిధ రాజకీయ పార్టీల నాయకులంతా స్థానిక నాలుగు రోడ్ల కూడలి వద్దకు చేరుకొని ప్రతిజ్ఞ చేశారు. అదేవిధంగా పాఠశాలలు, కళాశాలల్లో మండల విద్యాశాఖ అధికారి వంతల. త్రినాధరావు,కళాశాలల ప్రిన్సిపల్స్, పాఠశాలల ప్రధానోపాధ్యాయుల నేతృత్వంలో విద్యార్థినీ, విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. పరిసరాల పరిశుభ్రత కోసం ప్రతిరోజు సమయం కేటాయిస్తామని,వర్షాకాలంలో కలిగే అనారోగ్య సమస్యలపై జాగ్రత్తలు తీసుకుంటామని, ప్రజల్లో అవగాహన కల్పిస్తామని,స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర సాధనలో తమ వంతు కృషి చేస్తామని అందరూ ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్,నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి ఎస్.దొన్నుదొర, స్థానిక శాసనసభ్యుడు రేగం. మత్స్యలింగం,పెదలబుడు మేజర్ పంచాయతీ సర్పంచ్ పెట్టెలి.దాసుబాబు,స్థానిక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎస్. మేరీ గోల్డ్,ఉపాధ్యాయులు ఎస్.రాజుకుమార్,ఎల్బి. కామేశ్వరరావు,ఎస్, సింహాచలం,ఎల్.నాగమ్మ, పలు శాఖల ఉద్యోగులు, టిడిపి,వైయస్సార్సీపి నాయకులు,కార్యకర్తలు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జాతీయ పవర్ లిఫ్టింగ్‌లో వెంకటేష్‌కు గోల్డ్ మెడల్



**పలాస, ఆగస్టు 23, మేజర్‌న్యూస్:** పలాస కాశీబుగ్గకు చెందిన న్యాయవాది నారా వెంకటేష్ కు జాతీయ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో గోల్డ్ మెడల్ వరించింది.ఈ నెల 18 వ తేదీన జంషెడ్ పూర్ లో జాతీయ సీనియర్ పవర్ లిఫ్టింగ్ పోటీలు జరిగాయి.దేశవ్యాప్తంగా 20 రాష్ట్రాల నుంచి 900 మంది క్రీడాకారులు పాల్గొన్నారు.జిల్లా నుంచి వెంకటేష్ పాల్గొన్నారు. 120 కిలోల విభాగంలో మొత్తం 500 కిలోల బరువు ఎత్తి ప్రథమ స్థానం సాధించారు. 2005లో నార్త్ జోన్ పవర్ లిఫ్టింగ్ లో ఛాంపియన్, 2010 ఆంధ్రాయూనివర్శిటీలో జరిగిన 89 కిలోల విభాగంలో గోల్డ్ మెడల్ ఈ ఏడాది జూలైలో గుంటూరులో జరిగిన రాష్ట్ర పోటీల్లో రెండు స్వర్ణపతకాలు సాధించారు. ప్రస్తుతం ఈయన పలాస కాశీబుగ్గ పురపాలక సంఘం చిన్నబడాం గ్రామంలో నివాసం ఉంటూ,పలాసలో న్యాయవాది వృత్తిలో స్థిరపడ్డారు. వెంకటేష్ సోదరుడు నారా ప్రసాద్ కూడా జాతీయస్థాయి బాడీబిల్డింగ్ పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించారు.ఒకే కుటుంబ లో ఇద్దరు అన్నదమ్ములు బాడీబిల్డింగ్, పవర్ లిఫ్టింగ్ పోటీల్లో పాల్గొంటు బంగారు పతకాలు సాధిస్తుండటంతో అరుదుగా చెప్పవచ్చు.వెంకటేష్ కు గోల్డ్ మెడల్ రావడం పట్ల పలాస బార్ అసోసియేషన్ సభ్యులు ఆయనను అభినందించారు.

## స్పందనలో భూ బకాసురులపై పిటిషన్

**- కదిలిన యంత్రాంగం**

**- ఏంక్వరి రోజే భూమిలో తుప్పలు బయలు చేసిన వైనం**





**అనంతగిరి, ఆగష్టు 23, మేజర్‌న్యూస్:** అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం చిలకలగడ్డ గ్రామ పంచాయతీ పరిధిలో జీలుగును పాడు రెవిన్యూ లో సర్వే నెంబర్ 8-1 3. 81 ఎకరాల భూమికు 2014 సంవత్సరం నుండి పాడేరు కోర్టులో నడుస్తూ ఉన్నది. శుక్రవారం నాడు స్పందనలో కలెక్టర్ గారి దృష్టిలో విషయం బాధితులు కాగితాల రూపంలో తెలియజేయడం జరిగింది. స్పందించిన కలెక్టర్ సంబంధిత అధికారులకు విచారణకు ఆదేశించారు. విచారణ నిమిత్తం అనంతగిరి మండల రెవెన్యూ అధికారులు, పోలీసు వారు మీరు వర్గాలకు పిలిచి కోర్టు తీర్పు వెళ్ళవాడేంతవరకు భూమిలోకి ఎవరు ప్రవేశించకూడదని అని అధికారులు విరు వర్గాల నుండి రాతపూర్వకముగా హామీ పత్రం తీసుకోవడం జరిగింది. శనివారం నాడు ఎంక్వరీ జరుగుతుండగానే భూమి దగ్గర తుప్పలు బయలు చేస్తున్న వైనం. అయినా మేం భూమిని వదలం మీరు ఎన్ని సంతకాలు పెట్టిన పెట్టించుకోండి మీరేం చేసిన పరవాలేదు మేము భూమిలోకి వెళ్తూనే ఉంటాం అని అధికారుల ముందు సవాళ్లు విసురుతున్న భూ బకాసురులు ఇప్పటికైనా అధికారులు స్పందించి భూ బకాసురుల నుండి బాధితులకు న్యాయం చేయాలని బాధితులు వేడుకుంటున్నారు.

## 15వ రోజు బాబు షురూటీ మోసం గ్యారంటీ

### గ్రామ రచ్చబండ కార్యక్రమం



**అచ్చుతాపురం, ఆగస్టు 23, మేజర్‌న్యూస్:** నియోజకవర్గ సమన్వయకర్త కరణం ధర్మశ్రీ బాబు షురూటీ మోసం గ్యారంటీ గ్రామ రచ్చబండ కార్యక్రమంలో భాగంగా శనివారం కప్పుగొండు పాలెం చినకలవలపల్లి కొత్తపేట గ్రామాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలతో కలిసి పరిచయం అవుతూ గ్రామ కమిటీలను త్వరగా పూర్తి చేయాలని చంద్రబాబు మోసాలను ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలకు తెలియజేయాలన ప్రతి కార్యకర్తను ధర్మశ్రీ సూచించారు. వైసీపీ బలోపేతానికి అందరూ సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాంబిల్లి ఎంపీపీ శ్రీ గొట్టుముక్కల శిరీష శ్రీనుబాబు జడ్పిటిసి దూలి నాగరాజు మండల వైయస్సార్ పార్టీ అధ్యక్షులు పిన్నమరాజు కిషోర్, గొట్టుముక్కల గిరిరాజు వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు నెట్టెం సత్యనారాయణ ఎంపీటీసీలు వైఎస్ఆర్ పార్టీ కార్యకర్తలు నాయకులు అభిమానులు పాల్గొన్నారు

## గాడిలోకి ఆశ్రమాలు:ఏటి డబ్ల్యుఓ వెంకటరమణ



**అరకులోయ, ఆగస్టు 23, మేజర్‌న్యూస్:** తమ పరిధిలోని గిరిజన సంక్షేమశాఖ ఆశ్రమ పాఠశాలలను గాడిలోకి పెట్టేందుకు చర్యలు చేపట్టినట్టు అరకులోయ మండల గిరిజన సంక్షేమశాఖ సహాయ అధికారి కూడ.వెంకటరమణ వెల్లడించారు. తనను కలిసిన విలేకరులతో ఆయన శనివారం మాట్లాడుతూ ఇష్టారాజ్యంగా నిర్వహింపబడుతున్న ఆశ్రమ పాఠశాలలను క్రమ పద్ధతిలో పెట్టే పనిలో పడ్డామన్నారు. సరస్వతి తల్లికి నిలయాలుగా ఉండాల్సిన గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలు అందుకు భిన్నంగా ఉన్నట్టు గుర్తించామని,ఈ నేపథ్యంలో వాటిని నియమ నిబంధనల ప్రకారంగా నడిపేలా అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్టు ఆయన చెప్పారు.ఆశ్రమ పాఠశాలల నిర్వహణకు సంబంధించిన రికార్డులు సైతం సంతృప్తికరంగా లేవన్నారు. గత ఐదేళ్ల రికార్డులు పరిశీలిస్తే రికార్డుల నిర్వహణలో ఆశ్రమ పాఠశాలల నిర్వాహకులు శ్రద్ధ చూప లేదన్న విషయం బట్టబయలు అయిందని ఆయన తెలిపారు.ఆశ్రమ పాఠశాలల్లో మెనూ సక్రమంగా అమలు చేయాలని, చదువుకుంటున్న విద్యార్థులకు నాణ్యమైన భోజనము పెట్టాలని, పరిసరాల పరిశుభ్రత పాటించాలని,విద్యార్థుల ఆరోగ్యంపై ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని,విద్యా ప్రమాణాల మెరుగుపై దృష్టి కేంద్రీకరించాలని ఆశ్రమ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పూర్తిస్థాయి హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్,డిప్యూటీ వార్డెన్లు మ్యాట్రిన్లకు సూచించినట్టు ఆయన చెప్పారు.పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించామన్నారు.ఇటీవల నూతనంగా ఏటి డబ్ల్యూ ఓ గా బాధ్యతలు స్వీకరించిన తాను విద్యాసంస్థల తనిఖీకి శ్రీకారం చుట్టినట్టు కూడ. వెంకటరమణ తెలిపారు. అనంతగిరి మండల ఏ టి డబ్ల్యూ ఓ గా అదనపు బాధ్యతలు చేపట్టినట్టు ఒక ప్రశ్నకు సమాధానంగా ఆయన చెప్పారు.పని భారం ఎక్కువగా ఉన్నప్పటికీ ప్రభుత్వ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అదనపు బాధ్యతలు చేపట్టక తప్ప లేదన్నారు.

## చంద్రబాబు మోసాలు ప్రజలకు చెబుదాం



**కొత్తూరు, ఆగస్టు 23, మేజర్‌న్యూస్:** హామీలతో అధికారం లోనికి వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు వాటిని అమలు చేయకుండా, ప్రజలకు మోసగిస్తున్న తీరును ప్రజలకు వివరిద్దామని. మండల వైసీపీ నేతలు కోపరేటివ్ సొసైటీ మాజీ అధ్యక్షులు చింతాడ సూర్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు గండివలస ఆనందరావు ఆరోపించారు. మండలం లోని ఆకులతంపర గ్రామంలో బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో వారు మాట్లాడుతూ ఖరీఫ్ వరి సీజన్ లో రైతులకు అవసరమైన ఎరువులు కూటమి ప్రభుత్వం సరఫరా చేయలేకపోవడం వలన తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న పట్టించుకొనేవారు కూటమి ప్రభుత్వంలో కన్పించడం లేదన్నారు. అనర్హులు పేరుతో మండలంలో 186 మంది వికలాంగుల పెన్షన్లు తొలగించి వారు పొట్ట కొట్టడం దారుణమన్నారు.ఎన్నికలలో 50 సంవత్సరాల వయస్సు కలిగిన వారికి సామాజిక బధ్రతా పెన్షన్లు మంజూరు చేస్తామని ఇచ్చిన హామీని వేరవేర్చలేదన్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజావ్యతిరేక కార్యక్రమాలు గూర్చి ప్రజలను చైతన్య పరచ్చాల్సిన భాధ్యత మనందరిపైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో చింతాడ సూర్యనారాయణ, గండివలస ఆనందరావు, యర్లంకి ధర్మారావు, ఆగతముడి నాశగేశ్వరరావు, వి లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## బార్లకు దరఖాస్తుల ఆహ్వానం

### జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి పోతి నాయుడు

**శ్రీకాకుళం, ఆగస్టు 23, మేజర్‌న్యూస్:** ప్రొహిబిషన్ & ఎక్సైజ్ కమీషనర్, జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ వారి అనుమతితో కొత్త బార్ పాలసీ మూడు సంవత్సరములు (2025-28) కు గాను అమలులోకి వచ్చినట్లు జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి సిహెచ్ తిరుపతి నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. ఓపెన్ కేటగిరీలో శ్రీకాకుళం – 11 బార్లు (RET: 55 లక్షలు), పలాస – 2 బార్లు (RET: 55 లక్షలు), ఆమదాలవలస – 2 బార్లు (RET: 35 లక్షలు), ఇచ్ఛాపురం %-% 2 బార్లు (RET: 35 లక్షలు) నిర్ణయించినట్లు తెలిపారు. దరఖాస్తులను 26వ తేదీ సాయంత్రం ఐదు గంటల వరకు స్వీకరించడం జరుగుతుందని 28వ తేదీన అంబేద్కర్ ఆడిటోరియంలో లాటరీ డ్రా తీయడం జరుగుతుందని వివరించారు. అదేవిధంగా రిజర్వ్‌డ్ (గీతకులాలు – శ్రీశయన & సొండి) కేటగిరీలో శ్రీకాకుళం మునిసిపల్ కార్పొరేషన్ – 1 బార్ (RET: 27.5 లక్షలు), పలాస-కాశిబుగ్గ మునిసిపాలిటీ – 1 బార్ (RET: 27.5 లక్షలు) గా నిర్ణయించినట్లు తెలిపారు. రిజర్వుడు కేటగిరీ కింద ఈ నెల 29వ తేదీ వరకు దరఖాస్తుల స్వీకరించడం జరుగుతుందని, 30వ తేదీన కలెక్టర్ కార్యాలయంలో లాటరీ డ్రా తీయడం జరుగుతుందని ఆయన వివరించారు. అప్లికేషన్ తో పాటు కుల ధ్రువీకరణ పత్రం (రిజర్వ్‌డ్ కేటగిరీ వారికి), ఆధార్, పాన్ కార్డు, రెండు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు జత చేయాలన్నారు. అదేవిధంగా 5 లక్షల రూపాయలు (నాన్ రిఫండబుల్) ఫీజు, పదివేల రూపాయలు ప్రాసెసింగ్ ఫీజు చెల్లించాలన్నారు. ప్రతి బార్‌కి కనీసం 4 అప్లికేషన్లు రావాలని, లేకుంటే డ్రా జరగదని అప్లికేషన్ ఫీ రిఫండ్ చేయబడునని తెలిపారు. మరిన్ని వివరాలకు ప్రొహిబిషన్ & ఎక్సైజ్ స్టేషన్లను లేదా జిల్లా ఎక్సైజ్ అధికారి కార్యాలయాన్ని సంప్రదించవచ్చునని సూచించారు.

## డి ఎస్ సి లో ర్యాంక్ సాధించిన శైలజకు అభినందనలు

**మెలియాపుట్టి, ఆగస్టు 23, మేజర్‌న్యూస్:** మెలియాపుట్టి మండలం మారేడుకోట గ్రామానికి చెందిన మజ్జి వీరన్న కుమార్తె మజ్జి శైలజకు డి ఎస్ సి- 2025 తెలుగు స్కూల్ అసిస్టెంట్ (SA) పరీక్షలలో శ్రీకాకుళం జిల్లాలో 5 ర్యాంక్ సాధించారు.మహిళా కేటగిరిలో 1 ర్యాంక్ సాధించారు. శైలజ భర్త మద్ది. ఖగేశ్వరరావు మెలియాపుట్టి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయునీగా విధులను నిర్వహిస్తున్నారు. శనివారం మారేడుకోట గ్రామములో ఆమెకు మాజీ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అనపాన రాజశేఖర్ రెడ్డి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.



## మెలియాపుట్టిలో స్వచ్ఛ ఆంధ్ర.. స్వర్ణాంధ్ర



**మెలియాపుట్టి, ఆగస్టు 23, మేజర్‌న్యూస్:** మెలియాపుట్టి ఎంపీడీవో కార్యాలయంలో 3వ శనివారం నాడు మండల అధికారులు స్వచ్ఛ ఆంధ్ర... స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీవో పీ నరసింహ ప్రసాద్ ఆధ్వర్యంలో కార్యాలయం ఆవరణలో పిచ్చి మొక్కలను తొలగించి పరిసరాలను పరిశుభ్రం చేశారు. ఎంపీడీవో నరసింహ ప్రసాద్ మాట్లాడుతూ.... ప్రతి ఒక్కరూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు.వర్షాలు కురుస్తున్నందువలన వ్యాధులు ప్రబలకుండా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. కేజీబీవీ స్కూలును అధికారులు పరిశీలించారు. విద్యార్థులకు పలు సూచనలు చేశారు. స్వచ్ఛ ఆంధ్ర... స్వర్ణ ఆంధ్ర సాధన తో పాటు ప్లాస్టిక్ వాడకం నిషేధించాలని విద్యార్థులచే అధికారులు ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో. తారకేశ్వరి, ఉపాధి ఏపీఓ రవి, డిప్యూటీ తాసిల్దార్ రాము, ఈసీ. ఆదినారాయణ రెడ్డి వెలుగు ఏపీఎం త్రినాధమ్మ, హౌసింగ్ ఏఈ గణేష్ ,పలువురు అధికారులు పాల్గొన్నారు.

## చంద్రబాబు పాలనలో ప్రజలకు కన్నీళ్లే మిగిలాయి




**పాతపట్నం, ఆగస్టు 23, మేజర్‌న్యూస్:** చంద్రబాబు పాలనలో పేదల సంక్షేమం పూర్తిగా విస్మరించబడిందని, కేవలం తన, తన కుటుంబ సభ్యుల స్వలాభం కోసమే ఆయన పాటుపడుతున్నారని వైఎస్ఆర్సీపీ రాష్ట్ర క్రమశిక్షణా కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే శ్రీమతి రెడ్డి శాంతి ఎద్దేవా చేశారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయినప్పటి నుంచి రాష్ట్రంలో ప్రజల సంక్షేమంపై దృష్టి పెట్టకుండా, తన కొడుకు లోకేష్‌ను రాజకీయంగా నిలబెట్టేందుకే తపిస్తున్నారని అన్నారు. ఈ క్రమంలో రాష్ట్రంలో మద్యం, ఇసుక వ్యాపారాలు విచ్చలవిడిగా కొనసాగుతున్నాయని, దీని ద్వారా అక్రమ సంపాదనకు పాల్పడుతున్నారన్నారు."చంద్రబాబు పాలనలో పేదలకు ఏ మాత్రం మేలు జరగలేదు. పేదల సంక్షేమం పూర్తిగా గాలికి వదిలేశారు. అధికార దుర్వినియోగంతో నిరంకుశ పాలన చేస్తున్నారు. మహిళలకు రక్షణ లేకుండా పోయింది, ఎక్కడ చూసినా అత్యాచారాలు, దాడులు జరుగుతున్నాయి. అయినా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోంది" అని ఆవేదన వ్యక్తం చేశారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టిందని, ఇప్పుడు వాటిని చంద్రబాబు ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందన్నారు. "వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పేద ప్రజల కష్టాలను తీర్చడానికి అనేక చర్యలు తీసుకుంది. ఇప్పుడు ఆ పథకాలను చంద్రబాబు నాయుడు నిర్వీర్యం చేస్తున్నారు. ఇది ప్రజలకు చేస్తున్న ద్రోహం" అని అన్నారు. చివరగా, రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలన్నింటికీ చంద్రబాబు నాయుడే బాధ్యత వహించాలని, ఆయన నిరంకుశ పాలన త్వరలో అంతం అవుతుందని అన్నారు. "ప్రజలు అంతా గమనిస్తున్నారు, వారికి తగిన బుద్ధి చెప్పడానికి సరైన సమయం కోసం ఎదురుచూస్తున్నారన్నారు." పాతపట్నం నియోజకవర్గంలో ఎమ్మెల్యే మామిడి గోవిందు అక్రమార్జన పై ఉన్న దృష్టి నియోజకవర్గ అభివృద్ధి పై లేదు. ఎంతసేపు మద్యం, ఇసుక వ్యాపారాల్లో సంపాదనలో బిజీగా ఉన్నాడు తప్ప అభివృద్ధి శూన్యం. ఈయన చేసిన అభివృద్ధి అంతా వీధి వీధికి బెల్టుషాపులు వచ్చాయి. మద్యం ఏరులై పారుతుంది. అక్రమ ఇసుక రవాణా సాగుతూనే ఉంది.

## గణేష్ ఉత్సవాల నిర్వహణకు అనుమతి తప్పనిసరి

### కమిటీ సభ్యులు అన్లైన్లో ధరఖాస్తు చేసుకోవాలి



**కోటబొమ్మాళి, ఆగస్టు 23, మేజర్‌న్యూస్:** మండలంలోగల 38 గ్రామ పంచాయతీలలో గణేష్ ఉత్సవాల నిర్వహణకు అనుమతులు తప్పని సరిగా పొందాలని సిఐ కె. శ్రీనివాసరావు తెలిపారు. ఆయన శనివారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో విలేకర్లుతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 27 నుంచి జరగబోయే గణేష్ ఉత్సవాలకు కమిటీ సభ్యులు అన్లైన్లో ధరఖాస్తు చేసుకోవాలని, అనుమతులు పొందడానికి ఎటువంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. మండపాల నిర్వాహకులు వైబ్‌సైట్ ద్వారా సింగిల్ విండో విధానంలో అన్లైన్‌లో వినాయక చవితి ఉత్సవాలకు అన్ని అనుమతులు పొందవచ్చుని అన్నారు. పోలీస్, అగ్నిమాపక, విద్యుత్ శాఖ అధికారుల బృందం పరిశీలించి అనుమతులు జారీ చేస్తారని తెలిపారు. విగ్రహాలను ప్రజల రాకపోకలకు అంతరాయం లేకుండా ఏర్పాటు చేసుకోవాలని, కమిటి సభ్యులు ఆధార్, అడ్రస్‌లు ఫోన్ నెంబర్లు విగ్రహాలు ఎత్తు, బరువు, పూజ దినములు వినాయక నిమజ్జనం చేసే సమయాలను , రూట్ మ్యాప్‌ను వివరములు తెలపాలన్నారు. ఆయన తో పాటు స్థానిక ఎస్ఐ వి. సత్యన్నారాయణ ఉన్నారు.

## కార్యకర్తలు బాధ్యతగా పనిచేయాలి

### పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష



**పలాస, ఆగష్టు 23, మేజర్‌న్యూస్:** పలాస నియోజకవర్గానికి తాను ఎమ్మెల్యేగా పోటీ చేసే ఎన్నికల సమయంలో కూటమి నాయకులు, కార్యకర్తలు బాధ్యతగా పని చేసి తనను గెలిపించారని,నేడు మరింతగా బాధ్యతతో పని చేస్తే పార్టీ బలోపేతం అవుతుందని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు.పలాస లో గల ఎమ్మెల్యే కార్యాలయంలో శనివారం నియోజకవర్గం మండల పార్టీ అధ్యక్షులు,కార్యదర్శులు, క్లస్టర్ కన్వినర్ -కో కన్వినర్లు,యూనిట్ కన్వినర్ -కో కన్వినర్లు మరియు ఇతర ముఖ్య నాయకులు తో పార్టీ సంస్థాగత ఎన్నికలపై రివ్యూ మీటింగ్ ను ఏర్పాటు చేసారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ త్వరలో సంస్థాగత ఎన్నికలు రానున్నాయని, గ్రామాలలో ప్రతీ ఒక్కరితో సత్సంబంధాలు ఏర్పరుచుకొని వారి సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరించి సంస్థాగత ఎన్నికలలో విజయం సాదించే విధంగా అందరూ ఐక్యతతో పనిచేయాలని పిలుపునిచ్చారు.పార్టీ ఇచ్చిన పిలుపును నాయకులతో పాటు కార్యకర్తలు కలిసి పని చేయాలని సూచించారు. సమావేశంలో ఎపి ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబూరావు,టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి పి విఠల్ రావు, ఏఎంసీ చైర్మన్ మల్లా శ్రీనివాసరావు,తెదేపా నేతలు లొడగల కామేశ్వరరావు,గురిటి సూర్యనారాయణ, గాలి కృష్ణారావు,డొక్కరి శంర్,టంకాల రవిశంకర్ గుప్తా,కొరికాన శంకర్ తదితరులు పాల్గొన్నారు.